
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 అనంతపురం
మంగళవారం 1 ఆగస్టు 2017



ఆగస్టు ఆదుకునేనా..?

6



- నీటి విడుదలపై 5న నిర్ణయం!
- ఆగస్టులో 40 టీఎంసీలు రావచ్చని అంచనా
- 5 నుంచి లైనింగ్ పనులు ఆపాలని ఆదేశం
- తుంగభద్రలో రోజురోజుకూ తగ్గిపోతున్న నీటి లభ్యత
- 10-15 తేదీల మధ్యలో నీటి విడుదలకు అవకాశం

మసకబారుతున్న..
తెలుగు వెలుగులు!

- కలెక్షన్ లేదనే సాకుతో బస్సు సర్వీసుల రద్దు
- ప్రైవేట్ వాహనాలు, ఆటోలదే జోరు
- ప్రతి ఏటా 30 నుంచి 40 సర్వీసుల రద్దు
- ప్రయాణికులకు తప్పని కష్టాలు
- 3447కు గాను 630 గ్రామాలకే బస్సు సౌకర్యం

పేరు తెలుగు వెలుగు.. రానురాను అది వెలుగులు కోల్పోతోంది. ప్రయాణికులకు సేవలందించడంలో మసకబారుతోంది. కలెక్షన్లు లేవనే సాకుతో వివిధ గ్రామాలకు బస్సు సర్వీసులను ఆర్టీసీ రద్దు చేస్తోంది. ప్రైవేటు వాహనాల జోరే కలెక్షన్లు లేకపోవడానికి ప్రధాన కారణం. వాటికి కళ్లెం వేసే బదులు బస్సు సర్వీసులు రద్దు చేసుకుంటూ ఆర్టీసీ అధికారులు వెళుతున్నారు. దీంతో గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిఏటా 30 నుంచి 40 సర్వీసులు రద్దవుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రజల అవస్థలు వర్ణనాతీతం. జిల్లాలో 3447 గ్రామాలకు గాను 630 గ్రామాలకు మాత్రమే బస్సులు నడుస్తున్నాయంటే ఆర్టీసీ సేవలు ఎలా కనుమరుగవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

- అనంతపురం సప్తగిరి సర్కిల్

శింగనమల మండలంలో 41 గ్రామాలున్నాయి. అనంతపురం నుంచి ఉల్లికల్లు, రాచేపల్లి, తరిమెలకు ఉదయం సాయంత్రం మొత్తం మూడేసి సర్వీసులు మినహా బస్సులు నడవడం లేదు. గతంలో గార్లదిన్నె-శింగనమల, అనంతపురం-ఈస్ట్ నర్సాపురం, అనంతపురం-శింగనమల సర్వీసులు ఉండేవి. ప్రస్తుతం వాటిని రద్దు చేశారు.

అనంతపురం నుంచి కూడేరుకు 21 కిలోమీటర్ల దూరముంది. ఆ మండలంలో 28 గ్రామాలున్నాయి. ఇప్పేరు, అంతరగంగ, మరుట్ల1, 2 కాలనీలు, చోళసముద్రం, కడదరకుంట, జయపురం మినహా మండలంలోని ఇతర గ్రామాలకు బస్సులు నడవడంలేదు. గొట్కూరు, రామచంద్రాపురం, కమ్మూరు, అరవకూరు గ్రామాలు అనంతపురం-బళ్లారి ప్రధాన రోడ్డు నుంచి 2, 3 కి.మీకి మించి దూరం లేవు. అయినా ఆ గ్రామాలకు బస్సులు వెళ్లడం లేదు. ఆత్మకూరు-కూడేరు మధ్య బస్సు సర్వీసు ఉండేది. ఆటోల కారణంగా నిలిపివేశారు. ఇక కూడేరు నుంచి ఎంఎంహళ్లికి 17 కి.మీల దూరముంది. ఈ గ్రామానికి ఇంతవరకూ బస్సు వెళ్లిన దాఖలాలు లేవు.

ముదిగుబ్బ మండలంలో 86 గ్రామాలున్నాయి. చిన్నకొట్ల, ఈదులపల్లి, బోధనంపల్లి, దామానుపల్లి మినహా మండలంలోని ఇతర గ్రామాలకు బస్సులు నడవడం లేదు. ముక్తాపురం, గార్లవారిపల్లి, యాకర్లకుంటపల్లి టీఎన్‌పాలెం తదితర ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ బస్సు ముఖం చూసిన పాపాన పోలేదు. ఇలా జిల్లావ్యాప్తంగా వేలాది గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడవడం లేదు.

12



జిల్లా కేంద్రానికి రాప్తాడు 10 కి.మీ దూరంలో ఉంది. మండల వ్యాప్తంగా 29 గ్రామాలున్నాయి. మండలంలోని కొత్తపల్లి, గాండ్లపర్తి, బుక్కచెర్లకు బస్సులు నడుస్తుండగా.. మిగిలిన గ్రామాలకు నడవడం లేదు. ముఖ్యంగా మండలంలో పుల్లలరేవు, బొమ్మేపర్తి, హంపాపురం, లింగన్నపల్లి, సాలబావి, చెర్లోపల్లి, అయ్యవారిపల్లి ప్రధానమైన గ్రామాలు. ఈ గ్రామాల ప్రజలు పనుల నిమిత్తం నిత్యం జిల్లా కేంద్రానికి వచ్చి వెళుతుంటారు. అలాగే ఆధ్యాత్మిక ప్రాంతాలు కావడంతో ప్రజలు కూడా ఎక్కువగా ఆ గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అయినా ఆ గ్రామాలకు బస్సులు మాత్రం నడవడం లేదు.



12

మరో కిరికిరి!

- టీచర్ల రిలీవ్‌పై సందిగ్ధత
- ఆన్‌లైన్‌లో కన్పించని ఆర్డర్ కాపీలు
- నేడు స్కూల్ అసిస్టెంట్లు, పండిట్ల రిలీవ్
- రేపు సాయంత్రం ప్రధానోపాధ్యాయులు
- ఎస్‌జీటీలు 3 లేదా 4 వరకు వేచి ఉండాల్సిందే
- ఇక్కడా సబ్‌స్టిట్యూట్ ఉంటేనే రిలీవ్..

ప్రశాంతంగా ఎస్‌జీటీ, పీఈటీల కౌన్సెలింగ్

వాన కోసం..

జిల్లాలో వర్షాభావం నెలకొంది. వరుణుడు ముఖం చాటేశాడు. రైతులు వాన కోసం ఎదురుచూస్తున్నారు. వేరుశనగ విత్తుకు అదునెళ్లి పోయిందని ఆవేదన చెందుతున్నారు. కనీసం ఆగస్టులోనైనా వర్షం పడాలని యాగాలు, పూజలు చేస్తున్నారు. కప్పలకు, గాడిదలకు పెళ్లి చేసి ఊరేగిస్తున్నారు. బొడ్రాయిలకు, శివలింగాలకు నీళ్లు పోస్తున్నారు. శాస్త్రవేత్తలు చెబుతున్న ప్రకారం వానలు కురవకపోవడంతో ప్రజలు ఇక పాత పద్ధతులనే నమ్ముకుంటున్నారు.



మంచి ప్రభుత్వ ఎన్నికలో
యువత కీలకపాత్ర పోషించాలి

- 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్

14

పలు సమస్యలతో వికలాంగుల 'మీకోసం' బాట





ఫిర్యాదులు ఇచ్చేందుకు తరలివచ్చిన వికలాంగులు




మీ కోసంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ వీరపాండ్యన్, ఫిర్యాదుదారులతో కలెక్టరేట్ ప్రాంగణం కిటకిట

- పెండింగ్ అర్జీలపై సత్వరమే స్పందించాలి
- కలెక్టర్ వీరపాండ్యన్

అనంతపురం కలెక్టరేట్: పలు రకాల సమస్యలతో వికలాంగులు 'మీ కోసం' బాట పట్టారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో సోమవారం జిల్లాస్థాయి మీకోసం కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పలువురు వికలాంగులు ఎన్నోకష్టాలు పడి ఈ కార్యక్రమానికి వచ్చారు. పింఛన్లు రాలేదని కొందరు.. భూ సమస్యలతో మరికొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ భవన్‌పైకి ఎక్కలేక పలువురు వికలాంగులు ఇబ్బందులు పడ్డారు. కదల్లేని స్థితిలో ఉన్న ఓ వికలాంగుడిని కలెక్టరేట్ ఆవరణలోని మీకోసం కౌంటర్ వద్ద ఉంచి అతడి కుటుంబ సభ్యులు అర్జీలు ఇచ్చేందుకు వెళ్లారు. అర్జీ ఇచ్చి వచ్చేందుకు సుమారు రెండు గంటలకుపైగా సమయం పట్టింది. దీంతో ఒంటరిగా ఆ వికలాంగుడు అవస్థలు పడ్డాడు. కుర్చీలో నుంచి అతను కింద పడుతుండగా.. గమనించిన కలెక్టరేట్ సీ సెక్షన్ సిబ్బంది సహకరించి మానవత్వం చాటుకున్నారు. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ వీరపాండ్యన్‌తోపాటు ట్రైనీ కలెక్టర్ వెంకటేశ్వర్, జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, యువజన సంక్షేమ అధికారి వెంకటేష్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 566 వరకు అర్జీలు వచ్చాయి. అందులో ప్రతివారం తరహాలోనే సగం అర్జీలు ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ఉన్నాయి. జేడీఏ శ్రీరామమూర్తి ద్వారా అర్జీలు స్వీకరించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంది. మీకోసంలో కలెక్టర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ.. మీకోసంలో పెండింగ్‌లోని సమస్యలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. మీకోసంతోపాటు జన్మభూమి, సీఎంఓ తదితర వాటికి వచ్చిన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వికలాంగ సర్టిపికెట్ ఇవ్వడం లేదు

వికలాంగ సర్టిఫికెట్ ఇవ్వకుండా తనను ప్రభుత్వ ఆస్పత్రిలోని అధికారులు తిప్పుకుంటున్నారని సీకేపల్లి మండలం నాగసముద్రానికి చెందిన వికలాంగుడు రామాంజనేయులు ఆవేదన చెందాడు. ఇదివరకు 10 సార్లు అనంతపురం సర్వజనాస్పత్రికి వెళ్లానని, ప్రతిసారీ అధికారులు, డాక్టర్లు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని వాపోయాడు. దీనిపై విచారించి తనలాంటి వికలాంగులకు న్యాయం చేయాలని కోరాడు.

నా పింఛన్ వేరొకరికి ఇస్తున్నారు

తనకు రావాల్సిన పింఛన్‌ను వేరేవ్యక్తికి ఇస్తున్నారని తనకల్లు మండలం గంగసానివారిపల్లికి చెందిన వికలాంగుడు శంకర్‌రెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. కొన్నేళ్లుగా తాను అనంతపురం నగరంలోని 27వ వార్డులో ఉంటున్నానన్నారు. తనకు కొన్ని సంవత్సరాలుగా పింఛన్‌ఇవ్వకుండా ఆపేశారన్నారు. ఈ క్రమంలో కొత్త పింఛన్‌కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెళితే తన పేరుపై పింఛన్ వస్తోందని చెబుతున్నారన్నారు. స్థానిక కార్యాయలంలో విచారిస్తే తనపేరుపై మరో వ్యక్తి పింఛన్ తీసుకుంటున్నాడని తెలిసిందన్నారు. దీనిపై విచారించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

నా భూమిలో దౌర్జన్యంగా గుంతలు తవ్వారు..

తన భూమిలో తమ గ్రామానికి చెందిన వ్యక్తులు దౌర్జన్యంగా జేసీబీతో గుంతలు తవ్వి సాగు చేసిన ఆముదం పంటను నష్టపరిచారని పామిడి మండలం కట్టకింద పల్లికి చెందిన వికలాంగుడు ఆదినారాయణ ఆవేదన చెందాడు. అనుంపల్లి గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 160-బీలో తనకు నాలుగెకరాల పొలం ఉందన్నారు. వెలుగు పథకం పేరుతో తమ అనుమతి లేకుండానే తన పొలంలో గుంతలు తవ్వి నష్టపరిచారని ఫిర్యాదు చేశాడు. తనకు నష్టపరిహారం ఇప్పించి దౌర్జన్యపరుల నుంచి రక్షణ కల్పించాలని కోరాడు.

- తాను, తన భార్య ఉపాధి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నామని, 10 వారాలు పనికి వెళ్లినా ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గార్లదిన్నె మండలం పెనకచర్లకు చెందిన ఉపాధి కూలీ రాముడు ఆవేదన చెందాడు. ఇద్దరికీ కలిపి రూ.22వేలకుపైగా కూలి డబ్బులు రావాల్సిఉందని, దీనిపై స్పందించి డబ్బులు ఇప్పించాలని కోరాడు.
- మండల కేంద్రమైన నల్లమాడలోని నాగలకట్ట శివాలయం సమీపంలో జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని స్థానిక మహిళలు శకుంతల, ఆదిలక్ష్మి, శ్రావణి, అశ్విని, నాగలక్ష్మి, భాగ్యమ్మ, లత,సుజాత తదితరులు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. ఇదివరకు మద్యం షాపును ఏర్పాటు చేసే సమయంలో తాము అడ్డుకున్నామని, అప్పట్లో మద్యం షాపు పెట్టబోమని చెప్పారన్నారు. తహసీల్దార్ లేని సమయంలో అదే ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేశారన్నారు. చర్చి, పాఠశాలతోపాటు జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు.
- తన తండ్రికి ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఇతరులకు అప్పగించి తనకు అన్యాయం చేశారని బొమ్మనహాళ్‌కు చెందిన వీరభద్ర కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. తన తండ్రి బసప్పకు ప్రభుత్వం సర్వే నెంబర్ 134-సీలో 3.61 ఎకరాల భూమికి డీఫాం పట్టా ఇచ్చిందన్నాడు. ఆరేళ్ల క్రితం ఆ భూమితో తనకు సంబంధం లేదని, అందులో స్కూల్ కట్టాలని అధికారులు చెప్పి, ఇతర వ్యక్తికి కట్టబెట్టారన్నాడు. తనకు ఇతర ప్రాంతంలో భూమి చూపిస్తామని చెప్పి ఇప్పటి వరకు స్పందించడం లేదని వాపోయాడు. దీనిపై విచారించి తనకు న్యాయం చేయాలని కోరాడు.
- సర్వే నెంబర్ 625లో తమకు చెందిన 31.95 ఎకరాల భూమికి పట్టాదారు పుస్తకం జారీ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని డీ హీరేహాళ్ మండలం మల్లికేతకు చెందిన శ్రీనివాసులు ఆవేదన చెందాడు. నాలుగేళ్లుగా అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయాడు. అలాగే తనకు చెందిన భూమిని ఇతరుల పేరుపై ఎక్కించారని కళ్యాణదుర్గం మండలం గోళ్లకు చెందిన గంగమ్మ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారించి తనకు న్యాయం చేయాలని కోరింది.
- గత ఏడాది ఇన్‌పుట్ సబ్సిడీని అర్హులైన రైతులందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని ఏపీరైతు సంఘం నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి కలెక్టర్‌ను కోరారు. రూ.1032 కోట్లలో ఇప్పటివరకు రూ.750 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలకు జమయిందన్నారు. మిస్ మ్యాచ్చెస్‌తో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సైలేజ్ గడ్డిని పాడి రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



భోజన కౌంటర్ ఎదుట క్యూ



మద్యం షాపు తొలగించాలని కలెక్టరేట్‌కు వచ్చిన నల్లమాడ మహిళలు

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహామంగళ హారతి. మంగళవారాన్ని పురస్కరించుకుని మధ్యాహ్నం ఆలయం మూసివేత ఉండదు. సాయంత్రం స్వామివారు ఒంటె వాహనంపై ఊరేగింపు నిర్వహిస్తారు. రాత్రి శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను పల్లకీలో కొలువుదీర్చి ప్రాకారోత్సవాన్ని నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 1న మంగళవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం. 7.30 నుంచి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు శ్రీవారికి కల్యాణోత్సవం, రాత్రి 7 గంటలకు వెండి రథోత్సవం నిర్వహిస్తారు.



మినీ లోకం



10న మున్సిపల్ కార్యాలయం ఎదుట బహిరంగ సభ : సీపీఎం

అనంతపురం టౌన్: ఈనెల 10 నుంచి 12 వరకు సీపీఎం రాష్ట్రస్థాయి మహాసభలు నిర్వహించనున్నామని, అందులో భాగంగా 10వ తేదీ జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ తెలిపారు. స్థానిక సీపీఎం జిల్లాకార్యాలయంలో సోమవారం మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి మధు, కేంద్రకమిటీ సభ్యుడు గఫూర్‌తోపాటు పలువురు ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా సమస్యలపై మాట్లాడతారన్నారు. ప్రధానంగా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ సాధన కోసం రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చిస్తామన్నారు. అలాగే జిల్లాతోపాటు రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, సీపీఎం అనుసరించాల్సిన అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఖరీఫ్‌లో వర్షాలు సరిగా కురవనందున రైతులు వేరుశనగ సాగు చేసుకోలేకపోయారని, కనీసం ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు వీలుగా రాగులు, జొన్నలు వంటి విత్తనాలు 100శాతం సబ్సిడీపై అందించాలన్నారు. వాతావరణ బీమా రూ.1450కోట్లలో ఇప్పటివరకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. తక్షణమే బీమా సొమ్ము చెల్లించాలని డిమాండు చేశారు. అలాగే సుమారు 80వేల మంది రైతులు తమ ఖాతాల్లో పంటనష్టపరిహారం సొమ్ము జమ కాలేదని ఫిర్యాదులు చేశారన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇక మూడోవిడత రుణమాఫీకి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆగస్టు 12 తర్వాత అన్ని వామపక్షాలనూ కలుపుకుని జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. సమావేశంలో నాయకులు బీహెచ్ రాయుడు, నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్‌తో పిల్లల ఆరోగ్యం పదిలం

- అర్హులందరికీ వ్యాక్సిన్ వేయించాలి
- తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత


తట్టు రుబెల్లా టీకా కార్యక్రమ ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి పరిటాల సునీత

అనంతపురం వైద్యం: మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ వేయిస్తే పిల్లల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. వ్యాక్సిన్ ఆవశ్యకతపై సోమవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మంత్రి పరిటాల సునీత, జేసీ రమామణి, మేయర్ స్వరూప, డీఎంహెచ్ఓ వెంకటరమణ హాజరయ్యారు. తొలుత మంత్రి సునీత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న మీజిల్స్-రుబెల్లా కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలన్నారు. అర్హులైన పిల్లలందరికీ వ్యాక్సిన్ వేసేలా చూడాలన్నారు. పిల్లల తల్లిదండ్రుల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 9నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పోలియో చుక్కల తరహాలో విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. జేసీ రమామణి, మేయర్ స్వరూప మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ వేయిస్తే పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాధులు సంక్రమించవన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. డీఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో 10,00,673 మంది పిల్లలను గుర్తించామని.. వీరందరికీ ఆయా పీహెచ్‌సీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, తదితర ప్రాంతాల్లో వ్యాక్సిన్ వేసేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పురుషోత్తం, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్లు రితీష్ బజాజ్, దిలీప్, పీఓడీటీటీ సుజాత, ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ క్రిష్ణకుమారి, మలేరియా అధికారి దోసారెడ్డి, డాక్టర్ కొండయ్య, ఎంహెచ్ఓ ఆదిశేషు, క్రిష్ణమూర్తి, డెమో విభాగం సభ్యులు ఉమాపతి, నాగరాజు, గంగాధర్, ప్రభుత్వ వైద్యకళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో ప్రభుత్వ వైద్యకళాశాల, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ప్లకార్డులు, కరపత్రాలు చేతపట్టి నినాదాలు చేస్తూ ముందుకుసాగారు.

పింఛన్ల పంపిణీకి రెడీ

4,07,739 మందికి రూ. 44.51 కోట్లు

అనంతపురం అర్బన్: పింఛన్ల పంపిణీకి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేయగా..ఆ సొమ్ము ఆయా మండలాల డ్రాయింగ్ అధికారుల ఖాతాల్లోకి జమచేశారు. ఈ నెలలో జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం 4,07,739 మంది లబ్ధిదారులకు రూ.44.51 కోట్లు విడుదల చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో వృద్ధులు 1,82,993 మందికి రూ. 19.43 కోట్లు, చేనేతలు 12,258 మందికి రూ. 1.29 కోట్లు, వితంతువులు 1,33,582 మందికి రూ. 14.32 కోట్లు, వికలాంగులు 59,148 మందికి రూ. 7.50 కోట్లు, అభయహస్తం పింఛన్లు 19,474 మందికి రూ. 1.92 కోట్లు, కల్లుగీత కార్మికులు 284 మందికి రూ. 3.04 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసినట్లు పీడీ తెలియజేశారు. ఇప్పటికే ఆయా మండలాల అధికారుల ఖాతాల్లోకి జమచేశామన్నారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభిస్తున్నామన్నారు. లబ్ధిదారులు హాజరై వేలిముద్రలు వేసి తీసుకోవాలని పీడీ సూచించారు.

సెలవులో డీఆర్‌ఓ మల్లీశ్వరి

అనంతపురం కలెక్టరేట్: వ్యక్తిగత కారణాల నేపథ్యంలో డీఆర్‌ఓ మల్లీశ్వరీదేవి రెండు రోజులపాటు సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ గాయత్రీదేవిని ఇన్‌చార్జి డీఆర్‌ఓగా నియమించారు. డీఆర్‌ఓ తిరిగి వచ్చేవరకు ఆమె ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వర్తిస్తారు.

వేరుశనగకు రక్షక తడులందించడంలో నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో బెట్ట పరిస్థితుల్లోని వేరుశనగ పంటకు తక్షణమే రక్షక తడులందించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం జేసీ-2 ఖాజామొహిద్దీన్,జేడీఏ శ్రీరామమూర్తితో కలిసి వ్యవసాయ అధికారులతో కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలున్నాయని అలాగే ఉండి పంట ఎండేలా చేస్తే ఊరుకోమన్నారు. ఏదోవిధంగా ఎండుతున్న పంటలకు తడులందించి కాపాడేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

రైతు ఉత్పత్తి సంఘాలను పటిష్టపరచాలి

-సీసీ, రైతుమిత్రలకు డీఆర్‌డీఏ పీడీ ఆదేశం

అనంతపురం అర్బన్: రైతు ఉత్పత్తిదారుల సంఘాలను పటిష్టపరచాలని డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. జిల్లా సమాఖ్యలో ఏపీఆర్ఐజీపీ 12 మండలాల సీసీలు, రైతుమిత్రలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతు ఉత్పత్తి సంఘాలు నెలకు రెండుసార్లు తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలన్నారు. తొలి సమావేశంలోనే వందరూపాయిల పొదుపు సొమ్ము చెల్లించే లా చూడాలన్నారు. సాగుచేసిన పంటలు ఎక్కడైనా ఎండుముఖం పట్టి ఉంటే రక్షకతడులందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చే రివాల్వింగ్ ఫండ్ నిధులు సంఘాలకు అందించాలన్నారు. ఆగస్టు 10లోగా ప్రతి రైతు ఉత్పత్తిదారుల సంఘానికీ బ్యాంకు ఖాతా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ విషయంలో సీసీలు, రైతుమిత్రలు బాధ్యతగా పనిచేయాలన్నారు. సమావేశంలో డీపీఎం నరసయ్య, ఏపీఎం, సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్‌లేన్లతో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం



ఎస్ఈ సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, జేసీ, జేసీ-2, ఇతర అధికారులు, కాంట్రాక్టర్లు, ఉద్యోగులు

- పదవీ విరమణ సభలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సుబ్రహ్మణ్యం
- ఆయన సేవలు అభినందనీయం : అధికారులు

అనంతపురం జిల్లాపరిషత్తు: సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్లుగా మార్చడం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని రహదారులు, భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) వైఆర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆరేళ్లుగా జిల్లా కేంద్రంలో విధులు నిర్వర్తించిన ఆయన సోమవారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, జాయింట్ కలెక్టర్ రమామణి, జేసీ-2 ఖాజామోహిద్దీన్, ట్రైనీ కలెక్టర్ వెంకటేశ్వర్ పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ఈ సుబ్రహ్మణ్యం చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. జిల్లావ్యాప్తంగా రహదారులు నిర్మించడంలో విజయవంతమయ్యారన్నారు. జాతీయస్థాయిలో శాఖాపరమైన, వ్యక్తిగత అవార్డులు సాధించి భావి ఇంజనీర్లకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. అనంతరం ఆర్‌అండ్‌బీ కార్యాలయ ఆవరణలోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. తాను తొలిరోజుల్లో జేఈగా పనిచేసే సందర్భంలో... 100మీటర్ల రోడ్డు నిర్మించడం కష్టంగా ఉండేదని.. ప్రస్తుతం ఆధునిక సాంకేతికత ఆధారంగా 1000మీటర్ల రోడ్డును కూడా ఒకే రోజులో సులభంగా నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో 4500 కిలోమీటర్ల మేర రహదారులున్నాయని, 1000కిలోమీటర్లు మాత్రమే డబుల్‌లేన్ రోడ్లున్నాయన్నారు. 2వేల కిలోమీటర్లకు పైగా సింగిల్ లేన్లున్నాయని, వాటిని డబుల్ లేన్ రోడ్లుగా మారిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునన్నారు. పంచాయతీరాజ్ నుంచి బీటీ రోడ్లుగా మార్చాల్సిన అవసరముందన్నారు. క్రమశిక్షణ.. ధైర్యంతో కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందన్నారు. ఇంజనీర్లు విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. తన 36ఏళ్ల సర్వీసులో ఇంజనీర్లు, అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, సిబ్బంది సహకారం మరువలేనిదన్నారు. అనంతరం రిటైర్డ్ ఈఈ మనోహర్, ఆశాఖ అధికారులు రాధిక, సంజీవరాయుడు, మురళీకృష్ణ తదితరులు జిల్లాలో సుబ్రహ్మణ్యం చేపట్టిన పనులను ప్రశంసించారు. ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల డీఈలు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షం కోసం శివాలయంలో పూజలు

శెట్టూరు: మండల పరిధిలోని పెరుగుపాళ్యం గ్రామంలోని శివాలయంలో వర్షం కోసం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి 108బిందెల నీటితో అభిషేకం చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణలతో పంచామృతాభిషేకం, క్షీరాభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని ప్రత్యేక పూజలు చేపట్టారు.



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

వీధి బాలల ముఖాల్లో చిరునవ్వులే లక్ష్యం : డీఎస్పీ

కళ్యాణదుర్గం టౌన్: వీధిబాలలు, బాల కార్మికుల ముఖాల్లో చిరునవ్వులతో భవిష్యత్తు వెలుగు నింపడమే లక్ష్యమని డీఎస్పీ వెంకటరమణ పేర్కొన్నారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో కార్మిక శాఖ అధికారి సత్యనారాయణతో కలిసి వీధిబాలలు, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనతో పాటు సంరక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు నిరాధరణ, వ్యసనాలకు బంగారు భవిష్యత్తు కలిగిన చిన్నారుల కష్టం ఆదాయ వనరుగా మారడం తగదన్నారు. ఆస్తుల కన్నా మంచి చదువులు ఇస్తే అదే వారి భవిష్యత్తుకు వెలుగు అని, అలాకాకుండా బాల్యం నుంచే వారి జీవితాలను చీకటి ఊబిలోకి నెట్టడం తల్లిదండ్రులకు, సంరక్షకులకు సమంజసం కాదన్నారు. ఆపరేషన్ ముస్కాన్(చిరునవ్వు) కార్యక్రమం పేరుతో స్పెషల్ డ్రైవ్‌ను ఏర్పాటు చేయగా, సబ్ డివిజన్ పరిధిలో నెలరోజుల్లోనే 17మంది బాల కార్మికులు, వీధి బాలలను గుర్తించి వారికి, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి చదువుకోవడానికి వసతులను ఏర్పాటు చేశారు. బ్రహ్మసముద్రం మండలం గుడిపల్లికి చెందిన శాంతకుమార్ పదవ తరగతి పాసై బీరువాల షాపులో పనిచేస్తుండగా, గుర్తించి ఆ విద్యార్థి ఆసక్తిని బట్టి ఐటీఐ కాలేజీలో చేర్పించడంతో పాటు హాస్టల్ వసతిని కూడా ఏర్పాటుచేశారు. ఇందుకు రాజాజీ ఐటీఐ కాలేజ్ ప్రిన్సిపాల్ రామాంజినేయులు సహకరించడంతో విద్యార్థి కుటుంబసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శెట్టూరు మండలానికి చెందిన శ్రీకాంత్ 9వ తరగతి చదువు మానేసి హోటల్‌లో పనిచేస్తుండగా, అతనిని కూడా గుర్తించి స్థానిక కరణం చిక్కప్ప పాఠశాలలో పదవ తరగతికి చేర్పడంతో పాటుహాస్టల్ వసతిని ఏర్పాటుచేశారు. వీరితో పాటు ఏడేళ్ల వయస్సున్న ఇద్దరు అమ్మాయిలు పట్టణంలో భిక్షాటన చేస్తుండడంతో వారిని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి చిన్నారులను ఐసీడీఎస్, సీడబ్ల్యూసీ అధికారులతో చర్చించి వారికి అప్పగించారు. సబ్‌డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐతో పాటు కొంతమంది సిబ్బందిని ఏర్పాటుచేసి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు గల చిన్నారులను పనిలో పెట్టుకోవడం నేరమని, వ్యాపారులు, దుకాణాల నిర్వాహకులు తమకు సహకరించాలని కోరారు. అనంతరం శాంతకుమార్‌ను ఐటీఐ కాలేజీలో చేర్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నబీరసూల్, దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.



బాల కార్మికుడిగా పనిచేస్తున్న విద్యార్థిని ఐటీఐ కాలేజీలో చేర్పుతున్న డీఎస్పీ

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 50, పచ్చిమిర్చి 50, వంకాయలు 60, లావుమిర్చి 60, ఎర్రగడ్డలు 20, ఆలుగడ్డలు 20, బెండ 40, బీరకాయలు 30, బీన్స్ 80, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 80

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : ఫిదా, వెంకటేశ్వర : వాసుకి
నూర్‌ముబారక్ : గౌతమ్‌నంద

పంట సాగుపై అవగాహన

శెట్టూరు: మండల పరిధిలోని కంబాలపల్లిలో రామచంద్ర అనే రైతు వ్యవసాయ పొలంలో వర్షాభావ పరిస్థితుల్లో కంది పంటను ఎలా సాగుచేయాలనే అంశంపై ప్రయోగాత్మకంగా ఏఎఫ్ ఎకాలజి ఎన్జీఓ దేవకి రైతులకు అవగాహన కల్పించారు. బెట్టపరిస్థితుల్లో కంది పంటను సాగుచేసుకుని, సాగు అనంతరం ట్యాంకర్ ద్వారా పంటకు నీరందించారు. ఆర్డీటీ తరుపున ఎకరాకు రూ. 1500లు ఆర్థికసాయం అందిస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి సంతాపం

శెట్టూరు: మండల పరిధిలోని అనుంపల్లికి చెందిన టీడీపీ నాయకుడు వీరారెడ్డి (34) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతికి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలకృష్ణ, టీడీపీ మండల కన్వీనర్ తిప్పారెడ్డి, బీసీసెల్ నాయకులు నగేష్, రామరాజు, ఆదిశేషు, రంగనాథశెట్టి తదితరులు గ్రామానికి వెళ్లి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా

శెట్టూరు: మండల కేంద్రమైన శెట్టూరులో తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకుని అనుమతి లేకుండా ధర్నా నిర్వహిస్తున్నారని, ధర్నా కోసం ఏర్పాటుచేసుకున్న టెంటు, మైకును తొలగించారు. నాయకులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. పోలీసులు తమను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ ధర్నా కార్యక్రమంలో యాటకల్లు చెలిమప్ప, ఆటో తిమ్మప్ప, ఎర్రబోరేపల్లి నరసింహులు, కుందుర్పి రామాంజినేయులు, గొల్లపల్లి లింగమయ్య, గోవిందు, చంద్ర, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాను అడ్డుకుంటున్న పోలీసులు

సంక్షేమ పథకాలపై సీపీఐ ఆందోళన

కళ్యాణదుర్గం టౌన్: ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా సామాన్య మధ్యతరగతి ప్రజలకు అవసరమైన ఇంటి స్థలాలు, పక్కాగృహాలు, రేషన్ కార్డులు, పింఛన్లు సక్రమంగా అందడంలేదని, అర్హులందరికి వాటితో లబ్ధి కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ తాలూకా కార్యదర్శి సంజీవప్ప ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ఇళ్లస్థలాలు మంజూరుచేసి పక్కా గృహాలు నిర్మించాలన్నారు. జన్మభూమి కమిటీలను రద్దుచేయాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాసులు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆంజినేయులు, నాగరాజు నాయక్, అశ్వర్థ, తిప్పేస్వామి, తిమ్మప్ప, పాతన్న, ఓబుళేషప్ప పాల్గొన్నారు.

ఆలయంలో ఎలుగుబంటి / తప్పించిన అటవీ అధికారులు

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని భట్టువానిపల్లి సమీపంలో గరికపాటి హరికృష్ణ అనే రైతు పొలంలో గల కొల్లారు ఆంజనేయస్వామి ఆలయంలోకి ఎలుగుబంటి చొరబడింది. సోమవారం ఉదయం పంటకు మందులు పిచికారి చేయడానికి వెళ్లిన రైతు హరికృష్ణ ఆలయంలో శబ్దం రావడంతో ఎలుగుబంటి ఉన్నట్లు గుర్తించాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని ఎలుగుబంటి గర్భగుడిలో ఉన్నట్లు తెలుసుకుని అటవీశాఖ అధికారులకు విషయాన్ని చేరవేశారు. ఎలుగుబంటి బయటికి రాకుండా ఆలయ తలుపులు వేశారు. ఫారెస్ట్ రేంజర్ సింగ్ తన సిబ్బందితో ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం లోపల ఎలుగుబంటి ఉన్న విషయాన్ని గ్రహించి అక్కడున్న గ్రామస్తులందరిని అప్రమత్తం చేసి వెళ్లిపోవాలన్నారు. ఎలుగును బంధించడానికి అవకాశం లేనందున సాయంత్రం ఆలయ తలుపులు తెరిచి అక్కడి నుంచి సురక్షితంగా అటవీ ప్రాంతంలోకి పంపేలా చర్యలు తీసుకున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో ఎలుగుబంట్లు సంచారం ఎక్కువగా ఉందని, దీంతో భయాందోళనకు గురవుతున్నామని, పొలాల్లోకి ఒంటరిగా వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



ఎలుగుబంటిని పట్టుకునేందుకు వచ్చిన అధికారులు

'జన్మభూమి కమిటీలను రద్దు చేయాలి'



అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కంబదూరు: జన్మభూమి కమిటీలను రద్దు పరిచి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపికచేస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతాయని జిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి బీటీ తిరుపాల్ అధికారులకు విన్నవించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏఒక్కటి అందాలన్నా జన్మభూమి కమిటీకి సిఫార్సు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడంలేదని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారందరికి ఇంటి స్థలాలతో పాటు పక్కాగృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రఫీక్ అహ్మద్‌కు అందజేశారు. కార్యక్రమంలో మండల సీపీఐ నాయకులు మంజునాథ్, మురళీకృష్ణ, వెంకటేశులు, క్రిష్టయ్య, రామన్న, ముత్యాలుతో పాటు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలవ్యాప్తంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం సీపీఐ నాయకులు నరసింహులు, మహదేవ, రుద్రప్పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రత్యేక అధికారి రవిశంకర్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్‌రెడ్డిలకు అందజేశారు. అనంతరం ఉపాధి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.



శెట్టూరులో ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

సీమలో కరువు నివారణ చర్యలు చేపట్టాలి

కళ్యాణదుర్గం టౌన్: జిల్లాలో కరువు నివారణలో భాగంగా చెరువుల పునరుద్దరణ, తాగు, సాగునీటికై వాటర్‌గ్రిడ్‌ను ఏర్పాటుచేయాలని రాయలసీమ అభివృద్ధివేదిక నాయకులు జలవనరుల నిపుణుల కమిటీకి వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు, బీటీపీ ప్రాజెక్టుకు నీటిని అందించే కాలువ పనులను పరిశీలించడానికి వచ్చిన నిపుణుల కమిటీ సభ్యులను విశ్రాంత చీఫ్ ఇంజనీరు రౌతు సత్యనారాయణ, విశ్రాంత ఈఎన్‌సీ రెహమాన్, సీఈ జలంధర్, ఎస్ఈ సుబ్బారావులకు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాయలసీమ అభివృద్ధి వేదిక నాయకులు దేశం శ్రీనివాసరెడ్డి, బాషా, చల్లాకిషోర్, తదితరులు మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి వనరులను పెంపొందించి చెరువులు, కుంటలను నింపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో 25లక్షల ఎకరాల సాగు భూమి ఉందన్నారు. దానంతటికి నీటిని అందించడం సాధ్యం కాదని, ఉన్న చెరువులను, కుంటలను నింపడానికి 20టీఎంసీల నీరు అవసరమవుతుందని, ప్రతి ఏడాది ఆ నీటితో చెరువులను, కుంటలను నింపితే జిల్లాలో కరువును కొంతమేరకు పారద్రోలవచ్చునన్నారు. వాటర్‌గ్రిడ్‌తో సమగ్ర నీటిపారుదల పథకాన్ని అమలుచేయాలన్నారు. తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వర్షం కోసం మహంతపురంలో రైతుల పాదయాత్ర

కుందుర్పి: మండలంలో వర్షం కురవాలంటూ మహంతపురం గ్రామస్తులు భజనలు చేస్తూ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. మండలంలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా భారీ వర్షం కురవకపోవడంతో రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయంటూ లబోదిబోమంటూ వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటివరకు మండలంలో వర్షం కురవకపోవడంతో మహంతపురం రైతన్నలు భజనలు చేస్తూ పాదయాత్ర ద్వారా కుందుర్పి గ్రామానికి చేరుకున్నారు. కొండపై వెలసిన గ్రామదేవత కుందుర్పమ్మకు పూజలు చేపట్టారు.

రాయదుర్గం సమాచారం

చెక్‌డ్యాం అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

కణేకల్లు : అనుమతి లేకుండా వాటర్‌షెడ్ అధికారులు అక్రమంగా చెక్‌డ్యాం నిర్మించారని మీన్లపల్లికి చెందిన మీనాక్షమ్మ తహసీల్దార్ శ్రీవాణికి సోమవారం ఫిర్యాదు చేశారు. మీన్లపల్లి గ్రామ రెవెన్యూపరిధిలో సర్వే నెం 61జి, 62ఎ, 59ఏలలో తనకు 13 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా అనుమతి లేకుండా వాటర్‌షెడ్ అధికారులు చెక్‌డ్యాం నిర్మించడంతో వరదనీరు మొత్తం పొలంలోకి రావడం వల్ల పంట నష్టపోయే అవకాశం ఉందన్నారు. దీనిపై వాటర్‌షెడ్ టీఏ సుధాకర్ దృష్టికి తీసుకెళ్లి చెక్‌డ్యాం నిర్మించకూడదని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. సంబంధిత టీఏ వాటర్‌షెడ్ పథకంలో చేసే ప్రతిపనికి పదిశాతం కమీషన్ తీసుకుని అక్రమాలకు ఆజ్యం పోస్తున్నాడని, తాను సొమ్ము ఇవ్వకపోవడంతో ఉద్దేశ పూర్వకంగా చెక్‌డ్యాం నిర్మించారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెక్‌డ్యాం తొలగించాలని కోరారు.

రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయండి

కణేకల్లు : సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి నాగరాజు, మండల కన్వీనర్ కోరి నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం హమాలీ కార్యాలయంలో పార్టీ సమావేశాలకు సంబంధించిన పోస్టర్లను వారు విడుదల చేశారు. ఆగస్టు 10, 11, 12వ తేదీలలో రాష్ట్ర కమిటీ సమావేశాలు అనంతపురంలో ఉంటాయని, సమావేశాలకు రాష్ట్ర నాయకులు బీవీ రాఘవులుతో పాటు మధు, రామయ్య, గఫూర్, ఓబుళు, రాంభూపాల్ పాల్గొంటారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఘనంగా శ్రావణ సోమవార పూజలు

కణేకల్లు : శ్రావణ మాస సోమవారాన్ని పురస్కరించుకుని కణేకల్లులోని చిక్కణ్ణేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోని మూల విరాట్‌కు ఉదయమే పంచామృతాభిషేకం నిర్వహించి పూలతో అలంకరించారు. మహా మంగళహారతి, సాయంత్రం స్వామివారి పల్లకిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాదరెడ్డి, ఉపాధ్యక్షులు రామ్మూర్తి పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజం

గుమ్మఘట్ట : ప్రతి ఉద్యోగికి, ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరయ్య పేర్కొన్నారు. సోమవారం నేత్రపల్లి ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో దేవవరం పాల్గొన్నారు. పాఠశాల నుంచి బడెప్ప, శ్యామ్‌సన్, రవికుమార్, సతీష్‌బాబు, సాయిప్రసాద్, మంచి నాగరాజు, సుబ్రమణ్యం, యోగేంద్రనాథ్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, రామాంజినేయులుతో పాటు ముగ్గురు మహిళా ఉపాధ్యాయులు బదిలీపై ఇతర పాఠశాలలకు వెళుతున్న 14 మందికి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ బారి, ఉపాధ్యాయులు నాగయ్యశెట్టి, నగేష్, పీఈటీ నాగేంద్ర, రవికాంత్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో : ఉత్తమ సేవలందిస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని వక్తలు అన్నారు. సోమవారం ఉంతకల్లు ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన హెచ్‌ఎం చంద్రశేఖర్, తెలుగు పండిట్ సువర్ణలను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో భీమప్ప, సర్పంచ్ సులేమాన్, ఎంపీటీసీ కెంచప్ప, మాజీ సర్పంచ్ శీనప్ప పాల్గొన్నారు. శ్రీధరఘట్ట పీహెచ్‌సీలో పనిచేస్తున్న కే వన్నూరప్ప పదవీ విరమణ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్థులు సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ ఈరణ్ణ, సూపర్‌వైజర్ రమేష్, సీహెచ్‌వో లోకనాథ్, మండల కన్వీనర్ బలరామిరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున పాల్గొన్నారు.

320 మంది రైతులకు జిప్సం పంపిణీ

బొమ్మనహాళ్ : మండలంలోని నాలుగు గ్రామాల రైతులకు సోమవారం జిప్సం, జింక్ సల్ఫేట్‌ను పంపిణీ చేసినట్లు ఏవో అహ్మద్ బాషా తెలిపారు. కురువళ్లి, హరేసముద్రం, శ్రీధరఘట్ట, గోవిందవాడలలో 320 మంది రైతులకు 15.5 టన్నులు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఏఈవో వెంకట నారాయణ, ఎంపీఈవోలు ఇలియాజ్, అనిల్, ధనుశ్రీ, పాల్గొన్నారు.

రహదారిని కుదించారు

బొమ్మనహాళ్ : మండల కేంద్రం నుంచి హరేసముద్రం వైపునకు పొలాలకు వెళ్లుదారిని ఇళ్ల ప్లాట్ల నెపంతో కుంచించారని రైతులు వాపోయారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్యకు వినతిపత్రం సమర్పించారు. మీకోసంలో ఎంపీడీవో గంగన్న, ఎంఈవో భీమప్ప, ఈవోఆర్డీ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

కళ్యాణదుర్గం రూరల్: మీజిల్స్ రూబెల్లా టీకాను చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని ముద్దినాయనపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆఫ్తాబ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముద్దినాయనపల్లిలో మీజిల్స్ రూబెల్లా టీకా కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ తొమ్మిది నెలల నుండి 15సంవత్సరాల వారికి ఈ టీకాలను వేయించాలన్నారు. మంగళవారం నుండి ఈ టీకాలు వేస్తారని, పట్టణంలోని జ్ఞానభారతి పాఠశాలలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మండల వ్యాప్తంగా 73పాఠశాలల పరిధిలోని 12, 815 మంది విద్యార్థులకు వ్యాక్సిన్‌ను వేయడమే లక్ష్యంగా 14బృందాలను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శోభారాణి, ఎంపీహెచ్‌ఈఓ తిరుపతయ్య, హెల్త్ అసిస్టెంట్‌లు హరికృష్ణ, గంగరాజు, సుజాత, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: ఒకే టీకాతో రెండు వ్యాధులను అంతం చేద్దామంటూ వైద్యాధికారి కళ్యాణ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవాలంటూ పురవీధుల గుండా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోస్టాఫీసు, చెక్‌పోస్టు, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ టీకా జీవిత కాలమంతా రక్షిస్తుందన్నారు. మీ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. మంగళవారం నుంచి ఈ టీకాల కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. తొమ్మిది నెలల నుండి 15సంవత్సరాల పిల్లలందరికి తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలో వైద్య సిబ్బంది సోమవారం మీజిల్స్ రూబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ చేపట్టారు. వైద్యాధికారిణి ముబిసిరాభేగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మంగళవారం నుంచి రూబెల్లా టీకా కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు. దీంతో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సుమారు 1600మంది విద్యార్థులకు రూబెల్లా టీకాను వేస్తున్నామని వారు తెలిపారు.





కంబదూరు, శెట్టూరులో ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

బ్రహ్మసముద్రం: ఆగష్టు 1నుంచి వేసే ఎంఆర్ వ్యాక్సిన్‌పై వైద్యాధికారిణి నాగస్వరూప ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: ప్రతి గ్రామంలోను విద్యార్థులకు మంగళవారం నుంచి మీజిల్స్ రూబెల్లా టీకాను వేస్తున్నట్లు వైద్యాధికారి ప్రవీణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైద్యసిబ్బందితో కలిసి ప్రధాన రహదారి గుండా ర్యాలీగా వెళ్లి ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఈ టీకాలను వేయించుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో సీహెచ్‌ఓ రాజు, సిబ్బంది శ్రీనివాసులు, సతీష్, గోవిందరాజులు, మధుబాబు, సుధాకర్, మధు, సుధారాణి, మంజుల, ఉషా, రామలక్ష్మి, అన్నపూర్ణ, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

కళ్యాణదుర్గం రూరల్: అనంతపురం కేంద్రంగా సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటుచేయాలని సోమవారం రాయలసీమ విద్యార్థి యువజన సంఘం నాయకులు మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌వైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన నేపథ్యంలో రాయలసీమ అభివృద్ధి కోసం అనంతపురం జిల్లా కేంద్రంగా సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రదీప్, శాంతకుమార్, బాబు, మనోజ్, అభి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అన్నదాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : సీపీఐ

కుందుర్పి: జిల్లాలోని రైతన్నలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా నాయకులు హరిదాసులు, రఘువీరలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సీపీఐ నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారి గుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. గత 20 రోజుల నుండి సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అయితే ఎలాంటి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో తమ దరికి చేరలేదని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రమేషన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామకృష్ణ, గోపాల్, గంగాధర, రామదాసు, దొణప్ప, వై.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్దేహాళ్‌లో ఘనంగా ప్రతిష్ఠ పూజలు ప్రారంభం

బొమ్మనహాళ్ : ఉద్దేహాళ్‌లో పునరుద్దరించిన ఈశ్వరదేవాలయం వద్ద ధ్వజస్తంభ స్థాపన, నంది విగ్రహ స్థాపన, ప్రతిష్ఠ పూజలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఉదయం నుంచి గణపతి పూజ, గోపూజ, గంగపూజ, పుణ్యాహవచనం, ఋత్విగణం, పంచగవ్య ప్రాసవం, భక్తులకు కంకణ ధారణ, దేవానంది ప్రధాన కలశస్థాపన, ద్వార మంకువ పూజ, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం యాగశాల ప్రవేశ పూజ, కృత్తికసంగ్రహం, అంకురారోహణం, అగ్ని ప్రతిష్ట, వాస్తు చతుష్టస్తక్షేత్రపాలన, కలశ స్థాపన, జలాధివాసం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో నంది విగ్రహం, నవగ్రహాలు, ఆలయ కలశంలను గ్రామంలో ఊరేగించారు.

రెవెన్యూ ఉద్యోగులు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

కంబదూరు: రెవెన్యూ ఉద్యోగస్తులు బాధ్యతాయుతంగా ఉంటూ రెవెన్యూశాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆర్డీఓ రామారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాయలంలో సర్వేయర్ తిమ్మప్ప పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆర్డీఓతో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు ఎన్నో సేవలు అందించిన సర్వేయర్ తిమ్మప్ప సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆయన సేవలు పలువురికి ఆదర్శం కావాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఆర్ఐ, వీఆర్ఓ, కంప్యూటర్ ఆపరేర్లు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

బ్రహ్మసముద్రం: మండలంలోని గుడిపల్లి ప్రాథమిక పాఠశాలలో మారెన్న ఉపాధ్యాయునిగా పనిచేస్తూ బదిలీపై వెళ్లారు. ఆ గ్రామంలో పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది పిల్లలకు చక్కని క్రమశిక్షణ, విద్యాబుద్దులు నేర్పారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు మారెన్నను గ్రామస్తులు, ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుని సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, సోమశేఖర్, సంధ్య, మౌనిక ఉన్నారు.

ఆగస్టు ఆదుకునేనా..?

రాయదుర్గం: తుంగభద్ర జలాశయంలో నీటి లభ్యత రోజురోజుకూ పడిపోతోంది. దీంతో అనుబంధ కాలువలకు నీటి విడుదలకు సంబంధించి అయోమయ పరిస్థితి నెలకొంది. అయితే కర్ణాటక ప్రభుత్వం మాత్రం ఒక అడుగు ముందుకేసి ఆగస్టు 5న నీటి విడుదలకు సంబంధించి నిర్ణయం తీసుకునేందుకు ఐసీసీ సమావేశం నిర్వహించనుంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రాథమిక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో ఆగస్టు 5నుంచి ఎగువ కాలువ(హెచ్చెల్సీ)లో జరుగుతున్న ఆధునికీకరణ పనులు నిలిపివేయాలని బోర్డు ఆదేశించింది. కర్ణాటకలో 105వ కిలోమీటర్ వరకు రూ.170 కోట్లతో చేపడుతున్న ఆధునీకీకరణలో భాగంగా లైనింగ్ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. నీటి ప్రవాహం పది అడుగులకు పైగా ఉంటుందని అంచనా వేసి.. 10వ తేదీ నీరు విడుదల చేసే అవకాశం ఉన్నందున లైనింగ్ దెబ్బతినకుండా ఐదు రోజుల ముందే పనులు నిలిపివేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 10వ తేదీ నుంచి నీరు విడుదల చేయాలని కర్ణాటక కోరే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే కర్ణాటకలోని రైతాంగం రెండుగా చీలిపోయింది. హెచ్చెల్సీకి సమీపంలో ఉన్న రైతులు ఖరీఫ్‌లోనే సాగు చేయాలని, దూరంగా ఉన్న చివరి ఆయకట్టు రైతులు రబీలో సాగు చేయాలని ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి పూర్తి నిర్ణయం ఐసీసీ సమావేశంలో తీసుకోనున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. కాగా, తాగునీటి అవసరాలను తీర్చుకునేందుకు కాలువలో 500 క్యూసెక్కుల మేరకు నీరు విడుదల చేసినా వాటిని మాత్రం డిస్ట్రిబ్యూటరీల ద్వారా లీకేజీల కారణాలతో ఆయకట్టుకు తరలించే ప్రమాదం ఉందని బోర్డు అధికారులు అంచనాకు వచ్చారు. దీంతో రెండు వేలకు పైగా క్యూసెక్కుల నీరు విడుదల చేసేందుకు మాత్రమే అంగీకరించాలని నిర్ణయానికి వచ్చారు. ఇరు రాష్ట్రాలు తాగునీటి అవసరాల కోసం స్వల్ప నీటి ప్రవాహాన్ని కోరితే అందుకు తిరస్కరించాలని బోర్డు నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చింది. కాగా, ఆగస్టు ప్రారంభంలోనే భారీ వర్షాలు కురిస్తే 10వ తేదీలోపే నీరు విడుదల చేసేందుకు అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. 50 వేల క్యూసెక్కులకు పైగా నీటి లభ్యత ప్రతి రోజూ ఉన్నప్పుడే అది సాధ్యపడుతుందని భావిస్తున్నారు.

40 టీఎంసీల వరకు ఆగస్టులో అందవచ్చునని అంచనా

సాధారణంగా తుంగభద్ర జలాశయంలో నీటి లభ్యత జూన్ నెల నుంచి మొదలవుతుంది. ఈ యేడాది జూన్ మాసం పూర్తిగా ముక్కలు చూపించింది. దీనికి తోడు జూలైలో కూడా అడపా దడపా ఇన్‌ఫ్లో అందింది. దీంతో ఆగస్టు నెలలో అధికంగా నీటి లభ్యత ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. జూన్‌లో 25 శాతం, జూలైలో 30 శాతం, ఆగస్టులో 35 శాతం ప్రకారం నీటి లభ్యత ఉండాలి. దీని ప్రకారం 40 నుంచి 50 టీఎంసీల వరకు ఆగస్టులో నీరు లభించాలి. డ్యామ్ ఎగువ భాగంలోని ఆగుంబి ప్రాంతంలో కనీసం 30 శాతం నీటి లభ్యత ఉండేలా వర్షాలు కురుస్తాయని బోర్డు అధికారులు గట్టి విశ్వాసంతో ఉన్నారు. గత ఏడాది జూలై 24న హెచ్చెల్సీకి నీరు విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా, గత ఏడాది ఇదే సమయంలో 40 టీఎంసీల వరకు నిల్వ ఉండేది. ఏడు టీఎంసీలకు పైగా జలాశయం నుంచి వివిధ కాలువలకు విడుదల చేయగా.. కేవలం హెచ్చెల్సీకి రెండు టీఎంసీల వరకు విడుదల చేసేశారు. కాగా, ఈ ఏడాది మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉండడంతో ఇప్పటివరకు జలాశయం అనుబంధ కాలువలకు నీరు విడుదల చేయకపోయినా గతేడాదితో పోల్చితే ఏడు టీఎంసీల వరకు తక్కువ నీటి లభ్యత ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే తాగునీటి కోసం దిగువకాలువ (ఎల్ఎల్‌సీ)లో నీరు విడుదల చేసినప్పటికీ విడదలైన నీటిని ఎక్కడికక్కడ చౌర్యం చేస్తుండడంతో ఒక్కసారిగా నీటి సరఫరా ఆపేశారు. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రెండు వేల క్యూసెక్కులకు పైగా నీటి విడుదల ఒక్కసారిగా చేయాలని బోర్డు అధికారులు నిర్ణయానికి వచ్చారు. దీని ప్రకారం ఈ ఏడాది కూడా పరిస్థితులు 12 టీఎంసీలకు మించి హెచ్చెల్సీకి రాలేని పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే ఉన్న నీటిని వాటాలు పంచుకుంటే ఆరు టీఎంసీలు మాత్రమే హెచ్చెల్సీకి అందుతాయి.

జన్మభూమి కమిటీలను తరిమికొట్టాలి : సీపీఐ

నగర సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్

అనంతపురం సప్తగిరిసర్కిల్: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అవరోధంగా మారిన జన్మభూమి కమిటీలను తరిమి కొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ పిలుపునిచ్చారు. నగర ప్రజల సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన మాట్లాడుతూ 20 రోజులుగా నగర కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నామన్నారు. ఏళ్ల తరబడి నివాసముంటున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరించాలన్నారు. పట్టాలు లేని వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. గుడిసెల్లో నివాసముంటున్న పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయాన్ని అధికార టీడీపీ మాయాబజార్‌లా మార్చేసిందన్నారు. ఇక్కడ పని చేయడానికి అధికారులు భయపడుతున్నారన్నారు. అలాగే ఇక్కడికి రావడానికి ఎవరూ సాహసించడం లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో అనంతపురం మండలంలో పదిమంది తహసీల్దార్లు మారిపోయారన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోయిందని, రోడ్లన్నీ ఆక్రమణ లకు గురవుతుండడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందిపడుతున్నారన్నారు. రోడ్లను విస్తరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. ఎన్నికలకు ముందు పేద ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని సీఎంను డిమాండ్ చేశారు.

అనంతరం తహసీల్దార్ అన్వర్‌హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి లింగమయ్య, సహాయ కార్యదర్శి శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, నారాయణస్వామి, రామయ్య, బాలయ్య, సుందర్‌రాజు, బంగారుబాషా, రమణప్ప, రామాంజనేయులు, గాదిలింగ, మాజీ కార్పొరేటర్ చిరంజీవమ్మ పాల్గొన్నారు.

ఆగస్టు పదిలోపు గ్రామ సభలు పూర్తి చేయండి

- గృహాల లబ్ధిదారుల జాబితా సమర్పించండి
- హౌసింగ్ ఇన్‌చార్జ్ పీడీ ప్రసాద్

ఆంధ్రజ్యోతి, అనంతపురం : ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఇళ్ల లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆ శాఖ ఇన్‌చార్జ్ పీడీ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 10వతేదీలోపు గ్రామసభలు పూర్తి చేసి లబ్దిదారుల అర్హుల జాబితాను సంబంధిత కార్యనిర్వాహక ఇంజనీర్‌కు సమర్పించాలని సూచించారు. సదరు సమాచారాన్ని టాంటాం ద్వారా గ్రామీణ ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులోనూ గ్రామాల పర్యటన వివరాలను తెలపాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇందులో ఎలాంటి అపోహలకు తావుండకూడదన్నారు.

నేటి నుంచి వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభం

అనంతపురం వైద్యం:స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం నుంచి మొదటి సంవత్సరం (2017-18) ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభం కానున్నాయి. సీట్లు పొందిన వైద్యవిద్యార్థులందరూ హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అలాగే కళాశాలలో నూతన విద్యార్థులకు తగిన వసతులతో పాటు సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. కాబట్టి విద్యార్థులందరూ తమకు సంబంధించిన విద్యార్హత, తదితర ధృవపత్రాలతో హాజరుకావాలని ఆయన సూచించారు.

6న జూనియర్ సివిల్ జడ్జి మోడల్ టెస్ట్

అనంతపురం లీగల్: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఆగస్టు 6న మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి, న్యాయవాది హరినాథరెడ్డి తెలిపారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో పరీక్ష నిర్వహిస్తామని, జిల్లా వ్యాప్తంగా గల న్యాయవాదులు ఇందులో పాల్గొని ఆగస్టు 25న నిర్వహించే అర్హత పరీక్షకు సంసిద్ధం కావాలని కోరారు. అర్హత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రశ్నపత్రం, ఆన్సర్ కీ అందిస్తామన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9440333454, 9177199672, 9440781337 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12న

జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 12న బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు అనంతపురం బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శి నాగార్జున గుప్తా తెలిపారు. అభ్యర్థులు ఈ పరీక్షలో పాల్గొనవచ్చునన్నారు.



గాడిదను ఊరేగిస్తున్న దృశ్యం, నందీశ్వరుడికి జలాభిషేకం

వర్షం కోసం ప్రత్యేక పూజలు

శింగనమల: వర్షం కోసం మండలంలోని పీ మట్లగొంది గ్రామంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గాడిదను ఇంటింటా తిప్పి నిండు బిందెలతో నీళ్లు పోసి ఊరేగించారు. గ్రామ నడిబొడ్డున బొడ్రాయికి 1001 నిండు బిందెలతో నీళ్లుపోసి జలాభిషేకం చేశారు. అలాగే నందీశ్వరుడికి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో 101 నిండు బిందెలు పోశారు. ఇలా చేయడం వల్ల గ్రామంలో వర్షం వస్తుందని గ్రామస్థులు తెలిపారు.

టపాసుల విక్రయ లైసెన్సుల కోసం దరఖాస్తులు

అనంతపురం కలెక్టరేట్: దీపావళి పండుగ నేపథ్యంలో టపాసుల విక్రయ లైసెన్సుల కోసం ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ వీరపాండ్యన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు 1 నుంచి నెలాఖరు వరకు దరఖాస్తులు స్వీకరించనున్నామన్నారు. ప్రస్తుత సంవత్సరం లైసెన్సులు పొందిన వారు మాత్రమే టపాసులు విక్రయించుకునేందుకు అర్హులన్నారు. రూ.500ల చలానా, 3 పాస్‌పోర్టు సైజు ఫొటోలను ఏఈ-5 దరఖాస్తుతోపాటు కలెక్టరేట్‌లోని సీ సెక్షన్‌లో అందించాలన్నారు. వివరాలకు సీ సెక్షన్‌లోని సీ-4 సహాయకులు లేదా ww-w.-pe-so.-go-v.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు స్వీకరించడం జరగదన్నారు.

సమస్యల పరిష్కారం బాధ్యత హెచ్‌ఓడీలదే

- కలెక్టర్ వీరపాండ్యన్

అనంతపురం కలెక్టరేట్: వివిధ రూపాల్లో అందే సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత ఆయా శాఖల హెచ్‌ఓడీలదేనని కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సోమవారం సాయంత్రం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇసుక పాలసీ, బెల్టుషాపులు, గ్రామీణ, పట్టణ గృహాల నిర్మాణం, రుబెల్లా వ్యాక్సిన్ తదితర అంశాలపై ఆయన చర్చించారు. అనంతరం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పలు శాఖల అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. మీకోసం, మీడియా ద్వారా అందే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిశాఖలో జరిగే కార్యక్రమాలకు సంబంధించి సమస్యలు, ప్రధాన అంశాలపై తనకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించాలన్నారు. అప్పుడు వాటి స్థితి గతులపై ప్రభుత్వానికి పూర్తి సమాచారం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా అధికారులు అప్రమత్తం కావాలని ఆదేశించారు. ఈ-ఆఫీస్ అమలులో చాలామంది జిల్లా అధికారులు వెనుకబడి ఉన్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై అన్ని శాఖలకు 10 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. అందులో ప్రతి శాఖకు కనీసం మూడు గంటలపాటు శిక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇందుకు సాంకేతికంగా అవగాహన కలిగిన సిబ్బందిని ఎంపిక చేయాలన్నారు.


రోడ్డు పై బైఠాయించి నిరసన తెలుపుతున్న రైతులు

వ్యవసాయాధికారుల తీరుపై రైతన్నల ఆగ్రహం

ఓబుళదేవరచెరువు: 'మా ఇన్‌పుట్‌సబ్సిడీని ఇతరుల ఖాతాలకు జమ చేశారు..కార్యాలయాల చుట్టూ తిరిగితే పట్టించుకునే వారే లేరు.. పదిమందికి అన్నం పెట్టే రైతులంటే బిక్షగాళ్లనుకున్నారా?...మా సమస్య వెంటనే పరిష్కరించాలి' అని ఓడీ చెరువు మండలం ఇనగలూరు గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వారంతా తొలుత మండల వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి ఇన్‌పుట్ సబ్సిడీపై ఆరా తీశారు. అయితే సరైన సమాధానం లేకపోవడంతో అక్కడ ఉన్న ఎంపీఈఓలు, సిబ్బందిని బయటికి పంపి కార్యాలయానికి తాళం వేశారు. అనంతరం కంప కొట్టి కాసేపు నిరసన వ్యక్తం చేశారు. మిగతా అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో అక్కడి నుంచి నేరుగా హిందూపురం-కదిరి ప్రధాన రహదారిపై మండుటెండలో మూడున్నర గంటల పాటు బైఠాయించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు రోడ్డుపైనే బైఠాయిస్తామని భీష్మించుకు కూర్చున్నారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు, బస్సులు బారులు తీరడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపినందుకు

ట్రాఫిక్ విధులు!

ఆంధ్రజ్యోతి, అనంతపురం: మద్యం తాగి వాహనాలు నడిపిన పదిమందితో ట్రాఫిక్ విధులు నిర్వర్తింపజేసేలా అనంతపురం స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కృష్ణమూర్తి సోమవారం వినూత్న తీర్పు వెలువరించారు. ట్రాఫిక్ డీఎస్పీ నర్సింగప్ప ఆధ్వర్యంలో ఎస్ఐ లక్ష్మీనారాయణ, నాగేంద్ర, ఆర్ఎస్ఐ వీరేష్, బాబు, ఏఎస్ఐ అజయ్ ఆధ్వర్యంలో సిబ్బంది బృందాలుగా ఏర్పడి, జిల్లా కేంద్రంలోని రుద్రంపేట, బళ్లారి కూడళ్లలో ఆదివారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులకు బ్రీత్‌ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహించారు. నగరానికి చెందిన రంగస్వామి, ధనుంజయరెడ్డి, నాగేంద్ర, ఆంజనేయులు, నీలకంఠారెడ్డి, గణేష్, సురేష్, సూరి, పరమేశ్వర్, కుమార్ మద్యం తాగి వాహనాలు నడిపినట్లు నిర్ధారణ అయింది. ఆ పదిమందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వీరిని సోమవారం స్థానిక స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. న్యాయమూర్తి కృష్ణమూర్తి ఆ పదిమందికి ఒకొక్కరికి రూ.1500 జరిమానాతో పాటు సోమవారం మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులు నిర్వహించేలా తీర్పు వెలువరించారు. కోర్టు తీర్పు మేరకు ట్రాఫిక్ పోలీసులు ఆ పదిమందిని నగరంలో వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధుల్లో భాగస్వాములను చేశారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ ప్రేమ్‌కుమార్ కుటుంబానికి రూ.5.10 లక్షల చెక్కును ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబర్‌లో సోమవారం బాధిత కానిస్టేబుల్ ప్రేమ్‌కుమార్ భార్య గాయత్రికి చెక్కు పంపిణీ చేశారు. గాయత్రి, ఆమె పిల్లల తేజ, చరణ్, సోదరుడు ప్రకాష్‌తో ఎస్పీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కుటుంబ పరిస్థితి, పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మాల్యాద్రి, జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనాధికారి సూర్యనారాయణ, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగాన్ని అదృష్టంగా భావించాలి: ఎస్పీ

ఆంధ్రజ్యోతి, అనంతపురం: సమాజంలో శాంతియుత వాతావరణం కోసం నిత్యం శ్రమించే పోలీసు ఉద్యోగమంటే అదృష్టంగా భావించాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. టూటౌన్ ఎస్ఐ మునయ్య సోమవారం పదవీ విరమణ పొందారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబర్‌లో మునయ్య దంపతులను ఎస్పీ సన్మానించారు. పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. పోలీస్ శాఖకు ఆయన అందించిన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం, బహుమానాన్ని అందించారు. ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలతో నిత్యం మమేకమై వారి సాధకబాధకాల్లో పాలుపంచుకునే అవకాశమున్న ఉద్యోగమిదేనన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ మల్లికార్జున, సీఐ రాఘవన్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు త్రిలోక్‌నాథ్, కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బైక్ దొంగల అరెస్టు

తాడిపత్రిటౌన్: పట్టణంలో సోమవారం ఇద్దరు మోటారు సైకిళ్ల దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 12 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల అరెస్టు వివరాలను పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. కర్నూలు జిల్లా కొలిమిగుండ్ల మండలం మదనంతపురానికి చెందిన గొల్ల శివ, బాషా పలుచోట్ల మోటారు సైకిళ్లను అపహరించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి, పోలీసులు దొంగల వేట మొదలెట్టారు. దర్యాప్తు నిమిత్తం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. రాబడిన సమాచారం మేరకు నిందితులను సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ ఆంజనేయు లు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



నిందితుల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీఐ

టీడీపీ నేత మృతికి మంత్రి, ఎమ్మెల్యే నివాళి

యాడికి: మండలంలోని రాయలచెర్వు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెంకటనారప్ప అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఆయనకు స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత, ఆమె తనయుడు పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి నివాళులర్పించారు. వెంకటనారప్ప మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటానని మంత్రి సునీత హామీ ఇచ్చారు. వెంకటనారప్ప టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారనీ, ఆయన మృతి టీడీపీకి తీరనిలోటన్నారు. మాజీ ఎమ్మెల్యే గుత్తా వెంకటనాయుడు, ఎంపీపీ రంగయ్య, మాజీ ఎంపీపీ బాలారమేష్‌బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ పేరం నాగిరెడ్డి, వేలూరి శ్రీనివాసులు, మార్కెట్‌యార్డు చైర్మన్ వేలూరి రాజశేఖర్‌నాయుడు, టీడీపీ నాయకులు చవ్వా గోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, ఎంపీటీసీ బొంబాయి రమేష్‌నాయుడు నివాళులర్పించారు.





వెంకటనారప్ప మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సునీత, ఎమ్మెల్యే జేసీ

కదిరిలో మళ్లీ చోరీ..

కదిరిటౌన్: పట్టణంలో మళ్లీ దొంగలు పడ్డారు. రాధాకృష్ణవీధికి చెందిన గోవిందురెడ్డి ఇంట్లోకి చొరబడి నగదు, నగలు అపహరించారు. గోవిందురెడ్డి కుమారుడు అనంతపురంలో ఉన్నాడు. కొడుకును చూడటానికి భార్యతో కలిసి గోవిందురెడ్డి ఆదివారం ఉదయం వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దొంగలు రాత్రికి వారి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలోని రూ.70 వేల నగదు, మూడు తులాల బంగారు, 7 తులాల వెండి అపహరించారు. సోమవారం ఉదయం ఇరుగుపొరుగు వారు గమనించి, గోవిందురెడ్డికి సమాచారం అందించారు. అతడు వెంటనే కదిరికి వచ్చి, చూడగా.. ఇంట్లో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. చోరీ అయినట్లు గ్రహించి, పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు ఎస్ఐ రాజేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



బీరువాను పరిశీలిస్తున్న ఎస్ఐ

కడుపునొప్పితో కాదు.. ప్రియుడి మోసంతో..

యువతి ఆత్మహత్య కేసులో యువకుడి అరెస్టు

బుక్కపట్నం: మండలంలోని సిద్దరాపురం గ్రామానికి చెందిన యువతి నిఖిత.. కడుపునొప్పితో ఆత్మహత్య చేసుకోలేదనీ, ప్రియుడి మోసంతోనే ప్రాణం తీసుకుందని పోలీసుల విచారణలో తేలింది. కేసులో నిందితుడిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏఎస్ఐ గోవిందప్ప వెల్లడించారు. నిఖిత కడుపునొప్పితో ఆత్మహత్య చేసుకుందని తండ్రి నాగిరెడ్డి తొలుత ఫిర్యాదు చేశాడు. నిఖిత గదిని పరిశీలించగా సూసైడ్ నోట్ బయటపడింది. కదిరి మండలం బోయరామన్నవారిపల్లికి చెందిని శ్రీనివాసులు ప్రేమించి, మోసగించడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు అందులో రాసుంది. శ్రీనివాసులు, నిఖిత బుక్కపట్నం డైట్ కళాశాలలో 2015లో చదువుతున్నపుడు ప్రేమించుకున్నారు. తరువాత పెళ్లి చేసుకోవాలని నిఖిత అడగడంతో ప్రియుడు ససేమిరా అన్నాడు. దీంతో మనస్తాపం చెందిన నిఖిత ఈనెల 28న ఇంట్లో ఉరేసుకుని, మరణించింది. ఈ మేరకు ఆమె తండ్రి ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకుని నిందితుడు శ్రీనివాసులును జానకంపల్లి వద్ద అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ గోవిందప్ప తెలిపారు.

దోపిడీ దొంగల అరెస్టు

హిందూపురం టౌన్: తూమకుంట పారిశ్రామిక వాడలో కార్మికులపై దాడి చేసి, సెల్‌ఫోన్లు, నగదు దోచుకెళ్తున్న దుండగులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. కేసు ఛేదింపు వివరాలను రూరల్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ ఆంజనేయులుతో కలిసి సీఐ మధుభూషన్ వెల్లడించారు. కర్ణాటకలోని కడగత్తురుకు చెందిన మహదేవప్ప, హనుమంతరాజు, అంబ్రీష్ జులాయిగా తిరుగుతూ.. వ్యసనాలకు బానిసయ్యారు. వాటిని తీర్చుకునేందుకు దారి దోపిడీలను ఎంచుకున్నారు. 14 రోజుల క్రితం తూమకుంట పారిశ్రామిక వాడలోని రాధాకృష్ణ స్టీల్ ఫ్యాక్టరీలో పనిచేసే పుక్రాజ్‌సింగ్ ఠాకూర్, గోవింద్‌దాస్‌ను కత్తితో భయపెట్టి, వారి వద్దవున్న సెల్‌ఫోన్లు, నగదును లాక్కున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు. నిందితులను అరెస్టు చేసి, సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనం, రెండు చాకులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.



కేసు ఛేదింపు వివరాలను వెల్లడిస్తున్న సీఐ

వేర్వేరుచోట్ల పాముకాటుతో ఇద్దరి మృతి

అగళి/శెట్టూరు: జిల్లాలో వేర్వేరుచోట్ల పాము కాటుతో సోమవారం ఇద్దరు మహిళలు మృతిచెందారు. అగళి మండలంలోని నరసంబూది గ్రామానికి చెందిన సిద్దగంగమ్మ (48) ఉదయం రంగనాథ్ పొలంలో మల్లెపూలు కోసేందుకు వెళ్లింది. పూలు కోస్తుండగా పాము కాటేసింది. వెంటనే ఆమెను శిర ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం తుమకూరు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈమెకు భర్త చిగరంగప్ప, కూతురు, కుమారుడు ఉన్నారు.

మాలేపల్లిలో..

శెట్టూరు మండలంలోని మాలేపల్లికి చెందిన నేసే లక్ష్మీదేవి (40) ఆదివారం రాత్రి ఆరుబయట నిద్రించింది. అర్ధరాత్రి సమయంలో పాము కాటేసింది. ఉదయం గుర్తించి కళ్యాణదుర్గం ఆర్డీటీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఈమెకు కుమారుడు, కూతురు ఉన్నారు.

రైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య

రాయదుర్గంటౌన్: పట్టణానికి చెందిన చాకలి మల్లప్ప (60) భార్యతో గొడవపడి సోమవారం గూడ్స్ రైలు కిందపడి మృతిచెందాడు. బీటీపీ రోడ్డుకు చెందిన ఇతడు రజక వృత్తి కొనసాగిస్తుండేవాడు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో భార్యతో గొడవ పడ్డాడు. మనస్తాపం చెంది, బీటీపీ రోడ్డులో గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడికి భార్య లక్ష్మమ్మతో పాటు ఇద్దరు చొప్పున కుమారులు, కుమార్తెలున్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేయాల్సి ఉంది.

బైక్ నుంచి పడి మహిళ మృతి

బెళుగుప్ప: మండలంలోని బ్రాహ్మణపల్లి తండాకు చెందిన రాజీబాయి (23) సోమవారం ద్విచక్రవాహనం నుంచి పడి, మృతిచెందింది. బెళుగుప్ప తండాకు చెందిన ఈమెను రెండేళ్ల క్రితం బ్రాహ్మణపల్లి తండా వాసి భాస్కర్‌నాయక్‌కిచ్చి వివాహం చేశారు. ఆరునెలల కూతురు ఉంది. చిన్నారి అనారోగ్యం బారిన పడటంతో కళ్యాణదుర్గం ఆర్డీటీ ఆస్పత్రిలో చికిత్స చేయించి, తిరిగి స్వగ్రామానికి భర్తతో కలిసి ద్విచక్రవాహనంలో బయల్దేరింది. బ్రాహ్మణపల్లి తండా గేటు వద్ద ప్రమాదవశాత్తు బైకు నుంచి కిందపడ్డారు. రాజీబాయి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది.

కలకలం రేపిన బాలుడి అదృశ్యం

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగరంలోని పాతూరులో సోమవారం ఓ బాలుడి అదృశ్యం కలకలం రేపింది. గంట వ్యవధిలోనే పోలీసులు ఆ బాలుడిని గుర్తించి, తల్లిదండ్రులకు అప్పగించారు. ఇందుకు సంబంధించిన ఎస్ఐ వెంకటరమణ వెల్లడించారు. గుత్తి రోడ్డులో ఏర్పాటుచేసిన మద్యం దుకాణాలు తొలగించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు. వారిలో రాణినగర్‌కు చెందిన ఓ మహిళ తన మూడేళ్ల బాలుడు మహీధర్‌ను వెంటబెట్టుకొచ్చింది. ఈ క్రమంలో బాలుడు తప్పిపోయాడు. ధర్నా అనంతరం సదరు మహిళ తన కుమారుడిని చూసుకుంది. కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళన చెందింది. తన కుమారుడు కనిపించడం లేదంటూ అక్కడున్న వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో సిబ్బంది ద్విచక్రవాహనాల్లో ఆ కాలనీలు, ప్రధాన కూడళ్లలో కలియతిరిగారు. రాణినగర్ సమీపంలోని ఓ ప్రధాన కూడలిలో ఐస్ క్రీం బండి వద్ద బాలుడు కనిపించాడు. దీంతో పోలీసులు ఆ బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించి, ఊపిరి పీల్చుకున్నారు.

అక్కరకురాని ఆస్తివయ్యావా..

నాన్నా..!



తిరిపం ఇళ్లలో జీవనం

పస్తున్న రోజులెన్నో..!

ఆస్తులు తీసుకుని, అన్నం పెట్టని కొడుకులు..

ఆకలవుతున్నా... అడ్డుతగులుతున్న ఆత్మాభిమానం..

కొడుకులకు ఆస్తులిచ్చి తమవద్దకు రావొద్దంటున్న కుమార్తెలు

పట్టెడన్నం కోసం ఓ తండ్రి ఎదురుచూపు

కదిరి ఫీచర్స్

ఒకనాడు ఆ పల్లెలో పరువుగా బతికాడు. 20 ఎకరాలకుపైగా భూమి, భూ స్వామిగా చెలామని అయ్యా డు. ఇంటి వద్ద నిత్యం మందీమార్బలం. వడ్రంగిగా ఆ పరిసర ప్రాంతాల్లో పేరు గడించాడు. రైతులందరికీ ఆయన చాలా అవసరమైన వ్యక్తి. మడక, గొర్రు, గుంటక, కాడి, మేడి, తదితర వ్యవసాయ పరికరా లు కావాలంటే రైతులు ఆయనను ఆశ్ర యించాల్సిందే. ఆయన చేసిచ్చేంత వరకు పడికాపులు కాయాల్సిన స్థితి. అలాంటి వ్యక్తి ప్రస్తుతం ఆకలి తీర్చు కోవడానికి పట్టెడు మెతుకుల కోసం పరా యి పంచన పడాల్సిన దయనీయ స్థితి. ఎవరైనా కాస్త అన్నం పెడతారా అని ఎదు రు చూడాల్సిన దుస్థితి. గంపెడు పిల్లలు న్నా.. అనాథలా వదిలేశారు. ఆయనకు ఏకంగా ఏడుగురు సంతానం. ఐదుగురు కొడుకులు, ఇద్దరు కుమర్తెలు. 40 సంవ త్సరాల కిందట భార్య గతించినా.. ఏడుగురు పిల్లలకు వివాహాది శుభ కార్యాలు వైభవంగా చేయించారు. అందరికీ అన్నీ చేసి, ఆ తండ్రి భార్యలేక నా అనే వారు లేక ఉన్న ఆస్తులు కొడుకులు తీసుకుని, అన్నం పెట్టే వారు లేక పస్తులు ఉంటున్నాడు. ఆ దురదృష్టవంతుడే ఓడీ చెరువు మండలం, మారేవాండ్లపల్లికి చెందిన మంత్రాల వెంకటరమణ అనే ఏడు పదులు దాటిన వయోవృద్ధుడు.



కొడుకులు రాసిచ్చిన వీలునామా

పట్టెడన్నం, న్యాయం కోసం కదిరి ఆర్డీఓ కార్యాలయం వద్ద ఎదురుచూపులు, ఆకలితో ఉన్న వెంకటరమరణను 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. ఒకప్పుడు తనకున్న 21.38 ఎకరాల భూమిలో పంటలు పండించి, ఓ వెలుగు వెలిగాడు. 40 ఏళ్ల క్రితం భార్య చనిపోవడంతో పెద్ద దెబ్బ తగిలింది. చేతికి రా కపోవడంతో కార్పెంటర్ పని చేస్తూ.. జీవనం సాగించాడు. ఈ ప రిస్థితుల్లో కూడా తన పిల్లలందరికీ పెళ్లిళ్లు ఘనంగా చేశాడు. ఇంత లో వయసు పైబడింది. అతడికి తెలియకుండా పిల్లలు భూమికి పాసుపుస్తకాలు చేయించుకున్నారు. ఈ పరిస్థితుల్లో చేసేదిలేక కర్ణాటకలోని గౌరీబిదునూరుకు వలస వెళ్లాడు. కొందరు పెద్ద మను షులు కలిసి, తండ్రికి అన్నం పెట్టకపోతే ఎలాగని బిడ్డలను మంద లించారు. ఈ పరిస్థితుల్లో ముగ్గురు కుమారులు సంవత్సరానికి రూ.10 వేల ప్రకారం చెల్లించేలా ఖరారు నామా రాసుకున్నారు. మరో కుమారుడు తన వాటా భూమి ఇస్తానని దానిని సాగు చే సుకుంటూ జీవనం చేసుకొమ్మని హామీ ఇచ్చాడు. కొడుకులు ఏ హా మీనీ నెరవేర్చకపోగా మరింత నిరాదరణకు గురి చేశారు. మూడు సంవత్సరాలుగా తనకు జరిగిన అన్యాయంపై ఎందరో ఉన్నతాధికా రులకు వినతి పత్రాలిచ్చుకున్నా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితిలో నిలువ నీడలేక తన ఊరిలోనే ఎవరో క ల్పించిన ఇంట్లో వెంకటర మణ అన్నం చేసుకుంటూ, పాత్రలు శుభ్రం చేసుకుం టున్నా కొడుకులు, కోడళ్లు పట్టించుకోవట్లేదు. తన కష్టాన్ని చూసీ, పట్టించుకోవట్లేదని వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశాడు. 'నీ బిడ్డలేంటయ్యా.. ఇలా..' అంటూ ఊరూవాడ అంటుంటే తనకెంతో బాధేస్తోందని చె బుతున్నాడు. కుమార్తెలు 15 రోజులు పెట్టుకుని, ఆస్తులన్నీ కొడుకు లకు ఇచ్చి తమ వద్దకు రావొద్దంటూ మొహం మీదే చెప్పారని కన్నీరు కార్చాడు. ఇలాంటి పరిస్థితి ఏ తండ్రికీ రాకూడదని ఆవేదన చెందుతున్నాడు. రోజూ అన్నం అడగటానికి ఆత్మాభిమానం అడ్డొచ్చి, ఎన్నో రోజులు పస్తులున్నానంటూ ఏడుపును పెదాల చాటున దాచుకున్నాడు. ఇతడి దీన గాథపై ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. కన్న బిడ్డలు కరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇతడికి తెలియకుండా కుమారులు చేయించుకున్న పాసుపుస్తకాలను అధికారులు రద్దు చేసి, తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు.

ఏడుగురు బిడ్డలు.. అందరూ పసివాళ్లు..
తోడుగా ఉంటుందనుకున్న భార్య..
ఇంతలోనే వెళ్లిపోయింది..
గంపెడు సంతానాన్ని.. అప్పగించేసి..

పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకుని..
కష్టాలను గుండెల్లోనే దాచుకుని..
కన్నీటి కడలిని ఈదసాగాడు..
ఆ దయా హృదయుడు..

20 ఎకరాల సేద్యం చేసుకుంటూనే..
భూస్వామిలా బతికాడు..
ఏలోటూ రానీయకుండా..
చంటి పాపలను..
కనుపాపల్లా కాపాడుకున్నాడు..

అయ్యా.. అమ్మా.. అన్నీ తానై..
పెంచి.. పెద్ద చేశాడు..
ప్రయోజకులను చేశాడు..
పెళ్లిళ్లు కూడా చేశాడు..

బిడ్డలు ఆస్తులను పంచేసుకున్నారు..
ఇల్లు, గొడ్డు.. అన్నీ లాగేసుకున్నారు..
అయ్యను మాత్రం గెంటేశారు..
పస్తుల ప్రపంచంలోకి తోసేశారు..

ఏం?
అన్నీ ఇచ్చిన నాన్న చెల్లని కాసయ్యాడా?
అమ్మలా పెంచిన అయ్య
అక్కరకు రాని ఆస్తయ్యాడా?
పట్టెడన్నం పెట్టడానికి
కూడా పరాయివాడయ్యాడా?
పెంచి.. పెద్ద చేసి.. చేదయ్యాడా?


అమ్మ పోయిననాడే.. అయ్య వదిలేసుంటే..
బిడ్డలు ఏమై పోయేవారు?
ఏ దారిన పోయేవారు?
అస్సలు బతికుండేవారా?

అందరి బతుకు నాన్న పెట్టిన భిక్ష..
వృద్ధుడైన తండ్రి కాదు.. యాచకుడు..
అనాథగా వదిలేసిన ప్రతి కొడుకూ
యాచకుడే..
అమ్మఅయ్యలను ఆదరించలేని
ప్రతి బిడ్డా.. చచ్చిన పిండమే..

ఎస్కేయూలో దాహపు కేకలు


నీటికోసం రోడ్డెక్కిన విద్యార్థులు

ఎస్కేయూ: వర్శిటీలో తరగతులు ప్రారంభమైన 20 రోజులకే నీటి సమస్య మొదలైంది. దీంతో సోమవారం వర్శిటీ ముఖద్వారం ముందు ఎన్‌హెచ్-44పై విద్యార్థులు ధర్నా నిర్వహించారు. చాలినంత నీరందించాలంటూ నినదించారు. రాయలసీమకే తలమానికమైన వర్శిటీ నేడు నీటి సమస్యతో ఉక్కిరిబిక్కిరవుతోంది. విద్యార్థులంతా ఇంకా పూర్తిగా రాలేదు. ఉన్న 2000 మందికే నీరు అందించలేకపోతున్నారు. విద్యార్థులు మొత్తం 5000 మంది హాస్టళ్లలో చేరితే నీటి సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉన్న బోర్ల ద్వారా కేవలం 2 లక్షల నీరు మాత్రమే అందుబాటులోకి వస్తోంది. వర్శిటీ క్వార్టర్స్, హాస్టళ్లు, పరిపాలనా భవనం, 30 విభాగాలకు 7 లక్షల లీటర్ల నీరు కావాలి. 40 ట్యాంకర్ల ద్వారా రోజూ నీరు కొంటున్నా... ఏ మాత్రం సరిపోవడం లేదు. గతేడాది ఇదే సమయానికి పండమేరు పొంగి, నీరు పుష్కలంగా ఉండేది. ఈ ఊడాది తీవ్ర వర్షాభావంతో ఉన్న బోర్లలో నీరు అడుగంటిపోవడంతో ఎద్దడి అధికమైంది. కాలువకు నీరు వచ్చే వరకూ నీరు చాలినంత సరఫరా చేయలేమని సత్య సాయి నీటి సరఫరా పథకం అధికారులు చేతులెత్తేశారు.





పినాకిని హాస్టల్‌లో నీరులేక ఖాళీగా ఉన్న తొట్టె, ధర్నా చేస్తున్న విద్యార్థులు



ఖాళీగా ఉన్న రేరింగ్ సెంటర్లు

బైవోల్టిన్!

- వైభవం కోల్పోతున్న బైవోల్టిన్ పుట్టిల్లు..
- మూత దిశగా పరిగి విత్తనోత్పత్తి కేంద్రం..
- వర్షాభావంతో ప్రశ్నార్థకమవుతున్న మనుగడ..
- గుడ్ల ఉత్పత్తికి ఆకు దొరకడం కూడా గగనమే..
- మూడు రేరింగ్‌లకుగాను పనిచేస్తోందొక్కటే..
- హంద్రీనీవాపైనే ఆశలు..

పట్టుగూళ్ల విత్తన ఉత్పత్తి కేంద్రం

పట్టుగూళ్లలో
సంచలనం బైవోల్టిన్..
సీబీ రకానికి చెక్ పెడుతూ..
రైతుకు లాభాలు రెట్టిస్తూ..
పుట్టుకొచ్చిందీ రకం..

దానిని పరిచయం చేసింది..
అన్నదాతకు చేరువ చేసింది..
సాగును పెంచింది..
పరిగి విత్తనోత్పత్తి కేంద్రం..

ప్రారంభమైన
అనతికాలంలోనే
అనేక మైలురాళ్లు అందుకుంది
ఈ క్షేత్రం..
పట్టుగుడ్ల ఉత్పత్తిలో
సాంకేతికను జోడిస్తూ..
అనేక అవార్డులు
పొందింది ఈ కేంద్రం..

ఇదంతా గతం..
గతించిన స్వర్ణయుగం..
ఇప్పుడంతా తిరోగమనం..
వానలేక అధోగమనం..

వెలుగువెలిగిన కేంద్రంలోనే
మల్బరీ ఆకు కరువైంది..
పట్టు రైతుల ఆశాదీపం..
మూతదిశగా పయనిస్తోంది..

"బైవోల్టిన్ పట్టుగూళ్ల పుట్టిల్లు కనుమరుగవుతోంది. ఒకప్పుడు జిల్లాలోని పలు ప్రాంతాలకు విత్తనగుడ్లు సరఫరా చేసిన కేంద్రం నేడు తిరోగమనంలో పయనిస్తోంది. బైవోల్టిన్ రకాన్ని అందరికీ పరిచయం చేసిందే ఈ పట్టుగూళ్ల కేంద్రం. అలాంటిది ఏడాదికేడాదికీ ఉత్పత్తి తగ్గిపోయి, కేంద్రం ఉందా.. లేదా.. అన్న అనుమానాలు తలెత్తే పరిస్థితి దాపురించింది. రాష్ట్రంలోనే వేరుశనగ సాగులో జిల్లాది అగ్ర స్థానం. ఆ తరువాతి స్థానం మాత్రం మల్బరీదేనని సిరికల్చర్ శాఖ లెక్కలు చెబుతున్నాయి. రానురాను మల్బరీ సాగు పట్టు తప్పింది. తీవ్ర వర్షాభావంతో పూర్తిగా తగ్గిపోయింది.

పరిగి: నూతన పద్ధతిలో పట్టుగూళ్లను ఉత్పత్తి చేసి, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే లక్ష్యంతో 1993లో ప్రపంచ బ్యాంకు రుణంతో ప్రభుత్వం స్వదేశీ విత్తన గూళ్ల ఉత్పత్తి కేంద్రాన్ని పరిగిలో ఏర్పాటు చేసింది. 12 ఎకరాల విస్తీర్ణంలో నూతన వంగడాలు సాగు చేసి, వాటి ద్వారా పట్టుగూళ్ల ఉత్పత్తిలో కొత్త ఒరవడిని సృష్టించింది. వినూత్న ప్రయోగాలతో ఎన్నో మైలురాళ్లను అందుకుంది. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేయడం, పట్టు పురుగుల పెంపకంలో సాంకేతికను అభివృద్ధి పరుస్తూ.. జాతీయ స్థాయిలో ఉత్తమ పట్టుగూళ్ల ఉత్పత్తి కేంద్రం (ఎన్ఎస్ఎస్ఓ)గా 2011-12లో అవార్డు దక్కించుకుంది.

శాపమైన వర్షాభావం..

పరిగిలోని స్వదేశీ విత్తన గూళ్ల ఉత్పత్తి కేంద్రం ఓ వెలుగు వెలిగింది. ఇదంతా గతం. తర్వాత పరిస్థితి దిగజారుతూ వచ్చింది. జిల్లాను తీవ్ర వర్షాభావం చుట్టుముట్టింది. మల్బరీ సాగు దాదాపు కనుమరగయ్యే దుస్థితి ఏర్పడింది. దీంతో పట్టుగూళ్ల ఉత్పత్తి కేంద్రం ఉనికి కోల్పోయే ప్రమాదం దాపురించింది. 12 ఎకరాల సాగు నుంచి అరెకరాకు దిగజారింది. దానిని కూడా ట్రాక్టర్లతో నీటిని తరలించి, కాపాడుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఒకప్పుడు ఈ కేంద్రంలో ఉత్పత్తయిన విత్తన పట్టుగుడ్లను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేటు గ్రైనేజీ వారు పోటీపడేవారు. సీబీ రకం పట్టుగూళ్ల నుంచి బైవోల్టిన్ వైపు రైతులను మళ్లించడంలో ఈ కేంద్రానిది కీలక పాత్ర. అలాంటిది రోజురోజుకీ మనుగడ కోల్పోతోంది. దీంతో ఈ ప్రాంత రైతులు కూడా పట్టుపై ఆశలు వదులుకున్నారు. ప్రస్తుతం ఈ క్షేత్రంలో మల్టీవోల్టిన్ రకం పట్టుగూళ్లను ఉత్పత్తి చేస్తున్నారు. పట్టు పురుగులు పెంచేందుకు మల్బరీ ఆకు కష్టాలు వెంటాడుతున్నాయి. రెండో జ్వరం వరకు మాత్రమే ఇక్కడున్న ఆకు సరిపోతుంది. ఆ తరువాత ఇతర ప్రాంతాల నుంచి తెచ్చుకోవాల్సిందే. ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు, పట్టు గుడ్డు ఉత్పత్తికి వినియోగించే పరికరాలు, ఇతరత్రా అవసరాలకు నెలకు రూ.5లక్షల వరకు ఖర్చవుతోంది. ఇక్కడ ఉత్పత్తి చేస్తున్న పట్టుగూళ్ల ద్వారా వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతాలకు కూడా సరిపోవడం లేదు.




నీరులేక ఎండి పోతున్న మల్బరీ తోట



మల్బరీ ఆకు దొరకడం కష్టంగా ఉంది

కేంద్రంలో పట్టుగూళ్లను పెంచేందుకు ఆకు దొరకడం కష్టంగా ఉంది. ప్రస్తుతం మల్టీవోల్టిన్ రకం గుడ్లను ఉత్పత్తి చేస్తున్నాం. రెండో జ్వరం వరకు మాత్రమే ఇక్కడున్న ఆకు సరిపోతుంది. ఆ తరువాత మడకశిర ప్రాంతం నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంది.

- మనోహర్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రం, పరిగి



జాతీయస్థాయిలో దక్కిన ప్రశంసాపత్రం

● హంద్రీనీవాపైనే ఆశలు..

పరిగిలోని పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రానికి మునుపటి వైభవం రావాలంటే వర్షాలు సమృద్ధిగా కురవాలి. హంద్రీనీవా ద్వారానైనా చెరువులకు నీరివ్వాలి. అప్పుడే మల్బరీ సాగు విస్తీర్ణం పెరుగుతుంది. రైతులు పట్టు గుడ్ల కోసం ఇక్కడికి వస్తారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుని, విత్తన పట్టుగుడ్ల కేంద్రానికి పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిరికల్చర్ అధికారులు, రైతులు కోరుతున్నారు.



కొద్దిపాటి నీటితో సాగు చేస్తున్న మల్బరీ

తక్కువ రోజుల్లోనే పంట చేతికి..

ఇప్పటి వరకు రైతులు సాగు చేస్తున్న సీబీ రకం పట్టుపురుగులను 32 రోజుల తరువాత మార్కెట్‌కు తీసుకెళ్లొచ్చు. బైవోల్టిన్, మల్టీవోల్టిన్ పట్టుగూళ్లను పెంచితే 25 రోజుల్లోపే మార్కెట్‌కు తరలించొచ్చు. వంద గుడ్లకు 110 కిలోల దిగుబడి రావడంతోపాటు ధర కూడా ఆశాజనకంగా ఉంటుంది. కావున రైతులు ఆ దిశగా మొగ్గు చూపాలని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.



నీరు లేక ఖాళీగా ఉన్న తొట్టె

At present member nations of NATO?

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
1) England 2) India
3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
1) United Kingdom 2) France
3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
1) June 29 2) July 24
3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**



A. Ravi Prakash Reddy
Senior Faculty

1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above
22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

FOR ALL COMPETITIVE EXAMS

33. **What is the 'Malabar Exercise 2017'?**
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు
2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం
3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు
4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో
5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు
6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\,^0C \leq 1\,^0F$ డి) $1^0C \geq 1\,^0F$
7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2
8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63
9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి
10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి
11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1
12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం
13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం
14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు
15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్
16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C
18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి
19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$
20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A
21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్
22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను
13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం
24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్
25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు
26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్
27. నీటి విశిష్టోష్ణం --------- $cal/gr^\circ C$
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52
28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది
29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం
30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$
31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం
32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$
33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$
34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6
35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం
36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత
37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం
38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2
39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం
40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు
41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత
42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్
43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం
44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్
45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్
46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం
47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్
48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్
49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా
50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

మసకబారుతున్న.. తెలుగు వెలుగులు!



జిల్లాలో రోజురోజుకూ తెలుగు వెలుగు బస్సుల సంఖ్య తగ్గుతోంది. ఏడాదికేడాదికీ వీటిసంఖ్య పదుల సంఖ్యలో తగ్గుతోంది. కలెక్షన్ లేదనే కారణంతో ఆయా రూట్లకు ఆర్టీసీ అధికారులు బస్సులు నిలిపివేస్తున్నారు. దీంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. స్థానికులు తమ గ్రామాలకు బస్సులు నడపాలని వినతులు ఇచ్చుకుంటున్నా, నిరసనలు తెలుపుతున్నా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. బస్సులు నడవని కారణంగా గ్రామీణ ప్రజల అవస్థలు వర్ణనాతీతం.

జిల్లాలో 477 తెలుగు వెలుగు బస్సులు..

జిల్లావ్యాప్తంగా 13 ఆర్టీసీ డిపోలున్నాయి. 921 బస్సులున్నాయి. ఇందులో ఆర్టీసీ బస్సులు 690, హైర్ బస్సులు 231 ఉన్నాయి. వీటిలో ఆర్టీసీకి సంబంధించి 364 హైర్ బస్సులు, 113 తెలుగు వెలుగుబస్సులున్నాయి. జిల్లావ్యాప్తంగా గల బస్సులు ప్రతిరోజూ 368 రూట్లలో తిరుగుతున్నాయి. వీటిలో 200 రూట్లలో తెలుగువెలుగు బస్సులు తిరుగుతున్నాయి. అయితే గతంలో అవి 250 రూట్లలో తిరుగుతుండేవని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కలెక్షన్లు లేని కారణంగా సర్వీసులు నడపడం లేదని వారంటున్నారు.

కలెక్షన్ లేని గ్రామాలకు బస్సుల రద్దు..

జిల్లాలోని 63 మండలాల్లో సుమారు 3447 గ్రామాలున్నాయి. ఇందులో 630 గ్రామాలకు బస్సులు నడుస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మిగిలిన గ్రామాలకు కూడా ఒకప్పుడు బస్సులు నడిచేవి. అయితే కలెక్షన్ లేని కారణంగా వాటికి బస్సులు నిలిపివేశారు. గతంలో ప్రతి రూట్‌లోనూ ఆర్టీసీ బస్సులు నడుస్తుండేవి. అయితే ఆ తరువాత కలెక్షన్ లేదనే కారణంతో బస్సుల సంఖ్యను అధికారులు కుదిస్తూ వస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పటివరకూ 30 సర్వీసులు రద్దు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. దీన్నిబట్టి రానున్న రోజుల్లో మరిన్ని సర్వీసులు రద్దయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

ప్రైవేట్ వాహనాల జోరే కారణం..

జిల్లాలో ప్రైవేట్ వాహనాలు బాగా పెరిగిపోయాయి. వాటి జోరుతో ఆర్టీసీ కుదేలవుతోంది. సరిగ్గా ఆర్టీసీ బస్సు వచ్చే సమయంలోనే పదుల సంఖ్యలో ఆటోలు, జీపులు, మినీ వ్యాన్లు ఆయా రూట్లలోనే తిరుగుతున్నాయి. దీంతో బస్సులు ఖాళీగా వెళ్లాల్సి వస్తోంది. సమయానికి ఆర్టీసీ బస్సులు నడవకపోవడమూ ఇందుకు ఒక కారణమేనని చెప్పవచ్చు. ఫలితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. దీంతో ఆయా గ్రామాల్లో ఆర్టీసీ బస్సుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కాగా, అసలు ఇప్పటి వరకూ బస్సుల ముఖం చూడని గ్రామాలు వందల సంఖ్యలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ప్రైవేట్ వాహనాలను అరికట్టాల్సిన బాధ్యత పోలీసులు, ఆర్టీఏ, ఆర్టీసీ అధికారులపై ఉంది. ఆ దిశగా వారు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదనే విమర్శలు ఆశాఖ వర్గాల నుంచే వినిపిస్తున్నాయి.

ప్రజలకు తప్పని కష్టాలు..

గ్రామాలకు బస్సులు నడవని కారణంగా ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతిఏటా బస్సు సర్వీసులను కుదిస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బస్సులు నడపాలని గ్రామస్థులు అధికారులకు దరఖాస్తులు పెట్టుకుంటున్నా ప్రయోజనం ఉండడం లేదు. ప్రతినెలా సర్వీసుల సంఖ్య తగ్గిపోతూండడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. బస్సులు లేని కారణంగా ప్రైవేట్ వాహనాలైన ఆటోలు, జీపులు తదితర వాటిని ఆశ్రయిస్తున్నారు. అవి కూడా సమయానికి వెళ్లకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఎక్కువమందిని ఎక్కించుకుని వెళుతుండడంతో ప్రజల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. ఏ క్షణంలో ఏం జరుగుతుందోననే భయాందోళనల మధ్య ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వివిధ గ్రామాలకు బస్సులు నడపాలని వారు కోరుతున్నారు.

గతంలో ఉన్న సర్వీసు రద్దు చేశారు

- కిశోర్, పుల్లలరేవు, రాప్తాడు

అనంతపురం నుంచి బొమ్మేపర్తి, లింగనపల్లి గ్రామాల మీదుగా పుల్లలరేవుకు గతంలో బస్సు సౌకర్యం ఉండేది. అయితే కలెక్షన్లు లేవనే సాకుతో అధికారులు ఆ సర్వీసును రద్దు చేశారు. ఫలితంగా గ్రామంలోని ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి సర్వీసును పునరుద్ధరించాలి.

కలెక్షన్ ఉన్న చోట సర్వీసులు పెంచుతున్నాం

- చంద్రాయుడు, పీఓ



కలెక్షన్ లేని గ్రామాలకు బస్సు సర్వీసులు రద్దు చేస్తున్న విషయం వాస్తవమే. ఏటా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 30 సర్వీసులు రద్దు చేశాం. ఇదే క్రమంలో కదిరి, మడకశిర, తాడిపత్రి తదితర డిపోల పరిధిలో సర్వీసులను పెంచాం. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాల్లో కాకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే బస్సు సౌకర్యం కల్పిస్తాం.

ఆటోలే దిక్కు

- నాగేంద్ర, కల్లుమడి, శింగనమల



బస్సులు లేక చాలాఇబ్బంది పడుతున్నాం. ఎక్కడికైనా వెళ్లాంటే ఆటోలే దిక్కయ్యాయి. ఆటోల్లో ఎంత మందినంటే అంత మందిని ఎక్కించుకుంటున్నారు. దీనికితోడు ఆటోలు నిండేంత వరకూ కదలవు. దీంతో గంటల కొద్దీ ఎదురు చూడాల్సి వస్తోంది. అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్సులు తిప్పాలి.





కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఈఓ లక్ష్మీనారాయణ, తమవంతు కోసం వేచి ఉన్న ఉపాధ్యాయులు

ప్రశాంతంగా ఎస్‌జీటీ, పీఈటీల కౌన్సెలింగ్

అనంతపురం అర్బన్: ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ ముగింపు దశకు చేరింది. ఇతర సబ్జెక్టులకు సంబంధించిన టీచర్ల బదిలీలు పూర్తయ్యాయి. ఇక ఎస్‌జీటీల కౌన్సెలింగ్ మాత్రమే మిగిలి ఉంది. సోమవారం 2400 సీరియల్ నెంబర్ వరకు ఎస్‌జీ టీచర్లకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. మంగళవారం 3300 వరకు కౌన్సెలింగ్ నిర్వహించి ప్లేస్‌మెంట్లు కేటాయించనున్నారు. మిగిలిన ఎస్‌జీటీలందరికీ బుధవారం బదిలీలు చేపట్టనున్నట్లు డీఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. కాగా, సోమవారం పెండింగ్‌లో ఉన్న పీఈటీల బదిలీల కౌన్సెలింగ్ పూర్తయింది. ఎస్‌జీటీ ఉర్దూ టీచర్ల బదిలీలు కూడా ముగిశాయి. ఎల్‌పీ గవర్నమెంట్ హిందీ టీచర్ల కౌన్సెలింగ్‌లో కొంత వివాదం తలెత్తింది. కళ్యాణదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ టీచర్ విజయలక్ష్మి ఎన్‌సీసీ కింద దరఖాస్తు చేసుకున్నారు. నిబంధనల మేరకు ఎన్‌సీసీ ఉన్న పాఠశాలలకే బదిలీపై వెళ్లాల్సి ఉంది. అయితే ఆమె ఇందుకు నిరాకరించారు. ఎన్‌సీసీ పాఠశాలలు లేకపోయినప్పుడు ఇతర పాఠశాలలైనా కేటాయించాల్సిందేనని పట్టుబట్టారు. అధికారులు నచ్చజెప్పినా ఆమె వినిపించుకోలేదు. చివరికి పంచాయితీ చేసి మిగిలిన ఉపాధ్యాయులను ఒప్పించి ఆమెను పామిడి పాఠశాలకు పంపించేలా ఒప్పందం కుదిర్చారు. దీంతో సమస్య సద్దుమణిగి రాత్రి 8 గంటల సమయంలో కౌన్సెలింగ్ నిర్వహించి ఎల్‌పీ గవర్నమెంట్ హిందీ టీచర్లకు పోస్టింగ్‌లు కేటాయించారు. ముగింపు దశకు చేరడంతో ఉపాధ్యాయుల సందడి తగ్గింది. అయితే మహిళా టీచర్లు చంటిబిడ్డలతో హాజరై కౌన్సెలింగ్ కోసం ఉత్కంఠగా ఎదురుచూశారు. అనుకున్న ప్లేస్‌లు లేకపోవడంతో ఎస్‌జీ టీచర్లకు చుక్కలు కనిపించాయి. అననుకూలమైన పాఠశాలలు లభించడంతో చాలామంది ఎస్‌జీటీలు ఆవేదన, అసంతృప్తితో వెనుదిరిగి వెళ్లారు. మొత్తమ్మీద బదిలీల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతూ ముగింపు దశకు చేరుకుంటూండడంతో అధికారవర్గాలు ఊపిరి పీల్చుకుంటున్నాయి.







ఉపాధ్యాయులు కౌన్సెలింగ్ గోలలో పడిపోవడంతో చిన్నారుల బాధలు పట్టించుకునేవారే కరువయ్యారు.. కుర్చీల నడుమ నక్కి ఉన్నా... బోరున ఏడుస్తున్నా... వారి ధ్యాసే వేరు.. మరోవైపు అమ్మ కౌన్సెలింగ్‌కు పోవడంతో ఊయలలో ఓదారుస్తున్న దృశ్యాలివీ...

టీచర్ల రిలీవ్‌పై కిరికిరి

ఆన్‌లైన్‌లో జనరేట్ కాని ఆర్డర్ కాపీలు

అనంతపురం అర్బన్: ఉపాధ్యాయుల బదిలీలు ముగింపు దశకు చేరుకోవడంతో ఇప్పుడు అందరి దృష్టి రిలీవింగ్‌పై పడింది. బదిలీ అయిన ఉపాధ్యాయులు ఉత్తర్వుల కోసం ఆదివారం నుంచి ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర అధికారులు ప్రొసీడింగ్స్‌లో సోమవారం ఆర్డర్లు ఆన్‌లైన్‌లో తీసుకుని మంగళవారం కొత్త పాఠశాలల్లో జాయిన్ కావాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆర్డర్ కాపీలు ఆన్‌లైన్‌లో జనరేట్ కాలేదు. ఇంకా జిల్లా విద్యాశాఖ బదిలీ అయిన టీచర్ల జాబితాను పరిశీలించి కన్ఫర్మ్ చేసే పనిలోనే నిమగ్నమయ్యారు. సోమవారం రాత్రి 10 గంటల వరకూ బదిలీ అయిన టీచర్లు ఆర్డర్ కాపీల కోసం నెట్‌సెంటర్ల వద్ద కాపుకాస్తూ కూర్చున్నారు. అయినా ఫలితం లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. దీనిపై చివరికి డీఈఓ లక్ష్మీనారాయణ స్పష్టత ఇచ్చారు. బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లు, పండిట్లు, పీఎస్ హెచ్‌ఎంల ఆర్డర్లు తెల్లారేలోగా కన్ఫర్మ్ చేస్తామని, మంగళవారం మధ్యాహ్నానికి ఆన్‌లైన్‌లో వాటిని పొందవచ్చునని తెలిపారు. సాయంత్రం రిలీవ్ అయి బుధవారం కొత్త పాఠశాలల్లో జాయిన్ కావాలన్నారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆర్డర్లు జనరేట్ అయ్యాయి. అయితే వారిని బుధవారం సాయంత్రం డిప్యూటీ డీఈఓలు రిలీవ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. అప్పటివరకూ ఆయా పాఠశాలల్లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఆయా ప్రధానోపాధ్యాయులు రిలీవ్ చేసి పంపాలన్నారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ 2వ తేదీ వరకూ కొనసాగుతుందన్నారు. ఆ తరువాత వారి బదిలీ ఆర్డర్లు పరిశీలించి జనరేట్ చేయనున్నామన్నారు. ఈనెల 3, లేదా 4న వారు పాత పాఠశాలల్లో రిలీవ్ అయి కొత్త పాఠశాలల్లో జాయిన్ కావాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ కూడా రిలీవ్ విషయంలో జీవో 32లోని 20 ఉత్తర్వుల ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ఎస్‌జీటీలతో పాటు ఇతర సబ్జెక్టు టీచర్లు సబ్‌స్టిట్యూట్ ఉన్నప్పుడే రిలీవ్ చేసి పంపాల్సి ఉంటుందన్నారు. ఒక టీచర్ ఉంటే సబ్‌స్టిట్యూట్ వచ్చిన తరువాత రిలీవ్ కావాల్సి ఉంటుందన్నారు. ఇద్దరుంటే ఒకరిని... ముగ్గురు లేదా నలుగురుంటే ఇద్దరినీ, 5 లేదా 6 మంది ఉంటే ముగ్గురిని రిలీవ్ చేసి పంపవచ్చునన్నారు. ఇక్కడ కూడా సీనియర్ టీచర్లను రిలీవ్ చేసి జూనియర్లను యధాతథంగా సబ్‌స్టిట్యూట్ వచ్చే వరకూ అక్కడే ఉంచాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలని డీఈఓ లక్ష్మీనారాయణ సూచించారు. ఇలా రిలీవింగ్ ఆర్డర్లపై కిరికిరి కొనసాగుతోంది.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించండి

అనంతపురం టౌన్: జిల్లాలోని క్రైస్తవ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు కోటమలిగే ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్(ఐసీసీ) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తిస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు పార్లమెంటులో బిల్లు ఆమోదించేలా కృషిచేయాలన్నారు. చర్చిల నిర్మాణం కోసం విడుదల చేసిన నిధుల్లో తిరిగి 10 శాతం మొత్తం కట్టించుకునే విధానాన్ని రద్దు చేయాలన్నారు. జిల్లా మైనార్టీ కార్యాలయంలో క్రిస్టియన్ల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని, సిబ్బందిగా కూడా క్రిస్టియన్లను నియమించాలన్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను 123 నుంచి 15 యూనిట్లకు తగ్గించారని, వాటిని 150 యూనిట్లకు పెంచాలన్నారు. అలాగే రాష్ట్రంలోని మైనార్టీలకు 5శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. పాస్టర్లకు ఇళ్లస్థలాలు కేటాయించేలా జిల్లా యంత్రాంగం కృషిచేయాలన్నారు. చర్చిల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని, రాబోయే బడ్జెట్‌లోనూ క్రైస్తవ మైనార్టీలకు నిధులు పెంచాలని కోరారు. చర్చిలు, క్రైస్తవ పాఠశాలలపై దాడులు జరగకుండా రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఐసీసీ రాష్ట్ర కార్యదర్శి రాజన్, విజయకుమారి, రాయలసీమ కన్వీనర్ మోజస్, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


గుమ్మఘట్ట : గ్రామాల్లో ఓటర్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నమోదును వేగవంతం చేయాలని తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ గురుప్రసాద్ బీఎల్వోలను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించారు. బీఎల్వోలు గ్రామాల్లో ఆశించిన స్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు కార్యక్రమాలు చేపట్టడం లేదని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదుపై కుటుంబ సభ్యులను ఆరా తీసి నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పద్మనాభరావు, వీఆర్వోలు చంద్రశేఖర్, మంజునాథ, అనుమేష్, రుద్రముని, బీఎల్వోలు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు మంగళవారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : **మధు :** ఫిదా
కేబీ ప్యాలెస్ : గౌతమ్‌నందా
ఎస్‌వీ సినిమాక్స్ : మాయామాల్
ఉద్దేహాళ్ : **తాజ్** : ఏజెంట్ భైరవ
కణేకల్లు – **శ్రీ చిక్కణ్ణేశ్వర** : గౌతమ్‌నందా

'రియల్‌ఎస్టేట్ వ్యాపారులుగా మారిన ఉపాధ్యాయులు'



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న బాధితుడు

రాయదుర్గంటౌన్ : ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారి మోసాలకు పాల్పడుతున్నారని పట్టణానికి చెందిన భాగ్య ఆమె భర్త చెన్నవీర పేర్కొన్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ సమస్యను పరిష్కరించాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణకు వినతిపత్రాన్ని సమర్పించారు. కణేకల్లు రోడ్డులో హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని చిందనూరు ఫంక్షన్ హాలు పక్కన ఉన్న స్థలాన్ని నాగరాజు, నాగభూషణం, శ్రీనివాసులు, భువనేశ్వర్ అనే నలుగురు ఉపాధ్యాయుల నుంచి కొనుగోలు చేసేందుకు రూ.8.50 లక్షలు అడ్వాన్స్ చెల్లించి అగ్రిమెంట్ చేయించుకున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసేందుకు సిద్ధమైన స్థలం రస్తా విషయంలో వివాదాస్పదంగా ఉందని తేలడంతో అగ్రిమెంట్ గడువులోపే తమకు స్థలం వద్దని యజమానులకు తెలిపామన్నారు. తాము చెల్లించిన అడ్వాన్స్ ఇవ్వమని కోరగా ఆ స్థలాన్ని ఇతరులకు విక్రయించిన అనంతరం సొమ్ము చెల్లిస్తామని ఉపాధ్యాయులు చెప్పారన్నారు. ఐదేళ్లయినప్పటికీ స్థలాన్ని ఎవరూ కొనుగోలు చేయలేదని తెలిపారు. స్పందించి స్థల యజమానుల నుంచి తమకు రావాల్సిన అడ్వాన్స్ సొమ్మును ఇప్పించి న్యాయం చేయాలని వారు కోరారు.

ఆసుపత్రిలో ఈసీజీ కొనుగోలుకు తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో ఈసీజీ కొనుగోలుకు కమిటీ సభ్యులు తీర్మానించారు. ప్రభుత్వాస్పత్రిలో సోమవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రూ.34 వేలతో మందుల కొనుగోలు, రూ. 6,500 రవాణా చార్జీలు, రూ.3 వేలు దోబీలకు చెల్లించినట్లు తెలిపారు. ముఖ్యంగా వాటర్ హీటర్, కొత్త భవనాలకు అవసరమైన ఫర్నీచర్ కొనుగోలుకు తీర్మానించారు. ప్రభుత్వాస్పత్రికు ఇద్దరు వైద్యులను నియమిస్తూ వైద్యవిధాన పరిషత్ నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా మాటూరుకు చెందిన విజయ్‌కుమార్‌ను, కడప జిల్లా సింహాద్రిపురానికి చెందిన గైనకాలజిస్ట్ మాధవిలను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జయంతి సురేష్, వైద్యులు సత్యనారాయణ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

రాయదుర్గంటౌన్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జేవీవీ నాయకుడు నాదే అలీ పేర్కొన్నారు. పట్టణంలోని దుగ్గిలమ్మ ఆలయ సమీపంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, సాహిల్, వినయరాజ్, నవీన్‌కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని కోరారు.



మొక్కలు నాటుతున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

పారదర్శకంగా రుణాలు అందించండి : చైర్‌పర్సన్



ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్

రాయదుర్గంటౌన్ : సబ్సిడీ రుణాల మంజూరులో పారదర్శకత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి మెప్మా అధికారి నారాయణ రెడ్డిని ఆదేశించారు. ఆమె చాంబర్‌లో సోమవారం మెప్మా అధికారితో పొదుపు సంఘాల రుణాలు, వాటి మంజూరు, సబ్సిడీ రుణాలు తదితర అంశాలపై చర్చించారు. పురపాలక సంఘానికి మంజూరైన యూనిట్లు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితా, వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పొదుపు సంఘాలకు అర్హతను బట్టి ప్రాధాన్యతనిస్తూ రుణాల మంజూరుకు కృషి చేయాలన్నారు. వార్డు సభ్యులు ప్రతిపాదించిన వారికి రుణాల మంజూరులో ప్రాముఖ్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడండి : పురపాలక సంఘం పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి డీఈ సురేష్‌ను ఆదేశించారు. పురపాలక సంఘం కార్యాలయంలోని ఆమె చాంబర్‌లో సోమవారం ఇంజనీరింగ్ అధికారులతో ఆమె సమీక్షించారు. పట్టణానికి తాగునీరు అందించే కణేకల్లు ఎస్‌ఎస్ ట్యాంకులో నీటి మట్టం తగ్గిపోతున్న తరుణంలో సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా హెచ్చెల్సీ నీటి విడుదల ఆలస్యమైతే, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించాలన్నారు. అవకాశం ఉన్న చోట బోర్లు వేయించాలని సూచించారు. కరువు నిధి కింద రూ.10 లక్షలు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వీటిలో నీటి రవాణాకు రూ.2 లక్షలు వెచ్చించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎస్‌ఎస్ ట్యాంకులో నిల్వ ఉన్న నీటితో రోజు విడిచి రోజు 25 రోజులు మాత్రం నీటి సరఫరా చేసే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ బాలమల్లేష్, కౌన్సిలర్లు వై వెంకటేశులు, సుమలత, పరశురామ్, గోనబావి సర్మస్, అబ్దుల్ రెహమాన్, మాజీ వైస్ ఛైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా, టీడీపీ నాయకులు సిమెంటు శీన పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



డీ హీరేహాళ్‌లో ర్యాలీ చేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

రాయదుర్గంరూరల్ : ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్‌వైజర్ రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఆవులదట్ల పీహెచ్‌సీ పరిధిలో గ్రామంలో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు1వ తేదీ నుంచి ఈ వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీ హీరేహాళ్‌లో : మండల కేంద్రంలో మీజిల్స్ రుబెల్లాపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోధకులు కే లక్ష్మీనారాయణ, వైద్యులు రామాంజనేయులు, ఇతర ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవ వృత్తం ఏర్పడి నినాదాలు చేశారు.

బొమ్మనహాళ్‌లో : ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీని విజయవంతం చేయాలని బొమ్మనహాళ్, శ్రీధరఘట్టలో ర్యాలీలు నిర్వహించారు. వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి సోమవారం ర్యాలీలు చేపట్టారు. అనంతరం పీహెచ్‌సీ కేంద్రాలలో డాక్టర్ గౌతమి, డాక్టర్ ఈరణ్ణ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. మంగళవారం నుంచి ముందుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ప్రదీప్ కుమార్, పీహెచ్‌ఎన్ షకీలాబేగమ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం : సీపీఐ

రాయదుర్గంరూరల్ : ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాలు తప్పవని సీపీఐ కార్యవర్గ సభ్యులు కాటమయ్య హెచ్చరించారు. సోమవారం ఇంటింటికీ సీపీఐ ముగింపు కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో వినాయక సర్కిల్ నుంచి పాత బస్టాండు, ఆస్పత్రి, లక్ష్మీబజార్‌ల మీదుగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహం, తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దుర్గప్ప, ఫకృద్దీన్, నరసింహులు, గురుస్వామి, పాల్గొన్నారు.

కణేకల్లులో : మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పర్యటించామని అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు మండల కార్యదర్శి గౌస్‌పీర్, వన్నూరప్ప తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సర్మస్ వలీ, నబీసాబ్, ఫకృద్దీన్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరించండి

రాయదుర్గంరూరల్ : ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేకాధికారి మద్దిలేటి, కమిషనర్ మోతీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి 20 దరఖాస్తులు వచ్చాయన్నారు. రేషన్‌కార్డుకు ఐదు, ఎన్‌ఎఫ్‌బీఎస్‌కు మూడు, ఇళ్ల పట్టాల కోసం ఒకటి, పొజిషన్ సర్టిఫికెట్ కోసం మూడు, వితంతువు, వృద్ధాప్య పింఛన్ కోసం ఏడు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ వన్నూరప్ప, ఏపీవో నల్లప్ప, ఏపీఎం అప్పస్వామినాయుడు, విద్యుత్ శాఖాధికారులు, జేఈలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

డీ హీరేహాళ్‌లో : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి 56 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ ఖతిజున్ కుప్రా తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడీకి 41, రేషన్ కార్డులకు 1, రస్తా పరిష్కారం 1, పులకుర్తిలో బోరు అక్రమంగా వేశారని 1, ఇంటి పట్టాలకు 2, భూ సమస్యలపై 10 అర్జీలు వచ్చాయన్నారు.

గుమ్మఘట్టలో : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన ప్రజల నుంచి 12 ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్ తెలిపారు. ఇంటి పట్టాల కోసం 11, బీటీపీలో ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని ఒక ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మునెయ్య, ప్రత్యేకాధికారి సరోజమ్మ, హౌసింగ్ ఏఈ గోవర్ధన్‌రెడ్డి, ఏపీవో వెంకటేశ్వరనాయక్, ఎంఈవో దేవవరం పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి : మండలంలోని తాళ్లకెర గ్రామంలో ప్రధాన రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సర్పంచ్ ఈరమ్మ, గ్రామ పెద్దలు సోమవారం మీ కోసంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. రాయదుర్గం పట్టణం నుంచి బీటీపీ మీదుగా కర్ణాటకకు వెళ్లే ప్రధాన రహదారి తాళ్లకెర గ్రామ నడిబొడ్డున ఉండటంతో రోడ్డు విస్తరణ లేక ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

ఇంటి పన్ను విధించడంలో నిర్లక్ష్యం తగదు

రాయదుర్గంటౌన్ : ఇంటి పన్ను విధించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ముత్రాసి కాలనీ మహిళలు వాపోయారు. కాలనీలో ఇందిరమ్మ గృహాలు నిర్మించుకున్న తమకు ఇంటి పన్ను విధించాలని అధికారులకు కోరగా తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ ఉన్నతాధికారులకు విన్నవించేందుకు పురపాలక సంఘం కార్యాలయానికి సోమవారం వచ్చామన్నారు. ప్రధానంగా హౌసింగ్ పథకం కింద ఇళ్లు పూర్తి చేసుకున్నట్లు ఆ శాఖ అధికారులు ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉందన్నారు. ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు ముడుపులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నట్లు యల్లక్క, చెన్నమల్లక్క, గౌరమ్మ, నాగవేణి, లక్ష్మక్క వాపోయారు. గృహాలు నిర్మించుకున్న ప్రాంతంలో కేవలం ఒక పబ్లిక్ కొళాయి మాత్రమే ఉన్నట్లు తెలిపారు. ఆ నీళ్లు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రైతుల ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు

కణేకల్లు : మండల కేంద్రంలో వందలాది మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందడం లేదని, తగిన చర్యలు తీసుకోవాలని రైతులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. మండల రైతు సంఘం అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సీపీఎం డివిజన్ కార్యదర్శి నాగరాజు, మండల కన్వీనర్ కోరి నాగరాజు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గంట పాటు బైఠాయించి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులు స్పందించి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్మును వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

డీ హీరేహాళ్‌లో : ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదని పులకుర్తి, మల్లికేతి పొలాల రైతులు వంద మంది సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రైతులు ముందుగా తహసల్దార్ మెయిన్ గేట్‌కు తాళం వేసి ఎవరూ లోనికి రాకుండా అడ్డుకున్నారు. రెండు గంటల పాటు తహసీల్దార్ నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఖతిజున్ కుప్రా రైతులతో మాట్లాడి సర్దిచెప్పడంతో వారు అర్జీలు ఇచ్చి వెనుతిరిగారు.

మంచి ప్రభుత్వ ఎన్నికలో యువత కీలకపాత్ర పోషించాలి

- 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్ లాల్




కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్, హాజరైన విద్యార్థినులు

అనంతపురం కలెక్టరేట్: మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో యువత కీలక ప్రాత పోషించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్ లాల్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ వెలకట్టలేనిదన్నారు. విలువైన ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వినియోగించుకోవడంతోపాటు ఇతరుల్లోనూ ఆ మేరకు యువత చైతన్యం నింపాల్సిన అవసరముందన్నారు. రాబోయే ఎన్నికల్లో యువత ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహనకార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కలెక్టర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ..జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాలు నిండినవారితో ఓటు నమోదు కార్యక్రమం చేపట్టామన్నారు. అర్హులైన వారంతా తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు విద్యార్థులతో భన్వర్‌లాల్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థి సాయి కృష్ణ మాట్లాడుతూ..ఇంటి నుంచే స్మార్ట్‌ఫోన్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నాడు. దీని మూలంగా సమయం వృథాకాదని అభిప్రాయపడ్డాడు. ఇందుకు ఆయన సమాధానం ఇస్తూ.. గతంలో బ్యాలెట్ పేపర్లు, బాక్సులు ఉండేవని, వాటి స్థానంలో ప్రస్తుతం ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగించుకోలా చేశామన్నారు. భవిష్యత్తులో స్మార్ట్‌ఫోన్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం వస్తుందన్నారు. ఐదేళ్లపాటు పాలించే ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో గంట,రెండు గంటలు క్యూలో నిలబడి ఓటు వేయడంలో తప్పేమిటన్నారు. విద్యార్థిని సంధ్య మాట్లాడుతూ... ఓటు నమోదు ఎలా చేసుకోవాలని కోరగా.. కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఫారం -6 పూరించి తహసీల్దార్ లేదా బూత్‌స్థాయి అధికారికి అందజేయాలని సూచించారు. అలాగే ఆన్‌లైన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. మరో విద్యార్థి పార్థసారథి నాయక్ మాట్లాడుతూ.. ఓటు వేసే సమయంలో నోటాను ఉపయోగించుకుంటే ఎలా ఉంటుందని ప్రశ్నించగా.. భన్వర్‌లాల్ సమాధానమిస్తూ.. పోటీలో ఉన్న అభ్యర్థులెవరూ నచ్చకపోతే నోటాను ఉపయోగించుకోవచ్చునన్నారు. ఈ విధానం 2014 నుంచి అమల్లోకి తెచ్చామన్నారు. అనంతరం ముఖుముఖిలో పాల్గొన్న పలువురు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జేసీ రమామణి, ఆర్‌డీఓ మలోలా, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్బయ్య, డీటీ భాస్కర్‌నారాయణ పాల్గొన్నారు.



ఈశ్వరయ్యను సన్మానిస్తున్న దృశ్యం

అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు

- జిల్లా సబ్‌జైళ్ల అధికారి సుదర్శన్

బుక్కరాయసముద్రం: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా సబ్‌జైళ్ల అధికారి సుదర్శన్ పేర్కొన్నారు. అనంతపురం ఓపెన్‌ఎయిర్ జైలులో సోమవారం సూపరింటెండెంట్ ఈశ్వరయ్య పదవీరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ఓపెన్‌ఎయిర్ జైలులో డిప్యూటీ సూపరింటెండెంట్, జైలు సూపరింటెండెంట్‌గా ఈశ్వరయ్య అనేక సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ నాగేశ్వర్‌రెడ్డి, ఓపెన్‌ఎయిర్ జైలు జైలర్ హుస్సేన్‌రెడ్డి, జిల్లా జైలు జైలర్స్ వెంకట్రాముడు, సాంబశివరావు పాల్గొన్నారు.

ఓపెన్‌ఎయిర్ జైలు సూపరింటెండెంట్‌గా గోవిందరాజులు

బుక్కరాయసముద్రం: అనంతపురం ఓపెన్ ఎయిర్ జైలు నూతన సూపరింటెండెంట్‌గా గోవిందరాజులును రాష్ట్ర జైళ్ల శాఖ నియమించింది. ఇక్కడ పనిచేస్తున్న సూపరింటెండెంట్ ఈశ్వరయ్య సోమవారం పదవీరమణ చేశారు. దీంతో విజయవాడలోని రాష్ట్ర జైళ్ల శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న గోవిందరాజులుకు పోస్టింగ్ ఇచ్చారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నట్లు జైళ్ల శాఖ అధికారులు తెలిపారు.

కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యురాలిగా కాంచనగంగ



కాంచనగంగ

కళ్యాణదుర్గం: పట్టణానికి చెందిన కాంచనగంగను సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా నియమించారు. ఈ సందర్భంగా ఆమెకు పట్టణ, తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. కాగా, పోలీస్ శాఖలో పనిచేస్తున్న డీఎన్ మూర్తి తన ఉద్యోగాన్ని ఫణంగా పెట్టి వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలని పోరాటం చేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకుంది. ఆయన భార్య కాంచన గంగ మాత్రం తన సామాజిక వర్గానికి చెందిన పలు సమస్యల పరిష్కారం కోసం శ్రమించారు.

తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొంటూనే వాల్మీకుల చైతన్యసభలు నిర్వహించారు. తన సేవలను గుర్తించిన అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యురాలిగా నియమించేందుకు సహకరించారని ఆమె ఆంధ్రజ్యోతికి తెలిపారు. తనను కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యురాలిగా నియమించడానికి సహకరించిన బీజేపీ, టీడీపీ ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

పదవీ విరమణ వార్తల్లో నిజం లేదు : టీఎన్‌యూఎస్

కొత్తచెరువు: పదవీ విరమణ వయస్సు 50 సంవత్సరాలకే కుదిస్తున్నారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తెలుగునాడు ఉపాధ్యాయసంఘం(టీఎన్‌యూఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేంద్రప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1999లో సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు ఉద్యోగులకు 24 శాతం పీఆర్‌సీ ఇచ్చారన్నారు. ఆ తరువాత వైఎస్సార్ హయాంలో 16 శాతమే ఇచ్చారని గుర్తుచేశారు. 2004లో మరో 6 శాతం తగ్గిస్తూ పీఆర్‌సీ ఇచ్చారన్నారు. అప్పట్లో ఎన్జీఓ సంఘం అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి ఎందుకు పోరాడలేదో ఆయనకే తెలియాలన్నారు. రాష్ట్ర విభజన జరిగి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. అలాగే సీపీఎస్ విధానం రద్దు, పాత పింఛన్ విధానం పునరుద్ధరణ ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. ఇప్పటికైనా ఉద్యోగుల పదవీవిరమణపై ఆరోపణలు మానుకోవాలన్నారు. 58 ఏళ్ల పదవీవిరమణ వయస్సును సీఎం 60 ఏళ్లకు పెంచారని గుర్తుచేశారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: శమంతకమణి
గౌరి	: ఫీదా
గాయత్రి	: దండుపాళ్యం-2
గౌతమి	: వాసుకి
త్రివేణి	: ముబారకన్ (హిందీ)
తరంగిణి	: మాయామాల్
తేజస్వీణి	: నిన్ను కోరి
శాంతి	: వార్ ఫర్ దీ ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ (ఇంగ్లీషు)
సుధ	: గౌతమ్‌నంద
స్వప్న	: ఫారెన్ గర్ల్
శ్రీవెంకటేశ్వర	: గౌతమ్‌నంద
నీలిమా	: బాహుబలి-2

తుంగభద్ర జలాశయ సమాచారం

31-7-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1611.55	1612.80
సామర్థ్యం (టీఎంసీలు)	38.301	40.892
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	8,372	7,767
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	811	7,541



ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈగా ఎన్‌హెచ్ ఈఈ శ్రీనాథ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు



అనంతపురం జిల్లాపరిషత్తు: రహదారులు, భవనాల శాఖ ఇన్‌చార్జి ఎస్ఈగా జాతీయ రహదారుల(ఎన్‌హెచ్) ఈఈ శ్రీనాథ్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈగా విధులు నిర్వర్తిస్తున్న వైఆర్ సుబ్రహ్మణ్యం పదవీవిరమణ పొందారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్ ఈఈగా పని చేస్తున్న శ్రీనాథ్‌కు ఇన్‌చార్జి ఎస్‌ఈగా బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ ఉత్తర్వులు జారీ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

\- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'

\- క్రిష్ చెంగప్ప.

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.

నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!


నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

పదవినోదం


ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

\- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

బాలికల విద్యపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

మంత్రి పరిటాల సునీత



హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పరిటాల సునీత, అనంతరం ల్యాప్‌ట్యాప్‌లు అందజేస్తున్న దృశ్యం

రామగిరి: బాలికల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. రామగిరి మోడల్‌స్కూల్‌లో రూ.1.28 కోట్లతో నిర్మించిన హాస్టల్‌భవనాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలూ కల్పిస్తోందని, బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రామగిరిలో రూ. కోటి నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మిస్తున్నామన్నారు. అలాగే రూ.22 కోట్లతో నసనకోట వద్ద బీసీ బాలికల గురుకుల పాఠశాలను నిర్మిస్తున్నామన్నారు. మోడల్‌స్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న భవనాలు, ప్రహరీగోడ నిర్మాణానికి రూ.73 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం రూ.4 కోట్లతో యూత్‌ట్రైనింగ్ సెంటర్ నిర్మిస్తున్నామన్నారు. విద్యకోసం ఇక్కడి పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున మోడల్‌స్కూల్ హాస్టల్ ఏర్పాటు చేయించామన్నారు. 5 కి.మీ పైగా దూరం నుంచి వచ్చే 100 మంది విద్యార్థినులకు (9 నుంచి ఇంటర్మీడియట్ వరకు) వసతి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లను మంత్రి పంపిణీ చేశారు. హాస్టల్‌కు వచ్చిన మంచాలు, పరుపులు, వంటపాత్రలు తదితర సామగ్రిని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామ్మూర్తినాయుడు, రంగయ్య, ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, కన్వీనర్ సుబ్బరాయుడు, సర్పంచ్ శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు పరంధామయాదవ్, తహసీల్దార్ ఆదినారాయణ, ప్రిన్సిపాల్ శివయ్య, ట్రాన్స్‌కో ఏఈ నాగరాజు, సర్పంచ్‌లు ఎంసీపల్లి ముత్యాలు, పోలేపల్లి ముత్యాలమ్మ, కుంటిమద్ది ఇటిక నల్లప్ప, మండల ప్రధానకార్యదర్శి పేపర్ శ్రీనివాసులు, గుర్రం శీనా, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అదును వెళ్లిపోయింది..!

- ముగిసిన వేరుశనగ విత్తు గడువు
- ప్రత్యామ్నాయ పంటల సాగే శరణ్యం

అనంతపురం కలెక్టరేట్: ఖరీఫ్‌లో వేరుశనగ సాగుకు సోమవారంతో అదును గడువు ముగిసింది. జూన్ 15 నుంచి మొదలైన అదును సోమవారంతో వెళ్లిపోయింది. సోమవారం ఆఖరు రోజు కూడా వరుణుడు నిరాశే మిగిల్చాడు. జిల్లాలో ప్రతి ఏడాది 6 లక్షల హెక్టార్లకుపైగా వేరుశనగ సాగవుతూండేది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్‌లో పంటల సాగు ముందుకు సాగలేదు. గత ఏడాది ఇదే సమయానికి 6 లక్షల హెక్టార్లలో వేరుశనగ సాగైంది. ఈ ఏడాది ఇప్పటివరకు 1.30 లక్షల హెక్టార్లకే పరిమితమైంది. మరో 25వేల హెక్టార్లలో కంది, ఆముదం, మొక్కజొన్న,జొన్న సజ్జ తదితర పంటలు సాగుచేశారు. కాగా, ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభంలో వేసిన 50వేల హెక్టార్లలో వేరుశనగ పంట ఎండు దశకు చేరుకుంది. పూతదశలో వేరుశనగ పంటకు తడి అవసరం. అయితే పూత దశలో పంటకు తడి లేకపోవడంతో ఎండు దశకు చేరుకుంటోంది. మరోవైపు వర్షం కురవకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టులో వర్షం కురిసినా ప్రత్యామ్నాయ పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఇదేక్రమంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. కాగా, ప్రత్యామ్నాయ విత్తనాల కోసం వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఆ మేరకు పాలకులు స్పందించి సత్వరమే సబ్సిడీ ఖరారు చేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేదంటే ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి తలెత్తుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

లోటు వర్షంతో అన్నదాతల ఆందోళన...

ఈ ఏడాది ఖరీఫ్‌లో ఏడు మండలాల్లో మినహా.. మిగతా ప్రాంతాల్లో లోటు వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో అరకొరగా వర్షం కురిసింది. క్షేత్రస్థాయిలో లోటు వర్షపాతం నమోదైన ప్రాంతాల్లో దుక్కులు కూడా దున్నుకోలేని పరిస్థితి నెలకొంది. ఈఏడాది లోటు వర్షపాతం నమోదు కావడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్‌కు ముందస్తుగా మే నెలలో జిల్లాలో సరాసరి 33.0 మిమీ వర్షపాతం నమోదైంది. జూన్ సాధారణ వర్షపాతం 63.9 మి.మీలు కాగా గత ఏడాది 94.5 మి.మీలు కురిసింది. జూలై సాధారణ వర్షపాతం 67.4 మిమీలు కాగా 102.8 మి.మీల వర్షం పడింది. ఈ ఏడాది జూన్‌లో 59.2 మిమీల వర్షపాతం నమోదైంది. ఈ నెలలో కేవలం తుంపర, చిరుజల్లులకే పరిమితమైంది. ఇప్పటివరకు 24.4 మి.మీలు మాత్రమే నమోదైంది. ఈ క్రమంలో ఆగస్టులోనైనా వరుణుడు కరిణిస్తే ప్రత్యామ్నాయ పంటలైనా సాగు చేసుకునే అవకాశం కలుగుతుంది. లేదంటే ఈసారి మిగిలిన విస్తీర్ణంలో కూడా క్రాప్ హాలిడే ప్రకటించాల్సిందేననే ఆందోళనలో రైతాంగం కొట్టుమిట్టాడుతోంది.

రైతుల కోసం వరుణ హోమం

అనంతపురం కలెక్టరేట్: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల కోసం ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరుణహోమం నిర్వహించారు. స్థానిక మారుతీనగర్ రెండవ క్రాస్‌లోని కోదండరామాలయంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు వేద పండితులతో సహస్ర ఘట్టాభిషేకం, వరుణ హోమం చేపట్టారు. జేడీఏ శ్రీరామమూర్తి, ఏడీఏ పీపీ విద్యావతి, ఏఓ వాసుప్రకాష్ ముఖ్యఅతిథులుగా హాజరై వరుణ హోమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు వెంకటేశ్, సురేష్‌కుమార్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంతోపాటు పలువురు డీలర్లు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

బీటీ ప్రాజెక్టును సందర్శించిన త్రిసభ్య కమిటీ


బీటీ ప్రాజెక్టు వద్ద వివరాలు తెలుసుకుంటున్న ఇంజనీరింగ్ బృందం

గుమ్మఘట్ట: భైరవాని తిప్ప ప్రాజెక్టు(బీటీపీ)ను సోమవారం మధ్యాహ్నం త్రిసభ్య (ఇంజనీరింగ్) కమిటీ సభ్యులు రిటైర్ట్ సీఈ రౌతు సత్యనారాయణ, రిటైర్ట్ చీఫ్ ఇంజనీర్ ఎన్‌కే రెహమాన్, సీఈ జలంధర్ సందర్శించారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కళ్యాణదుర్గం మీదుగా పాపంపల్లి, కుందుర్పి సబ్ బ్రాంచ్ కెనాల్ పరిశీలించి.. బ్రహ్మసముద్రం మీదుగా బీటీ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా బీటీ ప్రాజెక్టు స్థితిగతులు, ఆయకట్టు తదితర అంశాలపై స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించారు. బీటీ ప్రాజెక్టుకు ఏడాదిలోగా హంద్రీనీవా జలాలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చి రూ.450 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి ఆర్థిక శాఖ నుంచి నిధుల వ్యయంపై సాంకేతికలోపాలు తలెత్తడంతో సమగ్ర నివేదిక కోసం ముఖ్యమంత్రి త్రిసభ్య కమిటీ (ఇంజనీరింగ్ బృందం)ని ఆదేశించి వీలైనంత త్వరలో నివేదిక ఇవ్వాలని కోరారు. ఇందులో భాగంగానే త్రిసభ్య కమిటీ బృందం బీటీ ప్రాజెక్టును సందర్శించినట్లు తెలిసింది. వీరి నివేదిక అందగానే ఆగస్టు 15లోగా టెండర్లు పిలిచి ముఖ్యమంత్రిచే పనులు ప్రారంభించనున్నారు. రెండు దశాబ్దాలుగా బీటీ రిజర్వాయర్‌కు చుక్కనీరు అందక ఇక్కడి రైతులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారు. కర్ణాటక అక్రమ కట్టడాల ఫలితంగా వేదావతి-హగరిలోకి చుక్క వరదనీరు కూడా రాకపోవడంతో పంటలు పండక.. ఈ ప్రాంత ప్రజలు కర్ణాటకకు వలస వెళ్లిపోయారంటూ ఇంజనీరింగ్ బృందం వద్ద స్థానికులు ఆవేదన వెలిబుచ్చారు. బీటీ రిజర్వాయర్‌కు హంద్రీనీవా జలాలందించకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలు శాశ్వతంగా గ్రామాలు ఖాళీ చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వాపోయారు. ఇప్పటికే తాగేందుకు గుక్కెడు నీరు లేవన్నారు.. పశువులకు గ్రాసం లేక కబేళాలకు తెగనమ్ముతున్నారన్నారు. తాము జీడిపల్లి నుంచి బీటీ ప్రాజెక్టుకు హంద్రీనీవా జలాలు మళ్లించేందుకు అవసరమైన కాలువ పనులు పరిశీలించామని, కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో 114 చెరువుల ద్వారా పది వేల ఎకరాలకు, బీటీ రిజర్వాయర్ ద్వారా 12 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు వీలుగా తాము అలైన్‌మెంట్ సర్వే చేపట్టామని ఇంజనీరింగ్ బృందం సభ్యులు పేర్కొన్నారు. తాము చేపట్టిన సర్వే నివేదికలను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ సుబ్బారావు, ఈఈ ప్రభాకర్, కళ్యాణదుర్గం జేఈ గురుప్రసాద్, బీటీపీ జేఈ కృష్ణకుమార్, ఎంపీపీ పాలయ్య, బీటీ ప్రాజెక్టు చైర్మన్ కాలవ నాగరాజు, టీడీపీ మండల కన్వీనర్ గిరిమల్లప్ప, సీనియర్ నాయకులు దానవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


జలకళతో సాహెబ్ చెరువు


భారీ వర్షంతో రైతన్నల హర్షం


జోరుగా పారుతున్న వంక

పుట్టపర్తి రూరల్: వర్షాభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం ఆనందం కలిగించింది. మండలంలోని బొంతలపల్లి, అటవీప్రాంతం, నవాబ్‌కోట తదితర ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి భారీ వర్షం కురవడంతో ఆ ప్రాంతంలోని చాకలి నికుంట, నేలకుంట, చిన్నమ్మచెరువు, బాలనాగమ్మకుంట, పెద్దచెరువు, అలగప్పకుంట, రెడ్డికుంట నిండి మరవలు పారాయి. బొంతలపల్లిచెరువు సగం నిండడంతో పాటు పుట్టపర్తి సమీపంలోని సాహెబ్‌చెరువుకు సైతం నీరు చేరింది. దీంతో ఇంతకాలం దిగాలుపడ్డ రైతన్నలు ప్రస్తుతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీరు లేక దాహంతో అలమటిస్తున్న వన్యప్రాణులకు కూడా సమృద్ధిగా నీరు లభించింది. అలాగే తమ ప్రాంతంలో భూగర్భజలాలు పెరుగుతాయని, పంటల సాగు పెరుగుతుందని బొంతలపల్లి ఎంపీటీసీ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కుళ్లాయప్ప, రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు.

ట్రాక్షన్ వైరు తెంపిన కోతి

- కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు అంతరాయం
- ఇతర ప్లాట్‌ఫారాల్లోకి రైళ్లను పంపిన అధికారులు


తెగిన విద్యుత్ వైరు బోగీపై పడిన దృశ్యం

గుంతకల్లు: స్థానిక రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంపై నిలిచి ఉన్న ఓ రైలు మీది నుంచి ట్రాక్షన్ విద్యుత్ వైర్లపైకి ఓ కోతి దూకగా.. ఆ వైరు తెగిపోయి రైళ్లకు అంతరాయం ఏర్పడిన ఉదంతమిది. స్థానిక రైల్వేస్టేషన్‌లో సోమవారం ఈ సంఘటన జరిగింది. సోమవారం ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో హైదరాబాదు-కొల్హాపూర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ (నెం. 11303) రైలు ఐదవ నెంబరు ప్లాట్‌ఫాంపైకి వచ్చి ఆగింది. బీ-1 ఏసీ బోగీపైకి ఎక్కిన ఓ కోతి ఒక్కసారిగా విద్యుత్ వైరు పైకి దూకింది. ఎర్త్ కనెక్షన్ లేకపోవడంతో కోతికి షాక్ తగల్లేదు కానీ.. వైరు మాత్రం తెగిపడింది. వైరు బోగీ పైభాగాలలో తాకగానే కరెంటు సప్లై ట్రిప్ అయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ట్రాక్షన్ మెయింటెనెన్స్ అధికారులు సంఘటనస్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు. ఈ కారణంగా కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ అరగంట ఆలస్యంగా బయలుదేరింది. మరమ్మతులు చేపట్టడంతో ఉదయం ఏడున్నర తర్వాత వచ్చిన మెయిల్, జయంతి ఎక్స్‌ప్రెస్‌లను 4వ నెంబరు ప్లాట్‌ఫాంలోకి మళ్లించారు. మధ్యాహ్నం 12 గంటల వరకూ పనిచేసి.. విద్యుత్ సిబ్బంది సమస్యను పరిష్కరించారు.

నేడు వ్యవసాయశాఖ కమిషనర్ రాక

బుక్కరాయసముద్రం: వ్యవసాయశాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్ మంగళవారం జిల్లాకు రానున్నారు. మండల పరిధిలోని రేకలకుంట ఆచార్యఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కరువు పరిస్థితులు, ఖరీఫ్ పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటలపై ఆయన సమీక్షించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ పరిశోధన కేంద్రం డైరెక్టర్ ఎన్వీనాయుడు, విస్తరణ సంచాలకుడు రాజారెడ్డి, ఆరు జిల్లాల ప్రధాన శాస్త్రవేత్తలు, జేడీలు, ఏడీలు, వ్యవసాయాధికారులు, ఆదర్శ రైతులు రానున్నారు. అనంతపురం, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో కరువు పరిస్థితులపై సమీక్షించనున్నారు.

విద్యాశాఖ ఏడీ మోహన్‌రావు పదవీ విరమణ

అనంతపురం అర్బన్: జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కీలకమైన ఏడీగా వ్యవహరిస్తున్న మోహన్‌రావు పదవీ విరమణ పొందారు. ఆయన గత ఆరు నెలల క్రితమే పదోన్నతిపై రాష్ట్రశాఖ కార్యాలయం నుంచి ఇక్కడికి వచ్చారు. మంచి అనుభవం ఉండటంతో కొద్దిరోజుల్లోనే గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన పదవీ విరమణ పొందగా... సోమవారం రాత్రి సైన్స్‌సెంటర్‌లో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. డీఈఓ లక్ష్మినారాయణ, ఏడీలు శ్రీరాములు, చంద్రలీల, ఏసీ గోవిందు నాయక్, సూపరిండెంట్లు రంగస్వామి, రామాంజనేయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బీపీఎస్ గడువు మూడు నెలల పొడిగింపు

అనంతపురం కార్పొరేషన్ : భవనాల క్రమబద్ధీకరణ (బీపీఎస్) గడువును మరో మూడు నెలలు పొడిగించారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ రఘు నుంచి సోమవారం ఉత్తర్వులు నగరపాలక సంస్థ అధికారులకు వచ్చాయి. అనధికార నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన భవనాల క్రమబద్ధీకరణకు జూలై 31వ తేదీ వరకూ మాత్రమే గడువు ఉండేది. ఈ నేపథ్యంలో బీపీఎస్ కింద భవనాల క్రమబద్ధీకరణ మరో మూడు నెలలు అక్టోబర్ 31వ తేదీ వరకూ గడువు ఇచ్చారు.

104 ఉద్యోగుల ఆక్రమ బదిలీలను ఆపాలి

అనంతపురం వైద్యం : జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని చంద్రన్న సంచార చికిత్స వాహనాల్లో (104) కాంట్రాక్టు ఉద్యోగుల ఆక్రమ బదిలీలను ఆరికట్టాలని 104 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగేశ్వరరావు, అధ్యక్షుడు రవిచంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపట్టి నిరసన తెలియజేసి గ్రీవెన్స్‌లో కలెక్టర్ వీర పాండియన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 151 ప్రకారం చంద్రన్న సంచార చికిత్స వాహనాల్లో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు, ఆక్రమ బదిలీలు తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు ఫణికుమార్ , సింహాచలం, నాగరాజు పాల్గొన్నారు. ప్రభుత్వ బోధనాస్పత్రిలో సోషల్‌వర్కర్ డేవిడ్ సుందర్‌సింగ్, ప్లంబర్ అన్వర్‌బాషాను జీఓ 147 ప్రకారం ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ తొలగించడం అన్యాయమని ప్రభుత్వబోధనాస్పత్రి ఉద్యోగుల యూనియన్ నాయకులు గంగన్న, వెంకటేశులు, బాధిత ఉద్యోగులు డిమాండ్ చేశారు.

నీటి వృథాను అరికట్టాలి : వీసీ

ఎస్కేయూ: నీరు వృథా కాకుండా వినియోగించుకునే విషయంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని వర్శిటీ ప్రిన్సిపాళ్లకు వైస్ చాన్సలర్ ఆచార్య రాజగోపాల్ ఆదేశించారు. ఎస్కేయూలో నెలకొన్న నీటికొరత నివారణ చర్యలు దిశగా సోమవారం కాన్ఫరెన్స్ హాల్ నందు వర్శిటీ ఇంజనీరింగ్ అధికారులు, హాస్టల్స్ వార్డెన్స్‌తో వీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్శిటీ రోజువారీ అవసరాల నిమిత్తం 8 లక్షల లీటర్ల నీరు అవసరం కాగా.. సత్యసాయి నీళ్లు 4 లక్షల లీటర్లు సరఫరా అయ్యేవన్నారు. గత రెండు రోజుల నుంచి సత్యసాయి నీరు సరఫరా నిలిపివేయడంతో నీటి కొరత ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ హెచ్ లజపతిరాయ్, రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబు, ఆర్ట్సుఅండ్ సైన్స్ కళాశాల ప్రధానాచార్యులు కృష్ణా నాయక్, రంగస్వామి, వార్డెన్ ఆచార్య ఉస్సేన్‌రెడ్డి, ఆచార్య పుల్లారెడ్డి, ఎస్ఈ మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ వార్డెన్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు అభినందనీయం

అనంతపురం వైద్యం : ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో వాటర్ మేన్ మహమ్మద్ ఉసేన్, ట్యూటర్ కురీషాభాను తమ విధుల్లో అందించిన సేవలు అభినందనీయమని సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం సర్వజనాస్పత్రిలో వారి పదవీ విరమణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సూపరింటెండెంట్ జగన్నాథ్, ఆర్ఎంఓ విజయమ్మ హాజరయ్యారు అతిథులు చేతులు మీదుగా ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వీరద్దరూ అంకితభావంతో పనిచేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వర్తించారని కొనియాడారు. ఏ1 శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సూపర్‌వైజర్ సంజీవులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆఫీస్ ఏఓ మోసెస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏబీవీపీ కలెక్టరేట్ ముట్టడి

అనంతపురం కలెక్టరేట్ : విద్యా రంగ సమస్యలపై ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారంకలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతూ... కేఎస్ఎన్ కళాశాలలో కొత్త హాస్టల్ భవనాన్ని త్వరగా నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు మాసాలు గడుస్తున్నా అనేక సమస్యలతో విద్యార్థులు అవస్థలుపడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారంచుట్టడం సిగ్గుచేటన్నారు. విద్యారంగంలోనెలకొన్న సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువరు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మీకోసం..!

కమిషనర్ లేకుంటే...విధుల్లో నిర్లక్ష్యం
ఫిర్యాదుల స్వీకరణపై అలసత్వం

అనంతపురం కార్పొరేషన్ : మీకోసం అంటే మొక్కుబడి తంతుగా తయారయింది. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసంలో ఇదే స్పష్టమయింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ అధికారులు ప్రజలు, వివిధ వర్గాల నుంచి వచ్చే సమస్యలను, ఫిర్యాదులను, విన్నపాలను స్వీకరించాలి. వీలైతే వాటిని అప్పటికప్పుడు పరిష్కరించాలి. అయితే అధికారులు మూడు గంటలు కూర్చోడానికి కూడా శ్రద్ధ చూపలేదు. గంటకు ఒకరిద్దరు అధికారు లు వచ్చి అరగంట కూర్చుని వెళ్లిపోతున్నారు. 1 గంట వరకూ మీకోసం ఉండాల్సిన వివిధ విభాగాల అధికారులు 12 గంటలు అయ్యిందో లేదో... గంట ముందే ఎవరికి వారు అన్నట్లుగా వెళ్లిపోయారు.

కమిషనర్ లేకుంటే.. ఎవరికి వారే..!

కమిషనర్ మీకోసంలో అందుబాటులో లేకుంటే అధికారులు ఎవరికి వారు అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి వారం ఇదే దర్శనమిస్తోంది. సోమవారం కూడా ఇదే కనిపించింది. కమిషనర్ మూర్తి చెన్నైకు వెళ్లడంతో డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, కార్యదర్శి జ్యోతిలక్ష్మి మీకోసం నిర్వహించారు. కార్యక్రమం



మున్సిపల్ కార్యాలయంలో వెలవెలబోయిన మీకోసం

మొదట్లో ఉన్న ఏఈ మహదేవ ప్రసాద్, డీఈలు కిష్టప్ప,సుధారాణి, ఈఈ నారాయణ, మేనేజర్ విజయ్‌కుమార్, రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలా వచ్చి రెండు గంటల పాటు ఉండి అలా వెళ్లిపోయారు. అయితే మిగిలిన విభాగాల అధికారులు కనీసం ఆ మాత్రం కూడా హాజరుకాలేదు. 12 గంటల సమయానికి మీకోసంలో కేవలం డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, కార్యదర్శి జ్యోతిలక్ష్మి, ఎస్ఎస్ గంగిరెడ్డి, మెప్మా టీపీఆర్వో మనోరమ, డీఈ లక్ష్మికాంతరావు మాత్రమే అక్కడ కనిపించారు.

మీకోసంలో 26 ఫిర్యాదులు....

మీకోసంలో ప్రజల నుంచి 26 ఫిర్యాదులు అందాయి. ఆసార్ వీధికి చెందిన దాదా ఖలందర్ డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. బోర్ రిపేర్ చేయాలని 15వ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులు విన్నవించారు. తమ డివిజన్‌లో వీధి దీపాలు, కాలువ మరమ్మతులు చేయాలని 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శేఖర్‌బాబు ఫిర్యాదు చేశారు. నీటి కొళాయి మంజూరు చేయాలని ఫెర్రర్ నగర్‌కు చెందిన నారాయణమ్మ అనే వృద్ధురాలు విన్నవించారు. నగరంలో ఆవుల సమస్య అధికంగా ఉందని, నడి రోడ్లలో తిరుగుతూ ప్రమాదాలకు గురవుతున్నాయని, ట్రాఫిక్‌కు సమస్యగా మారుతున్నాయని జనబలం అధ్యక్షుడు బాబా ఫిర్యాదు చేశారు. 3వ డివిజన్‌లో అనధికార నిర్మాణాలు ఎక్కువయ్యాయని ఆ డివిజన్ కార్పొరేటర్ గిరిజమ్మ విన్నవించారు. వాటర్ ట్యాక్స్ తీసేయాలని 14వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెంకటప్రసాద్ కోరారు. మరికొందరు తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించారు.

అక్రమ రవాణాతో స్వేచ్ఛకు భంగం

డీఎల్ఎస్ఏ కార్యదర్శి కమలాకర్‌రెడ్డి

అనంతపురం అర్బన్: అక్రమ రవాణా మానవ స్వేచ్ఛకు భంగం కలుగుతుందని డీఎల్ఎస్ఏ కార్యదర్శి కమలాకర్‌రెడ్డి సూచించారు. సోమవారం పీఆర్‌కే జూనియర్ కళాశాలలో హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు, మహిళల అక్రమ రవాణా అధికంగా ఉందన్నారు. దీనివల్ల స్వేచ్ఛను కోల్పోతారన్నారు. దేశంలోని ప్రధాన పట్టణాలతో పాటు కరువు జిల్లా అనంతలో కూడా ఇలాంటి ఘటనలు ఉండటం బాధాకరమన్నారు. అమ్మాయిలు, మహిళలను అక్రమంగా వేశ్యగృహాలకు తరలించి వ్యాపారం చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అలాంటి వారిని గుర్తించి తిరిగి స మాజంలోకి తీసుకొస్తున్నారని, పునరావాసానికి అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. బాల్యవివాహాలు నేరమని, పిల్లలను చదివించి ఉన్నత స్థానానికి చేర్చాలన్నారు. జిల్లా బాలలపరిరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చదువుతో పాటు జీవించడానికి ఎన్నో అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో జేఏఏ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ నారాయణస్వామి, రామాంజనేయు లు, న్యాయవాదులు శ్రీవిజయ, ఈశ్వరి, పీఆర్‌కే ప్రిన్సిపాల్ వనజా పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ : వ్యక్తికి గాయాలు


ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగర శివారులోని నందమూరినగర్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవానంద్ అనే వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యాడు. బళ్లారి జిల్లా కుర్లికి చెందిన దేవానంద్ పాపంపేటలో ఉంటున్న తన కుమార్తె ఇంటికి వచ్చాడు. బయటకు వెళ్లిన సదరు వ్యక్తి రోడ్డుపై నడిచి వెళ్తుండగా వెనుకవైపు నుంచి వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొంది. దీంతో ఆ వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం అతన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పలు కాలనీల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : అల్లరి మూకల ఆగడాలు, అసాంఘిక శక్తుల అరాచకాలకు కళ్లెం వేసేందుకు నాలుగో పట్టణ పోలీసులు కొత్త పంథాను ఎంచుకున్నారు. డీఎస్పీ మల్లికార్జునవర్మ ఆదేశాల మేరకు సీఐ శ్యామ్‌రావు ఎస్ఐలు, సిబ్బందితో కలిసి ఆ స్టేషన్ పరిధిలోని పలు సమస్యాత్మక కాలనీల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం చుట్టారు. సమస్యాత్మక ప్రాంతాలైన చంద్రబాబు కొట్టాల, పంతుల కాలనీ, వికలాంగుల కాలనీ, అజయ్‌ఘోష్ కాలనీల్లో కలియ తిరిగారు. అనుమానితులను విచారించారు.

'తినుబండారాల్లో నాణ్యత తప్పనిసరి'

అనంతపురం సెంట్రల్: తినుబండారాల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ మూర్తి స్టాల్స్ నిర్వాహకులకు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 21 రోజుల పాటు రైల్వేస్టేషన్‌లో పరిసర ప్రాంతాల్లో తినుబండారాల నాణ్యత పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేలా ఉత్తర్వులు వచ్చాయి. అందులో భాగంగా అనంతపురం రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ తిప్పానాయక్‌తో కలిసి హెల్త్ ఇన్‌స్పెక్టర్ మూర్తి స్టాల్స్‌ను పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తినుబండారాల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలన్నారు. నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. రైల్వేస్టేషన్‌లో స్టాల్స్ పరిశీలనతో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా తనిఖీలు చేపట్టామన్నారు.



స్టాల్‌ను పరిశీలిస్తున్న హెల్త్ ఇన్‌స్పెక్టర్ మూర్తి

మహా ప్రస్థానం వాహనాలను పరిశీలించిన ఎమ్మెల్యే



మహాప్రస్థానం వాహనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం వైద్యం : ప్రభుత్వాసుపత్రుల్లో మృతి చెందిన వారి దేహాలను ఇంటికి ఉచితంగా తరలించేందుకు ప్రభుత్వం మహాప్రస్థానం పేరుతో రెండు వాహనాలను కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి సోమవారం సర్వజనాసుపత్రికి వచ్చి మహాప్రస్థానం వాహనాల పనితీరు, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాప్రస్థానం వాహనాల సదుపాయం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ జగన్నాథ్, ఆర్ఎంఓ విజయమ్మ, ఏడీ జాకబ్, డాక్టర్ శ్రీనివాస్‌చౌదరి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2లు స్వర్ణలత, షాహిదాబేగం, మేనేజర్ శ్వేత పాల్గొన్నారు.

వికలాంగ సర్టిఫికెట్ ఇప్పించాలని మహిళ వినతి

ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన ఓబులమ్మ అనే మహిళ తాను ఎన్నిసార్లు వచ్చినా వికలాంగ సర్టిఫికెట్ ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి దృష్టికి తీసుకుపోయింది. తనకు ఒక కన్ను పూర్తిగా లేదని, రెండో కన్ను కూడా సరిగ్గా కనిపించలేదని, తన భర్త కొన్ని సంవత్సరాల నుంచి ఎటో వెళ్లిపోయాడని, ఇద్దరు పిల్లలు ఉన్నారని గోడు వెళ్లబోసుకుంది. కూలి పనిచేసుకొని జీవనం సాగిస్తున్నానని, ఎన్ని సార్లు వచ్చినా వికలాంగత్వ సర్టిఫికెట్ ఇవ్వలేదన్నారు.. మీరైనా కనికరించి సాయం చేయాలని ఎమ్మెల్యేను కోరింది. దీంతో తక్షణమే అమెకు పరీక్షలు చేసి సర్టిఫికెట్ ఇవ్వాలని ఆయన అధికారులను అదేశించారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

అనంతపురం వైద్యం : జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆశా ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని నగర మేయర్ స్వరూప పేర్కొన్నారు. ఈ మేరకు ఆసుపత్రిలో కిడ్నీలో రాళ్లు ఉన్న బాధితులకు సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కిడ్నీ బాధితుల కోసం వారం రోజుల పాటు ఉచితంగా నిర్వహిస్తున్న వైద్యపరీక్షలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎస్సీలకు అణచివేసే కుట్ర సరికాదు

అనంతపురం సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాలను అణచివేసే కుట్ర ప్రయత్నానికి పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మండిపడ్డారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విష్ణునారాయణ మాట్లాడుతూ ఎస్సీ కులాల అభివృద్ధికి ఉద్దేశించిన ఎస్సీ కార్పొరేషన్‌ను మూసివేసే కుట్ర సరికాదన్నారు. ఈ ఆలోచన రాజ్యాంగ విరుద్ధమన్నారు. సమావేశంలో నాయకులు రామాంజనేయులు, ఆదినారాయణ, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సినేషన్ ప్రారంభం

అనంతపురం వైద్యం: నగరంలో మంగళవారం మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎం హెచ్‌ఓ వెంకటరమణ తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక విద్యుత్ నగర్ సర్కిల్‌లోని శ్రీకృష్ణదేవరాయ మున్సిపల్ హైస్కూల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వీరపాండ్యన్, జేసీ రమామణి, జేసీ-2 సయ్యద్ ఖాజామొహిద్దీన్, ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప తదితరులు హాజరుకానున్నట్లు ఆయన తెలియజేశారు. వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది హాజరుకావాలని తెలియజేశారు.

నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా మహేష్

అనంతపురం సెంట్రల్: నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా మహేష్ ఎన్నికయ్యారు. సోమవారం విజయనగర్‌లో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా సుబ్బరాయుడు, కోశాధికారిగా లక్ష్మణకుమార్, కార్యదర్శిగా పవన్‌కుమార్, శివానంద్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, సుబ్బరాయుడు మాట్లాడుతూ.... తమపై నమ్మకం ఉంచి మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

'బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించండి'

అనంతపురం వైద్యం: ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లిటరసీలలో ప్రజలందరిని భాగస్వాములు చేయాలని, బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జ్ఞానజ్యోతి ఆర్థిక అక్షరాస్యత, క్రెడిట్ కౌన్సిలింగ్ ట్రస్టు అధికారి ఐఎన్ఆర్ భట్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ ఆఫీసులో జ్ఞానజ్యోతి ఆర్థిక అక్షరాస్యత, క్రెడిట్ కౌన్సిలింగ్ ట్రస్టు మణిపాల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్ఆర్ భట్ హాజరయ్యారు. ముందుగా ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లిటరసీలలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రధానంగా బ్యాంకు అందిస్తున్న అన్ని రకాల సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి వారి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అదే విధంగా బ్యాంకింగ్ సేవలతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లిటరసీలలో ఖాతాదారులు, ప్రజలందరిని భాగస్వాములు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రవిరాజా, ఏపీజీబీఆర్ఎం జయసింహారెడ్డి, సిండికేట్ బ్యాంకు డీజీఎం కుమారయ్య, ఎల్‌డీఎం జయశంకర్, సురేష్, నాబార్డు ఏజీఎం రవీంద్ర పాల్గొన్నారు.

'క్రమశిక్షణకు మారుపేరు సాయిప్రసాద్'

అనంతపురం టౌన్ : క్రమశిక్షణకు మారుపేరు సాయిప్రసాద్ అని సబ్‌డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శామ్యూల్ పేర్కొన్నారు. అనంతపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సాయిప్రసాద్ పదవీ విరమణను పురస్కరించుకుని సోమవారం సాయంత్రం జిల్లా అటవీశాఖ కార్యాలయ ఆవరణలో వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శామ్యూల్, సోషియల్ ఫారెస్ట్రీ డీఎఫ్ఓ వెంకట్రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శాఖలో కిందిస్థాయి మొదలుకొని పైస్థాయి రకూ సిబ్బందినందరినీ కలుపుకుపోయేతనం సాయిప్రసాద్‌దన్నారు. అటవీశాఖలో ఉద్యోగం పొందిననాటినుంచి నేటివరకూ ఒక్క సెలవుకూడా పెట్టకుండా విధులు నిర్వర్తించి నేటి సమాజానికి ఆదర్శప్రాయుడుగా నిలిచారని కొనియాడారు. విధినిర్వహణతోపాటు జిల్లాలో మొక్కల పెంపకానికి ఎనలేని కృషిచేశారన్నారు. అనంతరం ఆ శాఖ సిబ్బందితోపాటు బంధువులు సాయిప్రసాద్‌తోపాటు ఆయన సతీమణి అలివేలమ్మను పుష్పగుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సూర్యచంద్రరాజు, కాంట్రాక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి రామ్మోహన్, ఇడ్లీ రామయ్య, గణేష్, ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

అనంతపురం కార్పొరేషన్ : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా తమపై ఉందని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నగర శివారులోని శ్రీనగర్ కాలనీలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోకవర్గంలో నాణ్యమైన విద్యుత్ సేవలు ప్రజలకు అందించేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శ్రీనగర్ కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ ఉపకేంద్రాలు ఏర్పాటుచేశామని, నగరంలో మరో 5 ఉపకేంద్రాల ఏర్పాటుకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. నగరంలో పర్యావరణం దెబ్బతినకుండా ఇన్సులేటెడ్ కేబుల్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో త్వరలో రింగురోడ్డు నిర్మాణం కూడా జరుగుతుందన్నారు. విద్యుత్‌శాఖ ఎస్ఈ వరకుమార్ మాట్లాడుతూ... విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే స్థలం కేటాయించడం శుభ పరిణామమన్నారు. శ్రీనగర్ కాలనీ, మారుతీ నగర్, అంబేద్కర్ నగర్, సంఘమిత్ర నగర్‌తో పాటు 80 అడుగుల రోడ్డు ప్రాంతాలకు గతంలో రుద్రంపేట విద్యుత్ ఉపకేంద్రం ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేదన్నారు. అయితే శ్రీనగర్ కాలనీ కేంద్రం అందుబాటులోకి రావడంతో ఆయా ప్రాంతాలకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందుతాయన్నారు.కార్యక్రమంలో మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్లు రాజారావు, లక్ష్మీరెడ్డి, విద్యుత్ శాఖ డీఈలు నారాయణనాయక్, సంపత్‌కుమార్, రవీంద్ర, ఏడీ అనంతయ్య, ఏఈ శ్రీనివాసయాదవ్, టీడీపీ నాయకులు తాజుద్దీన్, మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు.


విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

'పార్కును మరింత అభివృద్ధి చేయండి'

ఎ మ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న నీరు- ప్రగతి పార్కును మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప కమిషనర్ మూర్తిని ఆదేశించారు. సోమవారం వారు కార్పొరేటర్లతో కలసి పార్కులో పర్యటించారు. పార్కుకు సందర్శకుల తాకిడి పెరుగుతోందన్నారు. అదేవిధంగా పార్కులో ప్రజా సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పార్కులో ఏర్పాటుచేసిన నీరు ప్రగతి పైలాన్‌కు చిన్నపాటి మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్లు రాజారావు, లక్ష్మిరెడ్డి, టీడీపీ నాయకులు మధుసూదన్ గౌడ్, తాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

-లీడ్స్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు యల్లన్న

అనంతపురం వైద్యం: సమాజంలోని ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకుని పేదల అభివృద్ధికి కృషి చేయాలని లీడ్స్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు యల్లన్న పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆ సొసైటీ ఆధ్వర్యంలో పిల్లగుండ్లకాలనీలోని అవార్డ్ అనాథ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు తగిన పుస్తకాలు, బియ్యం, బ్యాగ్లు తదితర పౌష్టికాహార వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలోని ప్రతిఒక్కరూ పేదలకు అండగా పేదల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. మా సొసైటీ అనాథలకు అండగా ఉంటూ పలు స్వచ్ఛంద సంస్థలకు తగిన సౌకర్యాలు సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేద పిల్లలకు అండగా ఉంటామన్నారు. కావున విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి రాణించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎర్రిస్వామి, సాకే రంగన్న, నారాయణలు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ బీటెక్ విద్యార్థులకు అభినందనలు

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ఎంటెక్ విద్యార్థులు(సివిల్)దివాకర్ నాయుడు, రాంప్రతాప్ అను విద్యార్థులు సేవ్ ఎన్విరాన్‌మెంట్, స్టేపిట్, అనే నినాదంతో ఏపీలోని 13 జిల్లాల్లో సైకిల్ యాత్ర చేసిన విద్యార్థులు ప్రిన్సిపాల్ ఆచార్య ప్రహ్లాదరావు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య దేవకుమార్ అభినందించి మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి తగిన సూచనలతో అవగాహన కల్పిస్తూ 2400 కి.మీ తిరిగి రావడం వర్శిటీకి గర్వకారణమన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ సోమవార పూజలు

అనంతపురం టౌన్ : శ్రావణమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు శివాలయాల్లో విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర శివారులోని శివకోటి ఆలయంతోపాటు మొదటిరోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహించారు. శివకోటి ఆలయంలోని శివకామేశ్వరులకు వేకువజామునే పంచామృతాభిషేకాలు, వివిధ పుష్పాలంకరణలు చేశారు. మొదటిరోడ్డు కాశీవిశ్వేశ్వర ఆలయంలోనూ పరమేశ్వరునికి పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకం, బిళ్వార్చనలతోపాటు పూజలు చేశారు. అనంతరం జిల్లా అదనపు సెషన్స్ జడ్జి సుబ్రహ్మణ్యంకుమార్ కు టుంబం కాశీవిశ్వేశ్వరున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నాగేంద్రరావు, అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


స్వామిని దర్శించుకుంటున్న జిల్లా అదనపు సెషన్స్ జడ్జి సుబ్రమణ్యంకుమార్

జనావాసాల్లో మద్యంషాపులు తొలగించాలని రాస్తారోకో

అనంతపురం టౌన్ : జనావాస ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మద్యం షాపులను తొలగించాలని శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే ప్రభుత్వంలో చలనం లేదని, ఇప్పటికైనా తొలగించకపోతే మద్యంషాపులపై ప్రత్యక్ష దాడులు చేస్తామని ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రమ్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఐద్వా ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో గుత్తిరోడ్డులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల ఎదుట రోడ్డుపై బైఠాయించి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఆ మార్గంలో రెండు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో పోలీసులు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని, ఆందోళనకారులు నిరసన విరమించాలని సూచించారు. గతంలో చేసిన నిరసనల సందర్భంగా ఇచ్చిన హామీలనే నిలబెట్టుకోలేదని, ఇక్కడినుంచి కదిలేది లేదని రోడ్డుపైనే బైఠాయించారు. సీఐ సాయిప్రసాద్, ఎస్ఐ వెంకటరమణలు ఎక్సైజ్ అధికారులను అక్కడికి పిలిపించారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రమ్మ మాట్లాడుతూ... ఎక్సైజ్ శాఖ అధికారులు గతంలో ఇక్కడ వెలసిన మద్యం షాపులను తొలగిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకూ ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. ప్రజలు తిరస్కరిస్తున్న ప్రాంతాల్లో మద్యంషాపులు తొలగించాలని ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చలనం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మద్యాన్నే ఆదాయ వనరుగా మార్చి మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని విమర్శించారు. కార్యక్రమంలో మహిళాసమాఖ్య నాయకురాలు పద్మావతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కసాపురం రమేష్, మహిళావిభాగం నాయకురాలు సుశీల, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం ఆంజినేయులు, బాలక్రిష్ణ, నాయకులు బాబా, ఐద్వా నగర కార్యదర్శి చంద్రిక, రామాంజినమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.


గుత్తిరోడ్డులో రాస్తారోకో చేస్తున్న ఐద్వా, డీవైఎఫ్ఐ నాయకులు



పార్వతీదేవి

కన్నెకలగొందిలో ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని గుంజేపల్లి సమీపాన కన్నెకల గొంది ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో శివపార్వతులకు అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అర్చనలు చేశారు. అక్కదేవతలను కూడా ప్రత్యేకంగా పూజించారు. - ముదిగుబ్బ



శివుడు

• సంక్షిప్త సమాచారం

• ఎమ్మార్పీఎస్ నిరాహారదీక్ష

ముదిగుబ్బ: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలేనిరాహారదీక్ష సోమవారం నాలుగో రోజుకు చేరింది. వర్గీకరణ కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోటప్ప, బంగప్ప, ఓబిలేశు, కుళ్లాయప్ప, ఉత్తప్ప, నాగమ్మ, ఆదినారాయణ పాల్గొన్నారు.

• 3న ఆలయ కలశ స్థాపన

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతవూరిలో వెలసిన పెద్దమ్మ ఆలయ శిఖరకలిశ స్థాపన ఆగస్టు 3న జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు. అలాగే 4న అన్నదాన కార్యక్రమం ఉంటుందని, హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితుల మంత్రోచ్చారణలతో ఈ కలిశ స్థాపన జరగనుంది.

• దొరిగల్లులో స్వాతి నక్షత్ర పూజలు

ముదిగుబ్బ: మండలంలోని దొరిగల్లు గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి, కాశిరెడ్డినాయన ఆశ్రమంలో సోమవారం స్వాతినక్షత్ర పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ఆవరణలోని నవనారసింహులు, నవగ్రహాలకు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ సభ్యుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• పంట నమోదుపై సమీక్ష

ముదిగుబ్బ: పంటనమోదు కార్యక్రమం చేపట్టడానికి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, వెలుగుశాఖలు సంయుక్తంగా ఈకార్యక్రమం చేపట్టినందున పంటసాగు చేసిన ప్రతి రైతు పొలంలో ఈక్రాప్ బుకింగ్ చేయాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఏఓ మల్లేశ్‌కుమార్, ఏపీఎం రవి, సీసీ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

• 3న ఉచిత కంటి ఆపరేషన్లు

ధర్మవరంఅర్బన్: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఆగస్టు 3న ఉచిత కంటి ఆపరేషన్లశిబిరాన్ని నిర్వహించనున్నట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ రామలక్ష్మీ, ఆప్థాలిక్ అధికారి ఉరుకందప్పలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంటి శుక్లాలు గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ అనంతరం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తామన్నారు. గురు, ఆదివారాల్లో తప్పా మిగిలిన రోజుల్లో ప్రతి రోజు ప్రభుత్వాస్పత్రిలో కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

• ఆశ్రమంలో అన్నదానం

ధర్మవరంఅర్బన్: పట్టణ సమీపంలోని శ్రీభగవాన్ రమణమహర్షి ఆశ్రమంలో సోమవారం వృద్దులకు దాతలు అన్నదానం చేపట్టారు. పట్టణంలోని మార్కెట్ వీధికి చెందిన లక్ష్మీదేవి, శ్రీరాములు దంపతుల కుమారుడు సురేశ్ జ్ఞాపకార్థం 50 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దాతలకు ఆశ్రమ వ్యవస్థాపకుడు చిప్పల వెంగప్ప కృతజ్ఞతలు తెలిపారు.

• రోడ్డుభద్రతపై అవగాహన

ముదిగుబ్బ: రోడ్డుభద్రత సూత్రాల ప్రకారం వాహనాలను నడపాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మగ్బుల్‌బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక కస్తూర్బా పాఠశాల సమీపంలో జాతీయరహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్‌లైసెన్స్, రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకున్నా, మద్యం సేవించి నడిపినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రంజిత్, హరిలాల్ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి





ధర్మవరం, తాడిమర్రిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ధర్మవరంఅర్బన్: ఎంఆర్ టీకాలు వేయించి ప్రాణాంతక వ్యాధులైన మీజిల్స్, రుబెల్లా నుండి తల్లిదండ్రులు తమ చిన్నారులను కాపాడుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్ సూచించారు. ఇందుకు సంబంధించి ఎంఆర్ వ్యాక్సిన్‌పై స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద నుంచి ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్ ప్రారంభించారు. రుబెల్లా వ్యాధిని తరిమికొట్టేందుకు, మీజిల్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ఎంఆర్ టీకాలు వేయి కార్యక్రమాన్ని మంగళవారం నుండి ప్రారంభిస్తామన్నారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సుగల పిల్లకు ఈ టీకా వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకా వేయించుకోవడం వల్ల జబ్బులు రావన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరి, ఆయుర్వేద డాక్టర్ రఫీక్‌అహ్మద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాతమ్మ, అంగన్‌వాడీలు, ఏఎన్‌ఎంలు, అశావర్కర్లు పాల్గొన్నారు.

దర్శినమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది సోమవారం మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమంపై దర్శినమల గ్రామంలోర్యాలీ నిర్వహించారు.

తాడిమర్రి: మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకై వేసే ఎంఆర్ వ్యాక్సిన్ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం చూపరాదని డాక్టర్ గిరిధర్ పేర్కొన్నారు. సోమవారం తాడిమర్రి ఉన్నతపాఠశాల విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ 9నెలలు-15 సంవత్సరాల్లోపు చిన్నారులకు వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వ్యాక్సిన్ వేయొద్దని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు తమతో సమాన వయస్కులైన వారు వ్యాక్సిన్ వేయించుకోకపోతే వారిని స్థానిక ఆరోగ్య కార్యకర్త ద్వారా వ్యాక్సిన్ వేయించుకునేలా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓలు మనోహర్, వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించుకుంటే మీజిల్స్, రుబెల్లా వ్యాధులు దూరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చేనేతలంటే ఎందుకంత నిర్లక్ష్యం : కార్మిక సంఘం

ధర్మవరంఅర్బన్: ప్రభుత్వాలకు చేనేతలంటే ఎందుకంత నిర్లక్ష్యమంటూ చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జింకాచలపతి ప్రభుత్వాలపై మండిపడ్డారు. వీవర్స్ ముద్రాలోన్, శిల్క్‌రాయితీ బిల్లులకోసం సోమవారం ఏఐటీయూసీ అనుబంధ సంస్థ చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో చేనేతనాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సీపీఐ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహిస్తూ ఆర్డీఓ కార్యాలయంకు చేరుకున్నారు. అక్కడ బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో ఏపీ చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జింకాచలపతి మాట్లాడుతూ బడాబాబులకు లక్షల కోట్లు మాఫీ చేసి తిరిగి అప్పులిస్తున్న బ్యాంకర్లు చేనేత పరిశ్రమ సంక్షోభంలో కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో చేనేత కుటుంబాలను వీవర్స్ ముద్రా రుణాలు ఇవ్వాలన్నారు. 2016-17 సంబంధించిన 13నెలల శిల్క్‌రాయితీ రూ.7200 ఒక్కొక్క చేనేత కుటుంబానికి కాజేశాయన్నారు. జీఎస్టీ నుండి చేనేతలకు మినహాయింపు ఇవ్వాలని, చేనేత గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ బాలానాయక్‌కు చేనేతలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో చేనేత కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పామిశెట్టి గోవిందు, తాలూకా అధ్యక్షుడు చెన్నంపల్లి శ్రీనివాసులు, కార్యదర్శి బైముతకరమణ, నాయకులు కొడగంటి బాస్కర్, ఫకృద్దీన్, వెంకటనారాయణ, నాగరాజు, లక్ష్మీనారాయణ, కొండా, విద్యార్థి సంఘాల నాయకులు మధు, సుంకర మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న చేనేతలు

గర్భవతులకు పౌష్ఠికాహారం అందించాలి : వైద్యాధికారి

ధర్మవరంఅర్బన్: గర్భవతులకు సక్రమంగా పౌష్ఠిక ఆహారాన్ని అందించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ యుగంధర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సోమవారం ఏఎన్‌ఎంలకు, ఆశావర్కర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గర్భవతులకు పౌష్టిక ఆహారం అందించాలని, అదే విధంగా పిల్లల్లో పౌష్టిక ఆహారాన్ని గుర్తించాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా బాల్యవివాహాలు చేయడం వల్ల కలిగే ఇబ్బందులను కూడా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గ్రామాల్లో గర్భవతులను గుర్తించి వారికి ప్రతినెల వైద్యచికిత్సలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరి, సీఓలు వేణుగోపాల్, అన్నా లక్ష్మీనారాయణ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మంగళవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్నారు. బత్తలపల్లి అంగన్‌వాడి కేంద్రాలకు అన్న అమృతహస్తం వంట సామగ్రిని పంపిణీ చేస్తారు. అనంతరం ధర్మవరం చేరుకుని చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేస్తారు. ఆ తరువాత పార్టీ కార్యాలయం చేరుకుని ప్రజల వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 80, వంకాయలు 40, కాకర 60 టమోట 100, క్యారెట్ 80, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్దార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** వాసుకి, **లక్ష్మీచక్రవర్తి:** వైశాఖ,
వరలక్ష్మి: డీజే, **విజయలక్ష్మి:** బాహుబలి-2,
రంగా సెంట్రల్: నిన్నుకోరి, గౌతమ్‌నంద దండుపాళ్యం-2, పిశాచి

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30,
ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు,
ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు,
ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు,
ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

జీఎస్టీతో చిరువ్యాపారులకు నష్టం : సీఐటీయూ



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

ధర్మవరంఅర్బన్: కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీ వల్ల చిరువ్యాపారులకు, పేదప్రజలకు తీవ్ర నష్టం కల్గిస్తోందని సీఐటీయూ డివిజన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎల్ ఆదినారాయణ, జేవీ రమణ, రైతుసంఘం డివిజన్ ప్రధానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న లు పేర్కొన్నారు.స్థానిక సీపీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... జీఎస్టీతో దేశంలో చిరువ్యాపారులపైన,పేద మధ్యతరగతి ప్రజలపైన విపరీతంగా భారం పడుతోందన్నారు.జీఎస్టీ చట్టాన్ని ఒకవర్గానికి చెందినవారు రూపొందిస్తే, దీన్ని పర్యవేక్షించేవారు, అమలుచేసే వారు వేరువేరు వర్గాలకు చెందినవారన్నారు. జీఎస్టీ వల్ల నల్లదనంతో తగ్గుతుందని, పన్నుఎగవేతదారులకు చెక్ పెడతామనిప్రజల్నీ మభ్యపెడుతోందన్నారు. కావున జీఎస్టీని ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. లేదంటే భవిష్యత్తులో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు శ్రీనివాసులు, అయుబ్‌ఖాన్, ఇర్ఫాన్, మారుతి, హుస్సేన్, రవూప్,సాలేహ, రెడ్డిబాషా, మురళీ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగకు పైపాటి ఎరువులు వేయొద్దు

తాడిమర్రి: వేరుశనగపంటకు పైపాటిగా ఎరువులు వేయాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖాధికారిణి కాత్యాయని తెలిపారు. పంటసాగు చేసి 30-45 రోజుల మధ్యలో ఉందని, దానికి ఇప్పుడు జిప్సం చల్లుకోవాలని తెలిపారు. ప్రభుత్వం జిప్సంను ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. ఎకరాకు కనీసం నాలుగు బస్తాలైనా జిప్సంను వాడటం వల్ల నాణ్యమైన దిగుబడి పొందవచ్చన్నారు.

వికలాంగత్వ సర్టిఫికెట్ ఇప్పించాలని మహిళ వినతి

అనంతపురం వైద్యం : ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన ఓబులమ్మ అనే మహిళ తాను ఎన్నిసార్లు వచ్చినా వికలాంగ సర్టిఫికెట్ ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని అనంతపురంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి దృష్టికి తీసుకుపోయింది. తనకు ఒక కన్ను పూర్తిగా లేదని, రెండో కన్ను కూడా సరిగ్గా కనిపించడం లేదని, తన భర్త కొన్ని సంవత్సరాల నుంచి ఎటో వెళ్లిపోయాడని, ఇద్దరు పిల్లలు ఉన్నారని గోడు వెళ్లబోసుకుంది. కూలి పనిచేసుకొని జీవనం సాగిస్తున్నానని, ఎన్నిసార్లు వచ్చినా వికలాంగత్వం సర్టిఫికెట్ ఇవ్వలేదన్నారు. మీరైనా కనికరించి సాయం చేయాలని ఎమ్మెల్యేను కోరింది. దీంతో తక్షణమే అమెకు పరీక్షలు చేసి సర్టిఫికెట్ ఇవ్వాలని ఆయన అధికారులను అదేశించారు.

రెవెన్యూలో సాంకేతిక పరుగులు

అవినీతి అడ్డుకట్టకు మార్గం సుగమం - అన్నదాతకు అందనున్న ప్రయోజనం - టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న సిబ్బంది

ధర్మవరంఅర్బన్: ప్రభుత్వం ఆధునిక సాంకేతికతకు పెద్ద పీట వేస్తోంది. అన్ని వర్గాల ప్రజలకు అధికారులతో నిమిత్తం లేకుండా అవినీతికి చెక్ పెడుతూ ఆన్‌లైన్ ద్వారా సేవలందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ఆన్‌లైన్ సేవలు, ఈ పాస్‌యంత్రాలు, మీ సేవ యాప్‌లు, ఇలా ప్రభుత్వం పాలనలో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. ఈ నెపంతో పాలనలో ప్రతి రేషన్ కార్డుదారునికి కూడా రూపే కార్డులు అందించాలని సంకల్పించింది. గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల నిర్వహణ సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఈ విభాగం పరిధిలోని మీ భూమి. మీ సేవా, ఈ పంట, ఈ పాస్‌బుక్, పల్స్‌సర్వే, రేషన్ దుకాణాలలో ఈ పాస్ యంత్రాల ఏర్పాటు తదితర కార్యక్రమాల ప్రారంభంలో కొన్ని సమస్యలు ఎదురయ్యాయి.ఆపై క్రమంగా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నారు.

ఈ పాస్‌గా పట్టాదారు పాసుపుస్తకం

2013 మార్చిలో మీ సేవా ద్వారా ఈ పాస్ పుస్తకాలకు శ్రీకారం చుట్టారు. వీటి రాకతో నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలకు కళ్లెం పడింది. మొత్తం 13రకాల భద్రతా అంశాలను పరిగణలోకి తీసుకొని అధికారులు జారీ చేస్తున్నారు.

ఈ-పంటతో నష్టం అంచనా...

గతంలో పంటనష్టం జరిగినప్పుడు క్షేత్రస్థాయిలో రెవెన్యూ పరిధిలోని ఏఎస్‌ఓలు ఇచ్చిన లెక్కలే ప్రామాణికంగా ఉండేవి. ఇందులో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో సర్వే సంఖ్యలో పేర్కొన్న పొలంలో సాగు వ్యయం తదితర వివరాలన్నీ ట్యాబ్‌లో ఈ పంట వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. గ్రామ రెవిన్యూ అధికారులు వేసిన పంట ఫోటోను తీసిసెంట్రల్ సర్వర్‌లో అనుసంధానం చేస్తారు. ఈ పంట ద్వారా రైతులు ఎలాంటి పంటను సాగుచేస్తున్నది సులభంగా తెలుసుకోగలుగుతున్నారు. గిట్టుబాటు ధరలు, ప్రకృతి విపత్తుల నష్టాలను, నీటి సరఫరా



తదితర అంశాలపై అంచనాకు వచ్చే అవకాశం ఉంది.

మీ సేవా యాప్‌తో మరింత సులభతరం

ప్రభుత్వం స్మార్ట్ ఫోన్‌ల్లోనూ మీ సేవా యాప్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా బిల్లులు చెల్లింపులు, మీ సేవలు, రీచార్జ్, ట్రాఫిక్ చలనాలు, సమాచార, రవాణా సేవలు పొందే అవకాశం ఉంది. దరఖాస్తు చేసుకున్న పత్రాల తపాలా చిరునామా పొందుపరిస్తే ఇంటికి పంపించే ఏర్పాట్లపై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ యాప్‌లో కేటగిరి-1 కింద పేర్కొన్న సేవలు మాత్రం పొందవచ్చు. కుటుంబ సభ్యుల పత్రాల జారీ విధానాన్ని కూడా సులభతరం చేశారు. వ్యవసాయ, గృహ, వ్యాపార, విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తూలను మీ సేవలో అందుబాటులో ఉంచారు.

మీ భూమి వెబ్‌సైట్..

జిల్లాలోని భూ వివరాలను ఆన్‌లైన్‌లో పొందు పరిచారు. భూమి వివరాలను మీ భూమి వెబ్‌సైట్‌ను స్మార్ట్‌పోన్ ద్వారా కూడా తెలుసుకునే వీలును కల్పించారు. అడంగల్, 1బీ, ఎఫ్ఎంబీ, గ్రామ పటం రైతుల చూడాలనుకుంటే ఈ వెబ్‌సైట్‌లో జిల్లా, మండలం, రెవెన్యూ గ్రామం, సర్వే, ఖాతా సంఖ్య ద్వారా భూముల వివరాలు క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఈ వెబ్‌సైట్‌లో నూతనంగా ఆధార్ సంఖ్య నమోదు చేయగానే ఆ వ్యక్తి పేరుతో ఉన్న భూములన్నీ ప్రత్యక్షమవుతాయి.

ఈ పాస్‌తో ఇబ్బందులకు చెక్

ప్రజాపంపిణీ వ్యవస్థలో కీలక మార్పు ఈ పాస్ యంత్రాల వినియోగం.రేషన్ పత్రాలను ఆధార్‌తో అనుసంధానించక ఈపాస్ యంత్రాలతో రేషన్ సరుకుల పంపిణీ చేపట్టారు. అనేక మార్పుల తరువాత ఈ పాస్ యంత్రాల వాడకం విజయవంతమైంది. నకిలి రేషన్ పత్రాలతో డీలర్లు సరుకును అక్రమంగా తరలించేందుకు అడ్డుకట్ట పడుతోంది. ప్రతి రేషన్ కార్డుదారుడుకు స్థానిక బ్యాంకుల ద్వారా రూపేకార్డులు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇక ప్రజాపంపిణీకి సంబంధించిన వెబ్‌సైట్ ఏపీ ఈపీడీఎస్‌ను నూతన హంగులతో ఇటీవల ముస్తాబు అయింది. రూపుదిద్దుకున్న వెబ్‌సైట్‌లో మన రేషన్ కార్డును క్షణాల్లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ రాకతో ఇబ్బందులు తొలిగాయి



భూముల వివరాల కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి రెవెన్యూ ఆన్‌లైన్ వ్యవస్థతో చెక్ పడింది. మీ సేవలో వివిధ రకాలపత్రాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. అక్కడే పత్రాలు తీసుకొని వెళ్తున్నారు. అనుమానాలుంటే మొబైల్ మీ భూమిలో చూసుకుంటున్నారు. కంప్యూటర్ యుగానికి తగ్గట్టుగా రెవెన్యూ సేవలు ఆన్‌లైన్‌లో లభిస్తున్నాయి. దీనికి అనుగుణంగా సిబ్బంది మార్పు చెందుతున్నారు.

- మహబూబ్‌బాషా, తహసీల్దార్



ప్రత్యేక అలంకరణలో నగరేశ్వరస్వామి

వాసవీగుడిలో నగరేశ్వరస్వామికి
ప్రత్యేక పూజలు

ధర్మవరంఅర్బన్: స్థానిక కేపీటీవీధిలోగల శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా సోమవారం నగరేశ్వరస్వామికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నారాయణమూర్తి, జయసింహలు ప్రత్యేకపూజలు, అర్చనలు గావించారు. స్వామివారికి వివిధ పూల మాలలతో అలంకరణచేసి, పంచామృతాభిషేకం, జలాబిషేకంతో పాటు వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

3న వెంగమునిస్వామి ఆరాధన

ముదిగుబ్బ: మండలంలోని తిమ్మానాయుని పాలెంలో వెలసిన అవధూత వెంగమునిస్వామి ఆరాధనోత్సవాలు ఆగస్టు 2 నుంచి ప్రారంభమవుతాయని పూజారి వెంగమునిరెడ్డి సోమవారం తెలిపారు. 2న స్వామివారి చందనోత్సవం (గంధంపూజ), 3న ఆరాధనోత్సవం, సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహ పల్లకీసేవ, గ్రామోత్సవం ఉంటుందన్నారు. 4న మరుపూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తాదులకు పెద్దబాల ముని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పూజారి తెలిపారు. కావున భక్తాదులు ఆరాధనోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ద్విచక్రవాహనం బోల్తా

బత్తలపల్లి: మండలంలోని లింగారెడ్డిపల్లి క్రాస్ వద్ద సోమవారం ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అనంతసాగరానికి చెందిన పోతలయ్య గాయపడ్డాడు. ఇతడ్ని ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. పోతలయ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు తెలుస్తోంది.

మీకోసంలో 3 ఫిర్యాదులు

బత్తలపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 3 అర్జీలు వచ్చినట్టు ఇన్‌చార్జ్ తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. ఫించన్ల కోసం 2, ఇంటిస్థలం కోసం అర్జీ వచ్చిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించి పరిష్కరిచుకోవాలని కోరారు.

మహాశక్తి సమాఖ్య వార్షికోత్సవం

చెన్నేకొత్తపల్లి: టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న మహాశక్తి సమాఖ్య 5వ వార్షికోత్సవ సభ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మేరీ, బబ్లూగంగూలీ, సభ్యులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రజా సమస్యలపై సీపీఐ ధర్నా

ముదిగుబ్బ: ప్రజాసమస్యలు పరిష్కరించాలని సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేపట్టారు. నాయకులు బండల వెంకటేశు, బాబు, చంద్రశేఖర్, గుంజేపల్లి కిష్టయ్య మాట్లాడుతూ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ సక్రమంగా పంపిణీ కాలేదని, బీమా ఇంత వరకు జమ కాలేదని, పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర పథకాలకు అర్హులందరికీ అందాలంటూ వారు డిమాండ్ చేశారు. వీటిపై ఇంటింటికీ వెళ్లి సర్వే చేశామని, ఎంతోమంది అర్హులకు పథకాలు అందడం లేదన్నారు. వీరికి ఎమ్మార్పీఎస్ నాయకులు కోటప్ప, రంగప్ప మద్దతు తెలిపారు.

లంచం తీసుకుంటే కఠిన చర్యలు

ధర్మవరంఅర్బన్: ఫించన్ లబ్దిదారుల నుంచి లంచం తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రూరల్‌పరిధిలో 4,734 మంది పింఛన్ లబ్దిదారులకు రూ.51, 42,000 మొత్తాన్ని ఆగస్టు 1 నుంచి 5వ తేదీలోపు పంపిణీ చేస్తామన్నారు.

విద్యాహక్కుచట్టాన్ని అమలు చేయాలి : విద్యార్థి సంఘాలు

ధర్మవరంఅర్బన్: విద్యాహక్కుచట్టాన్ని అమలు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా చేపట్టారు. ఏపీఎస్‌బీ, ఆర్ఎస్ఎఫ్, జీవీఎస్ఎస్‌ల ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట సోమవారం బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో విద్యాహక్కుచట్టం, ఫీజుల నియంత్రణ చట్టం పాటించకుండా నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తూ, విద్యను వ్యాపారంగా మార్చి పేద విద్యార్థుల చదువుకునే హక్కులేని చందంగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నాయన్నారు. వీటిపై చర్యలు తీసుకోకుండా ఉన్న అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రవేటు పాఠశాలలో 50శాతం ఫీజులు రాయితీ తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ బాలానాయక్‌కు వారు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌బీ జిల్లా అధ్యక్షుడు



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

విజయ్ తేజగౌడ్, ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, జీవీఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, నాయకులు దుర్గ, హరి,నవీన్, రాకేష్, పోతలయ్య పాల్గొన్నారు.

హిందూ శ్మశానవాటికకు స్థలం కేటాయించండి : బీజేపీ



ముదిగుబ్బ: హిందూ శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని బీజేపీ నాయకులు, తహసీల్దార్ మాధవరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. హిందువులకు ప్రత్యేకంగా శ్మశానవాటిక లేకపోవడంతో వంకల పక్కన, వాగులు పక్కన, సొంత స్థలాల్లో ఖననం చేస్తున్నారని, ప్రత్యేకంగా శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు సోమల ప్రకాశ్, సంజీవరెడ్డి, మోపూరి బాలాజి, రవీంద్ర, పుల్లప్ప, అశోక్, కార్యకర్తలు తదితరులు విన్నవించారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ← ఇస్తున్న బీజేపీ నాయకులు

నేటి నుంచి వేరుశనగ రైతులకు సూక్ష్మ పోషకాల పంపిణీ

పామిడి : మండలంలో ఖరీఫ్‌లో వేరుశనగ పంటను సాగుచేసిన రైతులకు మంగళవారం నుంచి ఉచితంగా సూక్ష్మపోషకాలను పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి మల్లీశ్వరి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ పోషకాలైన జిప్సం, జింకు, బోరాన్‌లను ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రస్తుతం జిప్సం మాత్రమే అందుబాటులో ఉందన్నారు.

వేరుశనగ పంట సాగుచేస్తున్న ప్రతి రైతుకు బయోమెట్రిక్ విధానం ద్వారా పంపిణీ చేస్తామన్నారు. అవసరమైన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డులతో వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

గుంతకల్లు: పట్టణంలోని పలు వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు గుంతకల్లు పురపాలక సంఘ పాలక మండలి ఆమోదం తెలిపింది. గుంతకల్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ ఇంజనీరు ఈశ్వరయ్య నేతృత్వంలో సోమవారం ఉదయం నిర్వహించారు. చైర్‌పర్సన్ కోడెల అపర్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో 18 అంశాల ఎజెండాపై చర్చ జరిగింది. అద్దెలను చెల్లించని షాపుల రద్దుకు సంబంధించి వరుస నెంబర్లలోని 11, 12 అంశాలను సభ్యులు వాయిదా వేశారు. అలాగే వార్డుల్లో ముప్పై ఏళ్ల నుంచి పెండింగులో ఉన్న పన్ను అసెస్మెంటు బకాయిలున్న ఇళ్ల వివరాలను రిజిస్టర్ల నుంచి తొలగించడానికి కౌన్సిల్ అనుమతి కోరగా, సమగ్ర నివేదికలు కౌన్సిలర్లకు ఇవ్వకుండా ఉన్న ఫళంగా రద్దు సిఫారసు పెట్టడం సరికాదని వైసీపీ కౌన్సిలర్లు అభ్యంతరం తెలిపారు. వీరికి టీడీపీ కౌన్సిలర్లు అంజి, లక్ష్మీనారాయణ మద్దతు పలికారు. రద్దు జాబితా సక్రమంగా ఉన్నదీలేనిదీ రూఢీ అయ్యాకే కౌన్సిల్ ఆమోదానికి ఉంచాలన్నారు. మూడవ తేదీ లోపు కౌన్సిలర్లకు జాబితాను అందజేసి, అభ్యంతరాలను స్వీకరించి వెంటనే అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేసి కౌన్సిల్ ఆమోదం తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ శ్రీనాథ్ గౌడు అధికారులకు సూచించారు. దీంతో ఈ అంశాన్ని కూడా వాయిదా వేశారు. అనంతరం ఎజెండాలోని 17వ అంశంగా ఉన్న ఎస్సీ సబ్ ప్లాన్ కింద హంపయ్య కాలనీ, మోదినాబాద్ ప్రాంతాల్లో రూ. 1.21 కోట్ల నిధులతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఉంచిన ప్రతి పాదనపై మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు ఫ్లయింగ్ మహబూబ్ అభ్యంతరం తెలిపారు. తదుపరి వచ్చే నిధులను ఇతర వార్డులకూ కేటాయిస్తామని చైర్‌పర్సన్ కోడెల అపర్ణ సమాధానమిచ్చారు. సమావేశంలో కౌన్సిలర్లు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, కే కృపాకర్, కత్తి నాగయ్య, ముక్కన్నగారి గుణ శేఖర్, అన్వర్‌బాషా, రమేశ్, యాస్మిన్, రాజేశ్వరి, వైసీపీ కౌన్సిలర్లు టీ గోపి, పోలేపల్లి మధు, అహ్మద్ బాషా, రంగన్న, నాగరత్న, శ్రీవిద్య, సీపీఐ కౌన్సిలర్లు రమాదేవి, లక్ష్మిదేవి, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్లా, వీరభద్రప్ప, మహబున్నిసా బేగం, అధికారులు పాల్గొన్నారు.




గుంతకల్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశ దృశ్యం

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ నంద్యాలకు వెళ్లారు. కనుక మంగళవారం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 50, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 20

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : గౌతమ్‌నందా
చైతన్య : స్పైడర్‌మ్యాన్
కేపీఎస్ : ఫిదా
అమృత్: ఫిదా

గుత్తి
కేపీఎస్ : గౌతమ్‌నంద

పామిడి
మంజు: ఫిదా
హనుమాన్ : గౌతమ్‌నందా

శిథిలావస్థలో ఓవర్‌హెడ్ ట్యాంకు



గుంతకల్లురూరల్: మండలంలోని ములకలపెంట గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో దాన్ని పూర్తిగా నింపకపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడుతోంది. 20 సంవత్సరాల కిందట గ్రామంలో 40 వేల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన ట్యాంకును నిర్మించారు. ప్రస్తుతం ఈ ఓవర్‌హెడ్ ట్యాంకు పిల్లర్లకు ఉన్న సెమెంటు రాలిపోయి ఇనుప ఊచలు బయటకు తేలాయి. దీంతో ఈ ట్యాంకు ఎప్పుడు కూలుతుందోననే ఆందోళన గ్రామస్థులు ఉన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మరో ట్యాంకు నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదికలను పంపారు. దీంతో గ్రామానికి రూ. 18 లక్షలతో 60వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి టెండర్లను కూడా నిర్వహించారు. అయి తే పలు సమస్యల కారణంగా ఓవర్ హెడ్ ట్యాంకు ని ర్మాణం పెండింగులో పడింది.

ప్రభుత్వ గృహాలను త్వరగా నిర్మించండి : హౌసింగ్ డీఈ



హౌసింగ్ ఏఈతో మాట్లాడుతున్న డీఈ మధుసూదన్‌రెడ్డి

పామిడి: మండలంలో నిర్మిస్తున్న ప్రభుత్వ గృహాలు వేగంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డీఈ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక హౌసింగ్ కార్యాలయాన్ని ఆయన సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఎన్టీఆర్ స్వగృహాల నిర్మాణంపై ఆరా తీశారు. ప్రతి ఇళ్లు జియోట్యాగింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులకు బిల్లుల మంజూరులో జాప్యం చేయవద్దన్నారు. కార్యక్రమంలో ఏఈ రమణారెడ్డి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ గోపాల్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సాఫీగా సాగిన మున్సిపల్ సమావేశం

గుత్తి: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ తులశమ్మ అధ్యక్షత, కమిషనర్ ఇబ్రహీం సాబ్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సాఫీగా కొనసాగింది. 26 అంశాలపై అజెండాను పొందుపరిచారు. అజెండాలో ఉన్న పలు అభివృద్ధి పనులను కౌన్సిలర్లు ఆమోదించారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కార్యాలయం అధికారులకు, సిబ్బందికి ఇబ్బందిగా ఉండటంతో కార్యాలయాన్ని నెంబర్-4 ఎస్సీ హాస్టల్ భవనంలోకి మార్చడానికి అనుమతి కోసం డిప్యూటీ డైరెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి ప్రతిపాదనలు పంపేందుకు కౌన్సిలర్లు ఆమోదించారు. ఆ భవనం మరమ్మత్తుల నిమిత్తం రూ. 99 వేల ఖర్చు కోసం కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు నీటి సమస్య, పందుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ శేఖర్, ఏఈ శ్రీకాంత్, ఆర్వో మంజునాథ్ గౌడ్, ఆర్ఐ ఎర్రిస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

రేషన్ డీలర్లకు సిమ్ కార్డుల పంపిణీ

గుంతకల్లురూరల్: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో 109 మంది చౌకధాన్యపు డీలర్లకు ఎయిర్‌టెల్ సిమ్ కార్డులను సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మి సోమవారం పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చౌకధాన్యపు డిపోలలో లబ్ధిదారుల వేలిముద్రలను సేకరించే ఈ-పాస్ యంత్రాలకు గతంలో డీలర్లే సొంతంగా సిమ్‌లను కొని ఉపయోగించేవారన్నారు. ప్రభుత్వం నూతనం గా అన్ని ఈ-పాస్ యంత్రాలకు ఒకే కంపెనీకి చెందిన సిమ్‌లను మంజూరు చేసిందన్నారు. వీటిని మాత్రమే ఈ-పాస్ యంత్రాలకు ఉపయోగించాలని డీలర్లకు సూచించారు. రెండు రోజుల్లో సిమ్‌లు యాక్టివేట్ కాకపోతే వాటిని స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అప్పగించాలన్నారు.

అందరి సలహాలు స్వీకరిస్తాం

- మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్

పామిడి: నగర పంచాయతీ అభివృద్ధికి పాలక సభ్యులు ఇచ్చే సలహాలను స్వీకరిస్తామని మున్సిపల్ కమిషనర్ నాసీర్ హుసేన్ పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ బొల్లు శ్యామలాదేవి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలు, పరిష్కారమార్గాలు, మున్సిపాలిటీ ఆస్తుల పరిరక్షణకు సభ్యులు సలహాలు, సూచనలు అందించవచ్చని కమిషనర్ తెలియజేశారు. అజెం డాలోని పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. సమావేశంలో ఏఈ షబానా బాను, మేనేజర్ మధుసూదన్, టీపీఎస్ వినయ్ ప్రసాద్, ఆర్ఐ రామాంజనేయులు, కౌన్సిలర్లు, కోఆప్ష న్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాల కోసం సీపీఐ ధర్నా

గుంతకల్లురూరల్: అర్హులైన వారికి ఇంటి పట్టాలను మంజూరు చేసి ఎన్టీఆర్ గృహాలు కేటాయించాలని సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కన్వీనర్ బీ గోవిందు, సీపీఐ పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత పేదలకు ఇంటి పట్టాలను మంజూరు చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ మండి పడ్డారు. అధికార పార్టీ నాయకులకు మాత్రమే ఎన్టీఆర్ గృహ పథకాన్ని కట్టబెడుతున్నారని, అర్హులైన వారికి ఈ పథకం అం దని ద్రాక్షలా మారిందని ఆరోపించారు. ఆందోళనకా రులతో తహసీల్దారు హరిప్రసాద్ మాట్లాడుతూ అర్హు లైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు శాంతించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మహేశ్, ఎస్‌ఎండీ గౌస్ పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనేక మంది నిరుపేదలు ఇంటి స్థలాలులేక బాడుగ ఇళ్లలో నివసిస్తూ ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఇంటి స్థలాలు మంజూరుచేసి పక్కా గృహాలను మంజూరు చేయాలన్నారు. జన్మభూమి కమిటీలను రద్దు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు బ్యాంకుల్లో సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. ముందుగా స్థానిక ఆర్‌అండ్‌బీ భవనం నుంచి ర్యాలీగా వచ్చి ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాబు, షేకు, నాగరాజు, మహిళలు పాల్గొన్నారు.



గుంతకల్లు తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు



గుత్తిలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తిరూరల్: మండలంలోని తొండపాడు గ్రామానికి చెందిన అరుణ అనే మహిళ విష ద్రావణం తాగి ఆత్మహత్యకు యత్నించినట్లు సోమవారం ఉదయం పోలీసులు తెలిపారు. కుటుంబ సమస్యలతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆపస్మారక స్థితిలో పడి ఉన్న అరుణను బంధువులు గుర్తించి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

యువజనోత్సవాలను విజయవంతం చేయండి : తహసీల్దార్

పామిడి : జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలను జయప్రదం చేయాలని తహసీల్దార్ బాలాజీరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతపురము డివిజన్ పరిధిలోని మండలాలకు ఈనెల 3న అనంతపురములోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో యువ సాంస్కృతిక పోటీలు ఉంటాయన్నారు. 15 నుంచి 29 సంవత్సరాలు వయసులోపున్న యువ కళాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. ఆసక్తి గలవారు తమ పేర్లను సంబంధిత రెవెన్యూ డివిజన్‌కు సంబంధించిన కాలేజీలో సమర్పించి నమోదు చేసుకోవాలన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయండి : ఎంపీడీఓ

పామిడి: మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ రమేష్‌నాయక్ ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్షించారు. మండలంలోని కట్టకిందపల్లి, కత్తిమల, పొళ్ళం, పొళ్ళంతండా, నీలూరు గ్రామాల్లోని మొదటి విడతలోని వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణాలను వంద శాతం పూర్తి చేయాలన్నారు. పొళ్ళంతండాలో వ్యక్తిగతంగానే లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈసీ హర్షద్ అ యాబ్, టీఏలు ఖాజా, మాదప్ప, వీరనాగప్ప, సుగుణ పాల్గొన్నారు.

జగద్గురు సూర్యసింహాసన మఠంలో మహారుద్రాభిషేకం

గుంతకల్లుటౌన్: పాత గుంతకల్లులో వెలసిన శ్రీశైల జగద్గురు సూర్యసింహాసన మఠంలో శ్రావణ మాసం రెండవ సోమవారం సందర్భంగా మహారుద్రాభిషేకం నిర్వహించారు. మఠంలో ఉదయం స్వామివారికి మహా రుద్రాభిషేకం, బిల్వార్చన, మహామంగళ హారతినిచ్చారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ వైఎం బసవరాజ శాస్త్రి, ఏజెంట్ యంఎస్ బసవరాజ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు



ప్రత్యేక అలంకరణలో కదిరప్ప స్వామి

గుంతకల్లురూరల్: మండలంలోని ఎన్ వెంకటాంపల్లి గ్రామ సమీపంలోని కొండపై వెలసిన కదిరప్ప ఆలయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేకువజామునే 101 బిందెలతో నీటిని తెచ్చి స్వామివారి మూలవిరాట్టుకు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని విశేష పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ధర్మకర్త పూజారి రామాంజినేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గుత్తిరూరల్: మండలంలోని ఊటకల్లు గ్రామంలో వర్షం కోసం శివునికి, బొడ్రాయికి, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో 101 బిందెతో జలాభిషేకం చేశారు. గాజులపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో సప్త భజనలు నిర్వహించారు.

'ఒకే టీకాతో రెండు వ్యాధుల నివారణ'



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ అపర్ణ

గుంతకల్లుటౌన్: ఒకే టీకాతో రెండు వ్యాధులు నివారిద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ పేర్కొన్నారు. మీజిల్స్ రుబెల్లా టీకా కార్యక్రమంపై సోమవారం విద్యార్థులు, ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాసుపత్రి వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కమలమ్మ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇబంతకర్ చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ వీరాము, రూబెల్లా వ్యాక్సిన్ జిల్లా చైర్మన్ నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

టీకా తప్పని సరి

గుంతకల్లురూరల్: మీజిల్స్, రూబెల్లా టీకాను చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి రోహినాథ్ పేర్కొన్నారు. మండలంలోని నాగసముద్రం పీహెచ్‌సీలో సోమవారం ఎమ్మార్ వ్యాక్సిన్‌పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. మంగళవారం కసాపురంలో టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ రామలక్ష్మి, సూపర్‌వైజర్లు విజయమ్మ, నాగమ్మ, కుమారస్వామి,సూర్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ

పామిడి: మండలంలోని ఎద్దులపల్లిలో పీహెచ్‌సీ రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్‌పై ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అలాగే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ఎంఆర్ వ్యాక్సిన్‌కు సంబంధించిన పరికరాలు, సామగ్రిని ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లకు అందజేశారు. హెల్త్ సూపర్‌వైజర్లు, కృష్ణమోహన్, అరుణకుమారి, ఏఎన్ఎం అంజినమ్మ, నాగమణి, కృష్ణకుమారి, కల్పన, మహేశ్వరి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం రిలే దీక్షలు

గుంతకల్లురూరల్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరణ చేసి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై భీమలింగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని కొనేళ్లుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు ఎస్సీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని గద్దెనెక్కిన తరువాత మరచిపోతున్నారన్నారు. ఈ దీక్షలకు వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల రామాంజినేయులు, నాయకులు సోమిరెడ్డి, జయరామిరెడ్డి, వన్నూరు, సీపీఐ నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, మహేశ్ సంఘీభావం తెలిపారు. ఎర్రిస్వామి, కుళ్లాయప్ప, అంజినేయులు, రాముడు, లక్ష్మన్న పాల్గొన్నారు.

కసాపురం చేరిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

గుంతకల్లురూరల్: కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి సన్నిధికి రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి భన్వార్‌లాల్ సోమవారం రాత్రి 8.50 గంటలకు వచ్చారు. స్థానిక తహసీల్దారు హరిప్రసాద్, రెవెన్యూ సిబ్బంది ఆలయం వద్ద పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ప్రత్యేక గదిలో బస చేశారు. మంగళవారం ఆంజనేయస్వామి దర్శనం అనంతరం ఉదయం 10 గంటలనుంచి 12 గంటల వరకూ విద్యార్థులతో ఓటు నమోదు కార్యక్రమంపై ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని తహసీల్దారు తెలియజేశారు.

నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

కూడేరు: మీజిల్స్, రుబెల్లా వ్యాధి రాకుండా ఉండటానికి 9 నెల ల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు మంగళవారం నుంచి ఎంఆర్ వ్యాక్సిన్ అందిస్తున్నట్లు డాక్టర్ తిప్పయ్య తెలిపారు. సోమవారం కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ పంపిణీపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ తిప్పయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తామన్నారు. సూపర్ వైజర్లు నాగేంద్ర ప్రసాద్, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

11 మంది ఉపాధ్యాయుల బదిలీ



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కూడేరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు 11 మంది వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ గోవింద్, టీచర్ సదాశివం తదితరులు ఘనంగా సన్మానించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు.

'ఉద్యోగులను తొలగించే ముసాయిదాను రద్దు చేయాలి'



మాట్లాడుతున్న అసోసియేషన్ సభ్యులు

గుంతకల్లుటౌన్: ఉద్యోగులను తొలగించే ముసాయిదాను ప్రభుత్వం రద్దు చేయాలని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్, ఏపీ ఇరిగేషన్ గుంతకల్లు అసోసియేషన్, అటెండర్ అసోసియేషన్, నవ్యాంధ్ర పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక నవ్యాంధ్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే ఖలందర్ మాట్లాడుతూ 50 సంవత్సరాలకు ఇంటికి పంపుతారన్న సమాచారంతో ఉద్యోగులను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన రెండు డీఏ, పీఆర్సీ అరియర్స్, పెన్షనర్స్‌కు 70 సంవత్సరాలు దాటితే పది శాతం ప్రత్యేకమైన అడిషనల్ పేమెంట్, క్యాష్‌లెస్ మెడికల్ ట్రీట్మెంట్, తదితర అంశాలపై తప్పుదోవ పట్టించడానికి ఇలాంటి ముసాయిదాలు ప్రవేశపెట్టి ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాల కొరకు ఆందోళన చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించ కుండా ఉన్న ఉద్యోగులకు ఎసరు పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం ముసాయిదాను అమలు చేస్తే ఉద్యోగులంతా జేఏసీగా ఏర్పడి సమ్మెబాట పట్టాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో నవ్యాంధ్ర పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తానప్ప, అటెండర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, సభ్యులు తిప్పస్వామి, ఈశ్వరప్ప, ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ సభ్యులు అమర్‌నాథ్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

'గోవధ చట్టాన్ని అమలు చేయాలి'

గుంతకల్లుటౌన్: గోవధ, పశు రవాణా చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని భజరంగ్‌దళ్ రాష్ట్ర సహ ప్రముఖ్ మంజుల వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం తాడిపత్రి మీదుగా చెన్నైకు తరలిస్తున్న గోవులు, ఎద్దులను అక్కడ ఉన్న స్థానికులు అడ్డుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. పశు వైద్యుడి సర్టిఫికెట్ లేకుండా అతి దారుణంగా పరిమితికి మించి పశువులను తరలిస్తున్న వాహనాలను అపిన వారిపై కేసులు పెడతామని బెదరించడం సబబు కాదన్నారు.

జీఎస్టీపై మున్సిపల్ కమిషనర్‌కు కాంట్రాక్టర్ల మొర

గుత్తి: మున్సిపాలిటీలో గ్రాంట్స్ పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు వ్యాట్, టీడీఎస్‌ను ప్రభుత్వానికి చెల్లించక పోవడంతో జీఎస్టీకి తాము అనర్హులయ్యామంటూ సోమవారం కాంట్రాక్టర్లు సుంకన్న, మోహన్‌రాజులు స్థానిక మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీం సాబ్ వద్ద మొరపెట్టుకున్నారు. సహజంగా మున్సిపాలిటీ గ్రాంట్స్ పనులకు సంబంధించి 5 శాతం వ్యాట్, ఒక శాతం టీడీఎస్ కాంట్రాక్టు బిల్లుల్లో తగ్గిస్తారు. ఈ మొత్తాన్ని మున్సిపాలిటీ అధికారులే ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రెండేళ్లుగా మున్సిపాలిటీ అధికారులు చెల్లించలేదు. ఈ బిల్లులు చెల్లించక పోవడంతో ఈ కాంట్రాక్టర్లకు వ్యాట్ సర్టిఫికెట్ రద్దు చేశారని దీంతో తమకు జీఎస్టీ ఇవ్వడం లేదని వారు వాపోయారు. తాను కొత్తగా వచ్చానని ఇదివరకు కమిషనర్ ఉన్నప్పుడు ఏమి చెల్లించారో వివరించి తెలుపుతానని కమిషనర్ కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

గుత్తిరూరల్: మండలంలోని తొండపాడు గ్రామ శివారులోని 67వ జాతీయ రహదారిపై సోమవారం గుర్తుతెలియని కారు ఢీ కొట్టడంతో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. కర్నూలు జిల్లా మద్దికెర మండలం వజ్రాల బసినేపల్లి గ్రామానికి చెందిన రామాంజినేయులు, రాజమ్మలు జక్కలచెరువు గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి ద్విచక్రవాహనంపై వస్తుండగా తొండపాడు గ్రామ శివారులోకి రాగానే గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు గుత్తి ప్ర భుత్వ ఆసుపత్రికి తరించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మీ కోసంలో ఏడు వినతులు

వజ్రకరూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి 7 వినతులు అందినట్లు తహసీల్దారు ఆదిలింగయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జాఫువా, ఎంఈఓ ఎర్రిస్వామి, హౌసింగ్ ఏఈ షౌకత్ అలీ, విద్యుత్ ఏఈ షఫీ, ఈఓఆర్డీ మద్దిలేటి స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి : ఎస్‌ఐ

పరిగి : వాహనాలు నడిపే డ్రైవర్లు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సీటుబెల్ట్, హెల్మెట్ తప్పక ధరించాలని ఎస్‌ఐ శరత్‌చంద్ర సోమవారం సూచనలు ఇచ్చారు. మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీచేసి డ్రైవర్లకు సూచనలు అందించారు. ప్రయాణికులకు సైతం పలు సూచనలు ఇచ్చారు. డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని, నంబర్‌ప్లేట్లపై పేర్లు, బొమ్మలు ఉండరాదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు.

తనిఖీల్లేవ్.. రైట్... రైట్



పారిశ్రామిక వాడకు గుజిరీ తరలిస్తున్న వాహనాలు



సరిహద్దు దాటుతున్న... తయారైన ఐరన్ రోల్స్

- పారిశ్రామిక వాడలో జీరో వ్యాపారం
- గుజిరీ, ఐరన్ అక్రమ రవాణా
- పన్నుల ఎగవేత

హిందూపురం: జీఎస్టీ పుణ్యమా అని తనిఖీలు చేసే చెక్‌పోస్టులు లేవు... ఇక తనిఖీ చేసేవారెవ్వరూ ఉండరు... రైట్..రైట్... అంటూ తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామికవాడ నుంచి ఐరన్, గుజిరీ జీరో వ్యాపారానికి తెరలేపారు. పారిశ్రామిక వాడలోని ఐరన్ పరిశ్రమలకు ఇతర ప్రాంతాల నుంచి గుజిరీ, ముడి ఇనుము తీసుకొస్తారు. ఇక్కడ తయరైనా ఐరన్‌ను ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. అయితే జీఎస్‌టీ అమలు కావడంతో పన్నులు చెల్లించకుండా అలా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పారిశ్రామిక వాడ నుంచి గుజిరీని, ఇక్కడ తయారైన ఐరన్‌ను బారీగా తరలిస్తున్న వైనం 20రోజులుగా కన్పిస్తోంది. జిల్లా సరిహద్దు ప్రాంతమైన హిందూపురంలోని తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడలతో పాటు కొల్లకుంట, మోదాగేట్‌లో భారీ ఐరన్ పరిశ్రమలు నడుస్తున్నాయి. ప్రతి ఐరన్ ఫ్యాక్టరీకీ రోజుకు గుజిరీ, ముడి ఇనుము కలసి 20నుంచి 30 లారీలు అవసరమవుతోంది. కర్ణాటక, తమిళనాడు నుంచి రోజూ 100 నుంచి 150 లారీల గుజిరీ వస్తుండగా, బళ్లారి నుంచి 50 లారీల ముడి ఇనుము వస్తోంది. ఈ పరిశ్రమల్లో గుజిరీ, ముడి ఇనుము ద్వారా ప్రతి రోజూ కోట్లాది రూపాయల ఐరన్ తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. కొన్నేళ్లుగా కర్ణాటకలో ఐరన్ సంస్థల కార్యాలయాలు ఉండి జాబ్ వర్క్ పేరుతో గుజిరీ, ముడి ఇనుమును పారిశ్రామిక వాడకు తీసుకువచ్చి, అనంతరం తయారైనా ఐరన్‌ను రవాణా చేస్తున్నారు. గుజిరీ, ముడి ఇనుము తీసుకురావడం... వాటి నుంచి ఉత్పత్తి చేసిన ఐరన్ తీసుకెళ్లే సదర్భాల్లో జీఎస్టీ అమలుకు ముందు కొంత సరుకుకు మాత్రమే ప్రభుత్వానికి పన్ను చెల్లించి రవాణా చేసేవార. ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు తూమకుంటలో వాణిజ్య శాఖల తనిఖీ చెక్‌పోస్టు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేసేవారు. జీఎస్టీ అమలుతో జూన్ 30 అర్ధరాత్రి చెక్‌పోస్టు మాసివేశారు. దీంతో పారిశ్రామివాడ నుంచి గుజిరీ, ఐరన్ అక్రమ రవాణాకు అడ్డుఅదుపులేకుండా పోయింది. జీఎస్టీకి అమలుకు మునుపు వాణిజ్యపన్నుల శాఖకు గుజిరీ, ముడి ఇనుము సరుకు విలువపై ఐదుశాతం పన్ను చెల్లించేవారు. ఇలా రోజుకు లక్షల రూపాయల్లో జిల్లా నుంచి వాణిజ్య శాఖకు ఆదాయం చేకూరేది. పన్ను చెల్టించకుండా అడ్డ దారుల్లో రవాణా చేసే గుజిరీ, ముడి ఇనుము లారీలకు వాణిజ్యశాఖ అపరాధ రుసుం విధించినపుడు మరింత ఆదాయం లభించేది. అయితే జీఎస్టీ అమలుతో అక్రమ రవాణాకు దారులు తెరిచినట్లు అయింది. జీఎస్టీ అమలు తరువాత చెక్‌పోస్టు మూసివేయడంతో ఎలాంటి తనిఖీలు లేవు. గుజిరీ, ముడి ఇనుము తీసుకురావడం, తయారైన ఐరన్ తరలింపు చర్యలు నామ మాత్ర ఇన్‌వాయిస్‌తో జీరో వ్యాపారం సాగుతోంది. దీనికి తోడు పరిశ్రమల్లో జాబ్ వర్క్ మీదే ఐరన్ తయారవుతోంది. పరిశ్రమల సంస్థలు, కార్యాలయాలు కర్ణాటకలో ఉండడంతో గతంలో గుజిరీ, ముడి ఇనుమును వే బిల్లులు చెల్లించి జాబ్ వర్క్ పేరుతో గోళ్లాపురం, తూమకుంటకు తీసుకొచ్చేవారు. ఐరన్‌గా తయారు చేసి తరలించేవారు. దీని వల్ల వాణిజ్య శాఖకు పన్ను రావడంలేదని ఆ శాఖ అధికారులు ఎప్పటి నుంచో పేర్కొనేవారు. పారిశ్రామికంగా ఐరన్ పాలసీ వల్ల పొరుగు రాష్ట్రానికి పన్ను చెల్లించేవారు. మన రాష్ట్రం ఆదాయానికి గండిపడేది. జీఎస్టీతో నైనా జీరోకు చెక్‌పడుతుందని వాణిజ్యపన్నులశాఖ భావించినా మరింత అక్రమరవాణకు దారులు తెరిచినట్లు అయింది. పారిశ్రామిక వాడలో గుజిరీ, ఐరన్ రవాణా భారీగా జరుగుతున్నా తనిఖీలులేక ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారు. ఇంకా రెండు నెలలపాటు ఎవరూ తనిఖీలు చేపట్టరనే ధీమాతో అందినకాటికి తరలిస్తున్నారు.

పశుగ్రాస పంపిణీ కేంద్రం కోసం వినతి

పరిగి : తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మండలంలో పశువులకు గడ్డి కొరత ఏర్పడిందని... మేతను సేకరించడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోందని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉచిత పశుగ్రాస పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సోమవారం మీకోసం కార్యక్రమంలో అధికారులకు వినతి అందించారు. ప్రత్యేకాధి కారి నాగరంగయ్య స్పందిస్తూ గడ్డి కొరత ఉన్న గ్రామాలను గుర్తించి నివేదికలు తయారుచేయాలని అధికారులకు సూచించారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

పరిగి : మండలపరిధిలోని కొడిగెనహళ్లిలో ఆరు నెలలుగా తాగునీటి సమస్య నెలకొని తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు మీకోసం కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను నిలదీశారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామంటున్నారేకానీ సామాన్యులకు అందడం లేదన్నారు. గ్రామంలోని ఒకటి రెండు బోర్లలో నీరు లభ్యం అవుతున్నా, శ్రీరామిరెడ్డి ప్రాజెక్ట్ ద్వారా నీరు వస్తున్నా సిబ్బంది సక్రమంగా సరఫరా చేయకపోవడంవల్ల కొన్ని ప్రాం తాల వారికే న్యాయం జరుగుతోందన్నారు. స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తక్షణం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చంద్రన్న బీమా పంపిణీ

పరిగి : మండలంలోని శ్రీరంగరాజులపల్లిలో ఇటీవల గర్భిణి నాగమణి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. ఆమెకుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద రూ.5వేలు నగదును భర్త రవిచంద్రకు ఆయన ఇంటివద్ద అధి కారులు అందజేశారు. సర్పంచ్ నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీరందించండి మహాప్రభో..!



ఖాళీ బిందెలతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నక్కలపల్లి మహిళలు

హిందూపురం అర్బన్: మండల పరిధిలోని నక్కల పల్లికి నీరందించాలని ఆ గ్రామస్థులు సోమవారం తహసీల్దార్, విద్యుత్ శాఖ డీఈ కార్యలయంలను ముట్టడించారు. ఐదు నెలలుగా గ్రామానికి నీరు అందడం లేదని రైతుల కాళ్లావేళ్లా పడి బోర్లవద్ద నుంచి నీరు తెచుకుంటు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి నీరందించడానికి పంచాయతీ నిధులతో వేసిన ఒక బోరులో నీరు సమృద్ధిగా పడిందన్నారు. దానికి మోటార్ బిగించి విద్యుత్ కనెక్షన్ ఇవ్వక పోవడంతో గ్రామంలో నీటి సమస్య తీరలేదని ఆవేదన చెందారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం మీకోసం కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వనాథ్, ఎంపీడీఓ శ్రీలక్ష్మికి వినతి అందించారు. విద్యుత్ అధికారులతో సంప్రదించి నాలు రోజుల్లోగా గ్రామానికి నీరందిస్తామిని తహసీల్దార్ తెలుపడంతో వారు శాంతించారు. అనంతరం వారు విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీఈ శేషగిరిరావు మాట్లాడుతూ ఇంతకు ముందు ఇచ్చినది కాకుండా కొత్తగా మరో దరఖాస్తు చేసుకొని, అందుకు అయ్యే ఖర్చు చెల్లిస్తే 15 రోజుల్లోగా విద్యుత్ కనెక్షన్ ఇస్తామన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ విద్యుత్ కనెక్షన్ కోసం నాలుగు నెలల క్రితమే దరఖాస్తు చేశామని, కొన్ని కారణాలవల్ల అధికారులు ఆలస్యం చేశారన్నారు.

లోకల్ గైడ్


localguide

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.60, ఉల్లి 15, మిరప 60-80, బీరకాయ 40, ఉర్లగడ్డ 30, వంకాయ 20, బెండకాయ 60, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 80, ముల్లంగి 30, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 80, దొండకాయ 60, బీట్‌రూట్ 20, క్యాబేజీ 30, తెల్లగడ్డలు 120, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 60, చిక్కుడు 60, క్యాప్సికమ్ 60, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.280.00, (బైవోల్టిన్) 272.00,గరిష్ఠం (సీబీ)364.00,(బైవోల్టిన్) 495.00, సగటు (సీబీ) 338.00, (బైవోల్టిన్) 428.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - దండుపాళ్యం -2, **విష్ణు** - ఫిదా, **గురునాథ్**- గౌతమ్‌నంద, **అమృత్** - రారండోయ్ వేడుక చూద్దా
లక్ష్మి - డీజే దువ్వాడ జగన్నాథం, **బాలాజీ** - బాహుబలి -2

జీఓ-14ను రద్దు చేయాలి : ఎన్‌ఎస్‌యూఐ

హిందూపురం టౌన్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని, జీఓ-14ను రద్దు చేయాలని ఎన్‌ఎస్‌యూఐ నాయకులు,విద్యార్థులు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్‌కు వినతిని అందించారు. సంపత్, ఎంజీఎం పాఠశాలల విద్యార్థులు సోమవారం కమిషనర్‌కు వినతిని అందిస్తూ జీఓ-14వల్ల తెలుగు మీడియం విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఉన్నపళంగా ఇంగ్లీష్ మీడియంలోకి మార్చితే బోధన ఎలా అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్, గోపీక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకెళితే ఉన్నత శిఖరాలు

బిట్స్ చైర్మన్ చంద్రమోహన్



పుస్తకాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ చంద్రమోహన్, తహసీల్దార్ విశ్వనాథ్

హిందూపురం : నేటి పోటీ ప్రపంచంలో ఓ లక్ష్యంతో ముందుకు వెళితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని, ఆ దిశగా ప్రతి విద్యార్థి ఆలోచన విధానం ఉండాలని బిట్స్ కళాశాల చైర్మన్ చంద్రమోహన్ అన్నారు. శ్రీవెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం హిందూపురం పెద్దగుడ్డంపల్లి సమీపంలోని బిట్స్ కళాశాలలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులేమీ తక్కువ కాదని క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు సాయం అందించేందుకు తొమ్మిదేళ్ల నుంచి పాఠశాలలను దత్తత తీసుకుని సహకారిస్తున్నామని తెలిపారు. హిందూపురం తహసీల్దార్ విశ్వనాథ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి, బీరేపల్లి, చిన్నగుడ్డంపల్లి, పెద్దగుడ్డంపల్లి, కగ్గల్లు, సుబ్బరాయనపల్లి గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులకు 4500 పుస్తకాలు, 300 పలకలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చైనా వస్తువులు బహిష్కరించాలని వినూత్న నిరసన

హిందూపురం టౌన్: చైనా తయారు చేస్తున్న వస్తువులను బహిష్కరించాలంటూ చైనా వస్తువులు విక్రయించే దుకాణాల్లో జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులు వెళ్లి పూలు అందజేసి శాంతియుతంగా నిరసన తెలిపారు. భారతదేశ సంపదతో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఉసిగొలిపి చైనా వారు మన భూ భాగంలోకి చొచ్చుకుని వస్తున్నారన్నారు. దీంతో చైనా తయారుచేసిన ఏ వస్తువునూ విక్రయించరాదన్నారు. ఇకమీదట హిందూపురంలో చైనా వస్తువులు విక్రయిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పీసీసీ కార్యదర్శి ఇందాద్, బండ్లపల్లిజబి, కదిరి తదితరులు పేర్కొన్నారు.

ఆరోగ్యకర సమాజ నిర్మాణం అందరి బాధ్యత

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ

హిందూపురం అర్బన్: ఆరోగ్యకర సమాజ నిర్మాణం అందరి బాధ్యత అని బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జేఈ వెంకటస్వామి, ఆసుపత్రి సూపరింటెండెంట్ కేశవులు పేర్కొన్నారు. సోమవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారి పద్మజ నేతృత్వంలో తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ చెపట్టారు. ముఖ్య అతిథులుగా రంగనాయకులు, వెంకటస్వామి, సూపరింటెండెంట్ కేశవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీజిల్(తట్టు), రుబెల్లా అంటువ్యాధులు కాబట్టి ముందు జాగ్రత్తగా 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లల వరకు తప్పనిసరిగా ఎంఆర్ టీకా వేయించాలన్నారు. ముఖ్యంగా గర్భవతులు ఈ వ్యాధి బారిన పడితే బిడ్డపై ఎక్కువగా ప్రభావం ఉంటుంది. ఇలాంటి పిల్లలు బలహీనంగా పుట్టడం, అంగవైకల్యం, రుగ్మతలోపాల బారిరిన పడే అవకాశం ఉంటుందన్నారు. ఈ వాధి సంక్రమించకుండా రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుంచి టీకాలను వేయడం ప్రారంభిస్తోందన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ టీకాలు వేస్తారన్నారు. వాస్తవంగా ఎక్కువ ఖరీదైన ఈ ఖరీదు ఎకు అయినప్పటికీ ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. కావున ఉపాధ్యాయులు, తలిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశావర్కర్‌లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పీహెచ్‌సీల నుంచి ఏఎన్‌ఎం, ఆశా వర్కర్‌లు సిబ్బంది హాజరయ్యారు.



మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది తదితరులు

జిల్లాలో బీజేపీని బలోపేతం చేస్తాం

పార్టీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అంకాల్‌రెడ్డి

చిలమత్తూరు : జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి పేర్కొన్నారు. చిలమత్తూరులో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 3.60లక్షల మంది బీజేపీ సభ్యత్వం తీసుకున్నారన్నారు. జిల్లాలో పోలింగ్ బూత్‌స్థాయి కమిటీలు ఏర్పాటు దాదాపు 75శాతం పూర్తయిందన్నారు. బీజేపీ మూడేళ్ల పాలనలో ఎంతో ప్రగతి సాధించిందన్నారు. పీఎం నరేంద్రమోదీ 106సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా త్వరలో రాయలసీమలో మూడురోజులపాటు పర్యటించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 11న కదిరిలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీల సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. హిందూపురంలో కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చేనేతసెల్ జిల్లా కన్వీనర్ మద్దిలేటిస్వామి, స్థానిక నాయకులు నర్సింహులు, జయచంద్ర, మహేష్, శ్రీనివాసులు, అశ్వత్థప్ప తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గడ్డికొరత తీర్చాలి

హిందూపురం టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు గడ్డిలేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే గడ్డి సరఫరా చేయాలని బీజేపీ నాయకులు, గ్రామస్థులు తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రమేష్‌రెడ్డి, వరప్రసాద్, అంజనరెడ్డి, ఉదయ్‌కుమార్, శ్రీనివాసులు మాట్లాడుతూ పూలకుంట, కగ్గల్లు, పంచాయతీలోని గ్రామాల్లో పశువులకు గడ్డిలేక రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారన్నారు. ఉపాధిహామీ కూలీలకు నెలలతరబడి వేతనాలు బిల్లులు రాకపోవడంతో కూలీలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వెంటనే మంజూరు చేయాలని కోరారు.

హామీలను మరిచిన ప్రభుత్వాలు : సీపీఐ



ర్యాలీగా వెళ్తున్న సీపీఐ నాయకులు

హిందూపురం టౌన్: ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయాని సీపీఐ నాయకులు మండిపడ్డారు. సీపీఐ ఆధ్వర్యంలో నెల రోజులపాటు నిర్వహించిన ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో గుర్తించిన సమస్యలపై తహసీల్దార్‌కు వినతిని అందించేందుకు సోమవారం ఆపార్టీ ఆధ్వర్యంలో వందలాది మంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు జాఫర్, బయన్న, నరసింహులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. పలువురు పింఛన్లు మంజూరుకాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతాంగం, చేనేత, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మోసం చేశారన్నారు. తహసీల్దార్ విశ్వనాథ్‌కు వినతిని అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దాదాపీర్, సురేష్, వెంకటేశ్, రామక్రిష్ణ, ఫకృద్దీన్, అంజినప్ప, అతావుల్లా, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

వామ్మో...జ్వరం

చిన్నారుల వార్డు కిటకిట



చికిత్స కోసం క్యూలో కూర్చున్న చిన్నారులు

హిందూపురం అర్బన్: ప్రభుత్వాసుపత్రి చిన్న పిల్లల వార్డులో జ్వరపీడితులతో కిటకిటలాడుతోంది. హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో సోమవారం దాదాపు 300పైబడి చిన్నారులతో తల్లి దండ్రులు వచ్చారు. వారికి వైద్యులు అఫాబ్, కీర్తి చికిత్సలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులతో పాటు చిన్నారులు ఎక్కువగా జ్వరాలు, ఇతర వ్యాధులతో బాధ పడుతున్నారు. క్యూలో ఎక్కువ సేపు నిల్లోడానికి చేతకాక కొంత మంది నీరసించి కింద కూర్చుండి పోయారు.

పరిశుభ్రత పాటించాలి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తపడాలి. కాచిచల్లార్చిన నీటినే చిన్నారులకు అందించాలి. దోమతెరలు, దోమలబత్తి తదితర వాటిని వాడాలి. మంచినీటిలోనూ దోమలు ఉత్పతి అవుతాయి కావున నీటి కుండలపై మూతలు ఉంచాలి.

: అఫాబ్, చిన్నపిల్లల వైద్యుడు, ప్రభుత్వ ఆసుపత్రి, హిందూపురం

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

పరిగి : తట్టు, రూబెల్లా వ్యాధులు సోకకుండా 9నెలల నుంచి 15సంవత్సరాలలోపున్న చిన్నారులకు ఆగస్టు 1నుంచి సెప్టంబర్ 8వరకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంపై సోమవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సిబ్బందికి ఎంఆర్ టీకాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పకడ్బందీగా నిర్వహించి వందశాతం వ్యాక్సిన్ వేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ రాజాగణేష్, సీహెచ్‌ఓ శేషు, పీహెచ్‌ఎన్ గిరిజమ్మ, సూపర్‌వైజర్లు సుబ్బమ్మ, గంగమ్మ, వాసు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిలమత్తూరు : వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం చిలమత్తూరులో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌ఓ ఫకృద్దీన్ మాట్లాడుతూ మండలంలో ఆగస్టు 1నుంచి 31వరకు ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు చిన్నారులకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సిబ్బందితో సహకరించి పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సుభాషిణి, సూపర్‌వైజర్ గంగాధర్, రాంప్రసాద్, భారతి, రామలక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ నౌజియాబాను

చిలమత్తూరు : మండలంలోని కొడికొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో కొంతకాలంగా పనిచేస్తున్న 11మంది ఉపాధ్యాయులు ఇటీవల బదిలీ అయ్యారు. హెచ్‌ఎం అక్కమ్మ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సోమవారం వీడ్కోలు సభ ఏర్పాటుచేసి బదిలీ అయిన విద్యార్థులను సన్మానించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు జనార్దన్, జయమ్మ, లీల, రమేష్, విజయనాయక్, రత్నమయ్య, శంకర్, భాగ్యరేఖ, వాణి, శేషఫణి, ఆసిఫుల్లాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌజియాబాను, స్థానిక సర్పంచ్ బాబావలి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ కమిటీ చైర్మన్ సుబహాన్ టీడీపీ నాయకులు అన్సార్‌అహ్మద్, మన్సూర్‌అహ్మద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

‘గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయాలి’

చిలమత్తూరు : తెలుగుదేశం పార్టీ జన్మభూమి కమిటీలను రద్దుచేసి సంక్షేమ పథకాల లబ్ధిదారులను గ్రామసభల్లోనే ఎంపిక చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గోవిందరెడ్డి, సహాయ కార్యదర్శి ఆదినారాయణప్ప డిమాండ్ చేశారు. మండలంలోని రైతులందరి ఖాతాల్లో వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ జమచేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు నిర్మించాలన్నారు. అన్ని రకాల వ్యవసాయ రుణాలను, డ్వాక్రా మహిళల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాల యంలో సోమవారం వారు తహసీల్దార్ ఇబ్రహీంసాబ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.

తప్పులు సరిచేసి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని వినతి

పరిగి : ఇన్‌పుట్ సబ్సిడీ అందని రైతుల వివరాల్లో తప్పులను సరిచేసి నిబంధన మేరకు అందజేయాలని సోమవారం మీకోసంలో పలువురు రైతులు మండల స్థాయి అధికారులకు వినతిపత్రం అందించారు. సాగుచేసిన వ్యసాయ భూమికన్నా తక్కువగా రికార్డులో నమోదైందని అందుకు తమకు ఇన్‌పుట్ సబ్సిడీలో అన్యాయం జరిగిందని విన్నవించారు. ఏఓ చైతన్య మాట్లాడుతూ ఇన్‌పుట్ సబ్సిడీ జాబితాలో తప్పులు దొర్లిన మాట వాస్తవమేనని రైతులు వ్యక్తిగతంగా వివరాలతోకూడిన అర్జీలను వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలని రైతులను కోరారు.

ఇందుకూరిపల్లిలో తాగునీటికి కటకట

నల్లచెరువు : మండలంలోని పంతులచెరువు గ్రామ పంచాయతీలోని ఇందుకూరిపల్లిలో 20 రోజుల నుంచి తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు తెలిపారు. వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో సమస్య పరిష్కరించాలని వారు కోరారు. ఈ విషయం పై ఆంధ్రజ్యోతి సర్పంచును వివరణ కోరగా గతంలో రెండు సార్లు రక్షిత మంచినీటి పథకానికి మోటార్లు అమర్చామని, అయితే ఎవరో వాటిని కాల్చివేశారన్నారు. రెండు, మూడు రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు.

కాలుష్యం నడుమ అభ్యాసం


పాఠశాల పక్కనే ఉన్న జంతువధశాల


నూలుబండ ప్రాథమికోన్నత పాఠశాల


పాఠశాల ముందుభాగంలో విరిగిపోయిన బండలు

- ఒక వైపు జంతువధ శాల...ఇంకో వైపు యంత్రాల రొద
- పాఠశాల ఎదుటే పేరుకుపోయిన చెత్తకుప్ప
- నరకాన్ని తలపిస్తున్న 'నూలుబండ' పాఠశాల పరిసరాలు

కదిరిఅర్బన్ : సాధారణంగా పాఠశాల అంటే చల్లగాలి, ఆహ్లాదకరమైన పరిసరాలు, ఆట-పాటల మధ్య గడిపే చిన్నారులు గుర్తుకు వస్తారు. ఇలాంటి వాతావరణంలో చిన్నారుల చేత ఉపాధ్యాయులు పలికించే అక్షరాల శబ్దాలు మాత్రమే విన్పిస్తాయి. అయితే ఓ పాఠశాల పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. పాఠశాల ఎదుటే చెత్త దిబ్బ. దాని చుట్టూ పందుల స్వైర విహారం. పాఠశాల పక్కనే కబేళా. దాని నుంచి వెలువడే దుర్వాసన. ఐదికి కాస్త దూరంలో కొలిమి. దాని నుంచి వెలువడే భయంకర శబ్దాలు. ఇది ఆ పాఠశాలలో చదువున్న విద్యార్థుల దుస్థితి. ఇదెక్కడో మారుమూల ప్రాంతంలో లేదు. కదిరి పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న మున్సిపల్ నూలుబండ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళితే కనబడుతుంది. గతంలో అద్దె భవనంలో ఉన్న ఈ పాఠశాలకు 1990లో శాశ్వత భవనాలు నిర్మించి ప్రారంభించారు. పాఠశాలలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు 95మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రధానోపాధ్యాయుడితో పాటు ఐదుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. చుట్టూ నివాస గృహాల మధ్య ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు పక్కనే కబేళా(జంతువధశాల) నిర్వహిస్తున్నారు. వారం పొడవునా ఇందులో పశువధ జరుగుతుంది. కబేళా వద్ద పడేసిన మాంసపు వ్యర్థాలను కుక్కలు, కాకులు నోట కరుచుకుని నేరుగా పాఠశాలలోకే ప్రవేశించడం, ఉపాధ్యాయులు వాటిని తరిమి వేసేందుకు ప్రయత్నించడం నిత్యకృత్యంగా మారింది. ఈ కబేళాకు సమీపంలోనే మిగిలిపోయిన మాంసాన్ని ఎండబెడుతుండటంతో ఆ దుర్వాసన భరించలేక పిల్లలు, ఉపాధ్యాయులు ముక్కు మూసుకునే పరిస్థితి. పాఠశాల ప్రధాన ద్వారం వద్దే చెత్త దిబ్బ ఉంది. చుట్టుపక్కల ఇళ్లలోని వారితో పాటు బయటివారు కూడా చెత్తా, చెదారాన్ని అక్కడ పడేస్తున్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రంగానే ఉండటంతో ఆ చెత్త దిబ్బ నిండిపోయి దాని చుట్టూ మురుగునీరు చేరింది. అది పందులకు నివాసంగా మారిపోయింది. పాఠశాలకు సమీపంలోనే కొలిమి, కార్పెంటర్ల దుకాణాలు ఉన్నాయి. వాటి నుంచి వెలువడే పొగ, శబ్దాలు విద్యాబోధన, అభ్యాసానికి ఇబ్బంది కరంగా మారాయి. కొన్ని సమయాల్లో ఉపాధ్యాయుడు ఏం బోధిస్తున్నాడో వినపడదని విద్యార్థులు అంటున్నారు. ఇక పాఠశాలలో పరిశుభ్రత అంతంత మాత్రమే. నేలపై పరిచిన బండలు ముక్కలైపోగా ఇసుక, మట్టి పేరుకుపోయింది. భవనం పైకప్పు పెచ్చులూడి ఏ క్షణంలో కిందపడతాయో అన్న భయం విద్యార్థుల్లో వ్యక్తం అవుతోంది. ఇంత దారుణ వాతావరణంలో ఉన్న పాఠశాలలోనే విద్యార్థులు విధిలేని పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం చేస్తుండటం అందరినీ కలిచివేస్తుంది.


పాఠశాల ముందు భాగంలో ఉన్న చెత్తకుప్ప

చదువుకోలేక పోతున్నాం



కబేళాలు, చెత్తతొట్టి నుంచి వస్తున్న దుర్వాసన భరించలేక పోతున్నాం. ఇలాంటి వాతావరణం మధ్య చదువు కోవడానికి ఏకాగ్రత కుదరడం లేదు. బయటి నుంచి వచ్చే శబ్దాలు టీచర్లు చెబుతున్న పాఠాలు వినపడకుండా చేస్తున్నాయి.

- అశోక్, విద్యార్థి

ఎక్కడికైనా మార్చేయండి



ఇంత దారుణమైన వాతావరణం మధ్యలో ఉన్న మా పాఠశాలను ఎక్కడైనా ప్రశాంత వాతావరణంలోకి మార్చేయండి. తరగతుల్లో కూర్చోవాలంటే ఇబ్బందిగా ఉంది. కిటికీలు తెరిస్తే పొగ, దుర్వాసన వస్తున్నాయి. అందుకే ఉక్కపోత అయినా కిటికీలు మూసుకుని పాఠాలు వింటున్నాం. ఇంటి నుంచి సంతోషంగా వచ్చే మాకు ఇక్కడికి రాగానే ఇబ్బందిగా ఉంటుంది.

-ఆఫ్రిన్, విద్యార్థిని

కలెక్టర్ స్పందించాలి



నేను ఇదే పాఠశాలలోనే చదువుకున్నా. ఇక్కడే పని చేస్తున్నా. పాఠశాలపై ఉన్న ప్రేమతో బదిలీ వదులుకున్నా. పాఠశాలకు వచ్చే విద్యార్థులంతా పేద కుటుంబాల వారే. వీరిని ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లకు పంపించే స్థోమత వారి తల్లిదండ్రులకు లేదు. ఎన్ని ఇబ్బందులున్నా ఇక్కడే చదువుకుంటున్నారు. పాఠశాల వద్ద పరిస్థితులను గతంలో మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓతో పాటు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అందరూ వచ్చి చూసెళ్లినా సమస్య తీరలేదు. ఇప్పుడున్న కలెక్టరైనా స్పందించి మా సమస్యను పరిష్కరించాలి.

- శంకర్‌నాయక్, ప్రధానోపాధ్యాయుడు

లోకల్ గైడ్

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.35, టమోటా 50, బెండ 40, బీరకాయ 30, కాకరకాయ 50, క్యారెట్ 80, బీట్‌రూట్ 40, బీన్స్ 60, ముల్లంగి 40, పచ్చిమిర్చి 50, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 25, మునగ 60, క్యాప్సికమ్ 60

కదిరి సినిమాలు

సంగం - గౌతమ్‌నంద, రాధిక - మాయామహల్
వేమల - ఫిదా , మౌనిక - డీజే దువ్వాడ జగన్నాథం

ఎమ్మెల్యే డైరీ

కదిరిటౌన్ : స్థానిక ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా మంగళవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

రహదారి సౌకర్యం కల్పించాలని వినతి

కదిరిటౌన్ (గాండ్లపెంట) : మండలంలోని తూపల్లికి రహదారి సౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్థులు సోమవారం గాండ్లపెంట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. కొన్ని రోజులుగా రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఎన్నో సార్లు వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఓబుళరెడ్డి, పురుషోత్తమరెడ్డి, చిన్నపరెడ్డి, రాజారెడ్డి వినతి పత్రంలో పేర్కొన్నారు. తహసీల్దార్ స్పందించి గ్రామానికి రహదారి ఏర్పాటుపై ఉన్నత స్థాయి అధికారులకు నివేదికలు పంపుతామన్నారు.

దళితవాడలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

తూపల్లి దళితవాడలో తాగునీటి సమస్య పరిష్కరించాలని దళితులు తహసీల్దార్ శ్రీనివాసులకు మీకోసంలో వినతి పత్రం అందజేశారు. గత కొన్నిరోజులుగా తాగునీటి సమస్యతో దళితవాడ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

12 గంటల్లో బాలుడి ఆచూకీ లభ్యం

కదిరిటౌన్ : కదిరి పట్టణంలోని అమీన్‌నగర్‌కు చెందిన భానుప్రకాష్‌ను తల్లి స్వర్ణలత ఉదయం 8 గంటలకు స్కూల్‌కు వెళ్లేందుకు ఆటో ఎక్కించారు. అయితే పాఠశాల యాజమాన్యం మీ భానుప్రకాష్ పాఠశాలకు రాలేదని చెప్పడంతో తల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ బాలుడిని తప్పిపోయిన 12 గంటల్లోపే పోలీసులు తీసుకురాగలిగారు. స్థానిక సీఐ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ... తప్పిపోయిన బాలుడి ఆచూకీ 12 గంటల్లో ఛేదించినట్లు తెలిపారు. ఆయన తెలిపిన మేరకు... బాలుడికి హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేకనే తల్లి ఎక్కించిన ఆటో వెంటనే దిగి రాయలసీమ సర్కిల్‌లో వస్త్ర దుకాణం వద్ద పుస్తకాల బ్యాగు ఉంచి వెళ్లాడు. అక్కడ నుంచి కోనేరు సర్కిల్‌కు వెళ్లి , అక్కడ నుంచి ఓడీసీకి జీపులో వెళ్లాడు. అక్కడ నుండి ఆర్టీసీ బస్సులో కొత్తచెరువు మీదుగా వెళ్లి, ఆటోలో కొడవగానిపల్లి చేరినట్లు తెలిసింది. పోలీసులు చాకచక్యంగా కదిరిలో ఏర్పాటు చేసిన సీసీ టీవీ పుటేజీల ద్వారా భానుప్రకాశ్ ప్రయాణించిన బస్సు డ్రైవర్, కండక్టర్, జీపు డ్రైవర్‌ల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. వెంటనే వాహనాల ద్వారా బాలుని వద్దకు చేరుకుని బానుప్రకాష్‌ను తీసుకొచ్చి తల్లి స్వర్ణలతకు అప్పగించారు. పిల్లవాడికి హాస్టల్‌లో ఉండటానికి ఇష్టం లేక వెళ్లినట్లు చెప్పాడని సీఐ తెలిపారు. ఇక నుంచి బాలుడిని హాస్టల్‌లో ఉంచకుండా మీ వద్ద ఉంచుకోవాలని తల్లికి సూచించారు. పిల్లవాడి ఆచూకీ కోసం చాకచక్యంగా సమాచారం రాబట్టిన ఎస్ఐ రాజేష్, కానిస్టేబుల్ రామాంజనేయులు, హర్షవర్ధన్‌రాజు, చిన్నరామాంజులు, ప్రవీణ్‌కుమార్, లోకేష్‌లను సీఐ అభినందించారు.

రిజర్వు స్థలాలను రక్షించాలని సీపీఎం వినతి

కదిరి : మున్సిపల్ రిజర్వు స్థలాలను పరిరక్షించి, వాటిని ప్రజా ఉపయోగం కోసం వినియోగించాలని కోరుతూ సీపీఎం పట్టణ కార్యదర్శి జీఎల్ నరసింహులు మున్సిపల్ ఛైర్‌పర్సన్ సురియాబాను, కమిషనర్ భవానీ ప్రసాద్, వైస్‌ఛైర్‌పర్సన్ జీ వసంతతో పాటు 36 వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులకు వినతి పత్రాలు అందించారు. సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వద్దకు వెళ్లి ఈ వినతిపత్రాలను వారికి అందజేశారు. 99 సంవత్సరాల లీజు పేరిట నామమాత్రపు అద్దెకు మున్సిపల్ ఆస్తులను ఇచ్చే అంశంపై పునరాలోచించి, తీర్మానాన్ని ఈ సమావేశంలోనే ఆమోదించాలని అభ్యర్థించారు. సీపీఎం నాయకులు జగన్, షెక్షా తదితరులు పాల్గొన్నారు.

మీకోసంలో ఆరు ఫిర్యాదులు

తలుపుల : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆరు ఫిర్యాదులు అందినట్లు తహసీల్దార్ శివయ్య తెలిపారు. మండల ప్రత్యేకాధికారి ఎస్ వీ ఎన్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కే పోలప్ప, హౌసింగ్ ఏఈ కులచంద్రారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి, పుష్పావతి, ఏఓ రమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చందన తదితరులు పాల్గొన్నారు.


'బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం'

తనకల్లు : బిల్లులు చెల్లించక పోతే ఆత్మహత్యలే శరణ్యమంటూ మండలంలోని కోటపల్లి పంచాయతీకి చెందిన పలువురు రైతులు సోమవారం మీకోసం కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాలు అందించారు. 2014 సంవత్సరంలో సమగ్ర నీటి యాజమాన్య పథకం కింద (ఐడబ్ల్యూఎంపీ) వాటర్ షెడ్‌లో మంజూరైన ఫారంపాండ్లను అప్పట్లో యంత్రాలతో చేసుకోవడానికి అనుమతి ఇచ్చారన్నారు. వాటిని అలాగే పూర్తి చేశామని గ్రామస్థులు బయారెడ్డి, నారాయణరెడ్డి, నరసింహులు, శివరామిరెడ్డి తదితరులు తెలిపారు. ఇందుకోసం రూ. 4.70 లక్షలు ఖర్చు అయిందని, వాటి బిల్లులు కోసం నాటి నుంచి నేటి వరకు అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నా.. పట్టించుకునే నాథుడే లేరన్నారు. దీంతో తాము తీసుకొచ్చిన అప్పు వడ్డీలతో కలిపి మోపుడైందన్నారు. వడ్డీ వ్యాపారులు తమను వేధిస్తున్నారని, వెంటనే బిల్లులు చెల్లించాలని లేదంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు మీకోసంలో వినతి పత్రాలు అందించారు. ఈ విషయాన్ని పరిశీలించిన తహసీల్దార్ ఎంపీడీఓకు వినతి పత్రాన్ని అందించారు. పనులు జరిగింది ఐడబ్ల్యూఎంపీ వాటర్‌షెడ్ పరిధిలో కావడంతో సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీనిచ్చారు.

145 నూతన పింఛన్ల మంజూరు

నల్లచెరువు : మండలంలోని 11 పంచాయతీలకు సంబంధించి 145 మందికి కొత్తగా పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ మక్బుల్ బాషా పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ నల్లచెరువు మేజర్ పంచాయతీ మినహా మిగిలిన పంచాయతీల్లో మంగళవారం నుంచి నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమణమ్మ

కదిరిటౌన్ : తనకల్లు మండలం సీజీ ప్రాజెక్టుకు చెందిన రమణమ్మ విషపుగుళికలు మింగి సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రమణమ్మ భర్త, బావ అన్నదమ్ములు. వారు గొడవ పడటంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషపు గుళికలు మింగి అపస్మారక స్థితిలో పడి పోయింది. ఆమెను గమనించి 108 వాహనంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

శ్మశాన వాటికను ఆక్రమించారు

కదిరిటౌన్ : కదిరి మండలం కాళసముద్రం గ్రామంలో మైనార్టీల శ్మశాన వాటికకు కేటాయించిన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన షేక్ బాషు, టీ శ్రీనివాసులు, టీ చెంద్రాయుడు, మునెప్ప ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నారని సర్పంచు ఇంద్రప్రసాదరెడ్డి, మైనార్టీలు పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కదిరి తహసీల్దార్ పీవీ రమణకు మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. వారిపై ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. తహసీల్దార్ వెంటనే స్పందించారు. సర్వేయర్, వీఆర్ఓలు వెళ్లి కొలతలు వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీల సంఘం అధ్యక్షుడు ఇటికెల ఇలియాజ్, బికారీసాబ్, బాష, ఫక్రొద్దీన్, మౌలాసాబ్, రహం తుల్లా, షేక్షావలి, ఖాదర్‌బాష, దాదు, ఆలాంవలి, ఖాసీంపీరా, షాకీర్, దాదాపు 100 మంది మైనార్టీలు పాల్గొన్నారు.

ఆంధ్రాబ్యాంక్ బ్రాంచి మేనేజర్‌గా
శంకరయ్య బాధ్యతల స్వీకరణ



మేనేజర్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

తనకల్లు : మండల పరిధిలోని కొక్కంటిక్రాస్‌లో ఉన్న ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా శంకరయ్య సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ రవీంద్రనాయక్ బదిలీపై కర్నూలు జిలాకు వెళ్ళారు. ఆయన స్థానంలో మహారాష్ట్రలో పనిచేస్తున్న శంకరయ్యను ఇక్కడికి బదిలీ చేయడంతో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొక్కంటిక్రాస్‌కు చెందిన పలువురు ఆయనకు పూల మాలలు వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొక్కంటిక్రాస్‌కు చెందిన మాతాబ్, రవి, పలువురు గ్రామస్థులు తదితరుల పాల్గొన్నారు.

తోటి సిబ్బంది సహకారంతోనే ఉన్నతస్థాయి



రిటైర్డ్ ఉద్యోగిని సన్మానిస్తున్న ఆర్టీసీ డీఎం సూర్యనారాయణ

కదిరిఅర్బన్ : నిజాయితీ, నిస్వార్థంతో చేసిన సేవలతో పాటు తోటి సిబ్బంది సహకారం తనను ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దోహదం చేశాయని ఆర్టీసీ మెకానికల్ విభాగపు సూపర్‌వైజర్ టీడీ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పదవీ విరమణ చేసిన ఆయనను స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక డిపో ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ హరిమోహన్, సీనియర్‌అసిస్టెంట్ శోభారాణి, సిబ్బంది జయచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రాజారెడ్డి, చంద్రశేఖర్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సీవీ రమణ, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

గాండ్లపెంట(కదిరిఅర్బన్) : గాండ్లపెంట మండలం కటారుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ ఇటీవల జరిగిన కౌన్సెలింగ్‌లో వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. పాఠశాలలో పని చేస్తున్న సరళ, రవీంద్రరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామిరెడ్డి, బయపరెడ్డి, వెంకటరమణ బదిలీ అయ్యారు. వీరిని దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాహిర్‌వలి, నారాయణస్వామి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దోమలు పెరిగాయి

- పారిశుధ్యం గురించి పట్టించుకోరా?
- ఫాగింగ్ చేయడం లేదు
- కౌన్సిల్ సమావేశంలో సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సురయాబాను



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

కదిరి : పట్టణంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత పేరుకుపోయింది... దోమలు అధికమయ్యాయి... దోమకాటు వల్ల ప్రజలు రోగాలబారిన పడుతున్నారు... అయినా ప్రజల గురించి పట్టించుకోరా అంటూ మున్సిపల్ కౌన్సిలర్లు శానిటేషన్ సిబ్బందిని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సురయాబాను అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌన్సిలర్ రాజశేఖర్‌రెడ్డి, జిలాన్, జగన్, శివశంకర్‌నాయక్, అమీనాబీ మాట్లాడుతూ... పట్టణంలో చెత్తను రోడ్డుపైన వేసినా పట్టించుకోరని, అది పేరుకుపోయి దుర్వాసన వస్తోందని, దోమలు అధికమవుతున్నాయన్నారు. అలాగే డ్రైనేజీల్లో మురునీరు నిలిచి దోమలు వృద్ధి చెందాయన్నారు. దోమకాటుతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ఫాగింగ్ మిషన్లు ఎన్ని ఉన్నాయి? అవి ఎక్కడ ఉన్నాయి? ఎక్కడైనా ఫాగింగ్ చేశారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యంగా ఫాగింగ్ చేసేవారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే మున్సిపాల్టీలో అవుట్ సోర్సింగ్ సిబ్బందిలో అనేక మంది పేర్లు రికార్డుల్లో ఉన్నా.. పనిచేసేవారు సగం మందే అన్నారు. దీని పై మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ల సమస్య ఉందని, వారికోసం ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకం తమ పరిధిలో లేదని, ఏజన్సీ వారు నియమించారన్నారు. తాను ఇక్కడకు రాకనే నియమించుకున్నారన్నారు. పట్టణంలో రోడ్లు పైన చెత్త వేయకుండా ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించేందుకు ఆటోలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేశామన్నారు. వీటి కొనుగోలు కోసం అజెండాలో కోరగా ఇంత వరకు అనుమతి లేదన్నారు. మున్సిపాల్టీలో తాగునీరు కలుషితం అవుతోందని, ఎక్కడ పైపులు లీకేజీ కాకుండా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు. సైదాపురంలోని పాఠశాలలో 60 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని, తగినంత మందిని నియమించాలని స్థానిక కౌన్సిలర్ శివ శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ హామీనిచ్చారు. అలాగే పవిత్రమైన వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయులు కొట్టుకోవడంపై చర్యలు ఏమి తీసుకున్నారంటూ కౌన్సిలర్ రాజశేఖర్‌రెడ్డి ప్రశ్నించగా.. ఇద్దరు ఉపాధ్యాయులకు చార్జీ మెమో జారీ చేశామని, ఉన్నతాధికారులతో విచారణ సాగిస్తామని కమిషనర్ తెలిపారు. తన వార్డు సమస్యలపై ఎన్ని సార్లు కౌన్సిల్ మీట్‌లో చెప్పినా ఏమాత్రం పట్టించుకోక పోవడంతో తాను బాయ్‌కాట్ చేస్తున్నానని కౌన్సిలర్ మైనుద్దీన్ వెళ్లిపోయారు.

ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ వసంత, డీఈ వెంకటరమణ, మేనేజర్ లక్ష్మీదేవమ్మ, ఆర్ఓ వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



కదిరిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

కదిరిఅర్బన్ : ప్రజా సమస్యలపైన సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. నాయకులు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. అనంతరం ప్రజలతో కలసి కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ కార్యదర్శి వేమయ్యయాదవ్ మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు 15 రోజుల నుంచి ఇంటింటా సీపీఐ కార్యక్రమంలో భాగంగా ప్రతి నివాస గృహాన్ని సందర్శిస్తూ.. వారి నుంచి సమస్యలను ఫిర్యాదుల రూపంలో స్వీకరించినట్లు తెలిపారు. పట్టణంలో నిరుపేదలు మురికివాడల్లో, గుడిసెల్లో , గుడారాలు వేసుకుని దుర్భరమైన జీవితం గడుపుతున్నారని, వారందరికి నివేశ స్థలాలు చూపాలన్నారు. రేషన్‌కార్డులు, వితంతు, వికలాంగు, వృద్ధాప్య ఫించన్ల కోసం ధరఖాస్తు చేసుకుని ఏళ్లు కావస్తున్నా మంజూరుకాలేదన్నారు. అనంతరం పలు సమస్యలపై తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందజేశారు. తహసీల్దార్ పీవీ రమణ మాట్లాడుతూ తాను ఈమధ్యనే బాధ్యతలు స్వీకరించానని, వీటిపై విచారణ చేసి, నెల రోజుల్లో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కదిరప్ప, లియాఖత్, టీఎండీ ఇలియాజ్, మనోహర్, ముబారక్, భాస్కర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లులో...

ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయానికి తలుపులు మూసి, కార్యాలయం ఎదుట బైఠాయించారు. వెంటనే అర్హులందరినీ ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వాలని కోరారు. ఇంటింటికి నిర్వహించిన కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను ప్రస్తావించారు. వీరికి మద్దతుగా సీపీఎం నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చౌడప్ప, గోవిందు, రెడ్డెప్ప, నరసింహులు, కొండయ్య, రవి, సీపీఎం నాయకులు రమణ, వెంకటరమణ, శివన్న తదితరులు పాల్గొన్నారు.

తలుపులలో...

ప్రజా సమస్యలపై సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి తలుపులు వేసి మీకోసం కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ముందుగా మూడు రోడ్ల కూడలి నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఎల్ వీ రమణ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు పది రోజుల నుంచి మండలంలో ఇంటింటా సీపీఐ కార్యక్రమం నిర్వహించి, ప్రజా సమస్యలను ఫిర్యాదు రూపంలో తీసుకున్నామన్నారు. అనంతరం ప్రత్యేకాధికారి, తహసీల్దార్ , ఎంపీడీఓకు ఫిర్యాదులను అందించారు. సీపీఐ నాయ కులు ఈశ్వరయ్య, హాసన్, కొండయ్య, సిద్దయ్య, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం కోసమే రెయిన్‌గన్‌ల వాడకం : మాజీ ఎమ్మెల్యే

మడకశిర టౌన్: వర్షాభావ నేపథ్యంలో రైతుల పంటలు కాపాడడానికి రెయిన్‌గన్‌ల ద్వారా తడిని అందిస్తామంటూ కేవలం ఆర్భాటం చేస్తున్నారని, రెయిన్‌గన్‌ల వాడకం అధికార పార్టీనాయకులకు ఆదాయం కోసమేనని మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.మంచి నీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మంచి నీళ్లనుఅం దించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు అంగుళం పంటను ఎండనివ్వమంటున్నారన్నారు. రెయిన్ గన్‌లు సమస్యకు పరిష్కారం కాదన్నారు.

ఘనంగా పదవీ విరమణ సన్మానం



గంగమ్మను సన్మానిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

అగళి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆఫీ స్ సబార్డినేటర్‌గా పనిచేస్తున్న గంగమ్మ పదవీ విరమణ పొం దారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ లక్ష్మమ్మ, జడ్పీటీసీ శైలజారామక్రిష్ణయాదవ్, తహసీల్దార్ హను మంత రాయప్ప, స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కుమారస్వామి తదితరులు హాజరయ్యారు. నరసింహమూర్తి అధ్యక్షతన వక్తలు మాట్లాడుతూ గంగమ్మ సుదీర్ఘకాలంగా 26 సంవత్సరాలకు పైబడి ఎంపీడీఓ కార్యాలయం పనిచేశా రన్నా రు. గంగమ్మ సేవలు మరువ లేనివన్నారు. అనంతరం గంగమ్మ ను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమం లో ఎంఈఓ గోపాల్, ఆర్‌డబ్ల్యు ఎస్ఏఈ సంతోష్, వైస్ ఎంపీపీ కవితామల్లేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

డీలర్లకు సిమ్‌ల పంపిణీ

అమరాపురం: ప్రభుత్వ చౌకధాన్యపు డిపోల డీలర్లకుసోమ వారం తహసీల్దార్ రామశేఖర్ ఎయిర్‌టెల్ సిమ్‌లను పంపిణీ చేశారు. గతంలో ఎఫ్‌పీ షాపులలో బియ్యం పంపిణీ చేసేందుకు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సక్రమంగా పనిచేయకపోవడంతో డీలర్లు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ఎట్టకేలకు సక్రమంగా సర్వర్ పనిచేసే విధంగా చర్య లు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమం లో ఎస్ఐ వెంకటస్వామి, ఎంపీడీఓ రామారావు, ప్రత్యేకాధికా రులు తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారాం అందించేందుకు నూతన పరికరాలు

అమరాపురం: చిన్నారుల్లో పోషకలోపాలు గుర్తించి వారికి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారాలను అందజేసేందుకు నూ తన పరికరాలు అందిస్తున్నామని సీడీపీఓ ఇందిరా దేవి పేర్కొ న్నారు. సోమవారం మండల కేంద్రంలోని హేమా మండల సమాఖ్య కార్యాలయంలో కార్యకర్తలతో సీడీపీఓ మా ట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శ్యామల, జ్యోతిలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంకిత భావంతో గుర్తింపు

గుడిబండ: తన వృత్తిని సక్రమంగా నిర్వర్తిస్తే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ మద్దనకుంటప్పలు పేర్కొన్నారు. మండలంలోని ఎస్. రాయాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరి యన్న పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుడు కరియన్న సక్రమంగా విధులు నిర్వర్తించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎన్‌హెచ్‌రాయుడు, ఎం ఈఓ శివన్న, గ్రామస్థులు రామతమ్మన్న, నాగేంద్రప్ప, ఇస్మా యిల్, వాజేంద్ర, ఎంపీటీసీ బోజరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధితోనే యాదవులకు సమాజంలో సముచిత స్థానం

పావగడ:యాదవకుల బాంధవుల విద్యాభివృద్ధితోనే సమా జంలో అందరిలా సముచి స్థానం పొందవచ్చని చిత్రదుర్గం రిటైర్డ్ కమిషనర్, మాజీ ఎంపీ కోదండరామయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్ఎస్‌కే సముదాయ భవనంలో జరిగిన యాదవ విద్యార్థుల ప్రతిపురస్కారాల పంపిణీ కార్యక్ర మాన్ని జ్యోతి వెలిగించి మాట్లాడారు. యాదవకులస్థులు పూర్వి కుల్లా కట్టుబాట్లకు కట్టుబడి ఆడపిల్లల విద్యలో వెనుకం జవేయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఆధునిక సమా జంలో విద్య ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళల్లో ముఖ్యంగా ఉందని యాదవనందస్వామీజీ పేర్కొన్నారు.

పార్టీ పటిష్టంగా ఉంటేనే భవిష్యత్ : ఎమ్మెల్సీ

మడకశిర టౌన్:పార్టీ అభ్యున్నతి కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లాపనిచేయాలని, పార్టీ ఎంత పటిష్టంగా ఉంటే అంత భవిష్యత్ ఉంటుందన్న విషయాన్ని గుర్తెరగాలని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. సోమవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో తెలుగుదేశం పార్టీ బూత్‌కమిటీ ఏర్పాటు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మ ద్దనకుంట ఈరన్నతో కలిసి ఎమ్మెల్సీ మాట్లాడారు. ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మాట్లాడుతూ గడ్డ పరిస్థితులు ఎదురైనా దీటుగా ఎదుర్కొని రాష్ట్రాన్ని అభి వృద్ధికి పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబుకు అందరం అండగా ఉండి పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నా రు. కార్యక్రమంలో జడ్పీ టీసీలు శ్రీనివాస మూర్తి, వీఎం పాండురంగప్ప, జిల్లా ఉపాధ్యక్షులు వీఎం నారాయణరెడ్డి, చైర్‌పర్సన్ శరణ్యసుబ్బరాయుడు, పట్టణా ధ్యక్షుడు మనోహర్, వైస్ చైర్మన్ పూలతోట పరమేష్, ఎంపీపీ బొజ్జప్ప మండల కన్వీనర్ రామాంజనేయులు, హనుమప్ప, శివరు ద్రప్ప, మద్దన కుంటప్ప, కుమారస్వామి,మాజీ చైర్మన్‌ప్రకాష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి

అందరికి ఇళ్లు సద్వినియోగం చేసుకోండి : చైర్‌పర్సన్

మడకశిర టౌన్: ప్రభుత్వ ఉద్యోగులైనా, సంవత్సరానికి రూ.6 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు సైతం ఇళ్ళ, మరుగుదొడ్ల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని, అందరికి ఇళ్ల అందరికి మ రుగుదొడ్లు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శరణ్యసుబ్బరాయుడు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వ హించారు. కమిషనర్ సంపం శ్రీనివాసులు, కౌన్సిలర్లు పా ల్గొన్నారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభు త్వ ఉద్యోగులు కూడా అందరికి ఇళ్ల పథకానికి దరఖాస్తులు చేసుకో వచ్చని ఈడబ్ల్యుఎస్, ఎల్ఐజీ, ఎంఐజీ శ్రేణులకు ప్రభు త్వం అర్హత ఉన్నవారికి ఇళ్లు మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో రాజీవ్‌గాంధీ సర్కిల్‌తో పాటు మరో చోట రూ.14. 32 లక్షలతో పబ్లిక్ మరు గుదొడ్ల నిర్మాణం చేప ట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పూలతోట పరమేష్, మాజీ చైర్మన్ ఓబన్న, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ శరణ్య

తాగునీటి కోసం మహిళల నిరసన

అగళి: మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామానికి చెందిన మ హిళలు తాగునీటి సమస్య పరిష్కరించాలని సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ముట్టడించారు. పది నెలలుగా తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని ఈ విషయమై పలుమార్లు ఎంపీడీఓ కార్యాలయంలో విన్నవించామన్నారు. సమస్య తీర్చా లంటూ భీష్మించి కూర్చున్నారు. చివరకు పోలీసులు రంగప్ర వేశం చేసి అధికారులతో చర్చించారు. పర్యవేక్షకులు నరసింహ మూర్తి, స్పెషలాఫీసర్ సర్దిచెప్పడంతో మహిళలు శాంతిం చారు. కార్యక్ర మంలో రంగమ్మ, లక్ష్మమ్మ, గౌరమ్మ, నాగమ్మ, పాతమ్మ, నన్నలిం గప్ప, ఎంపీటీసీ స్టూడియో శ్రీనివాస్‌గౌడ, మాజీ డీలరు మం జునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండల పరిధిలోని హలుకూరు గ్రామం లోని ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమ్యను పరిష్క రిం చాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం మహిళలు నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన మహిళలు మం జుళ, విజయమ్మ, తిప్పమ్మ, అమ్మాజక్క తది తరులు మా ట్లాడుతూ గత మూడు నెలలుగా తీవ్రతాగునీటి సమస్య నెలకొందన్నారు. దీంతో వ్యవసాయ బోర్లను ఆశ్ర యి స్తున్నామని వాపోయారు. సంబంధిత అధికారులు స్పం దించి సకాలంలో తాగునీటిని అందించేందుకు కృషి చేయాలన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



మహిళలకు సర్దిచెబుతున్న అధికారులు, పోలీసులు

మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై ర్యాలీ

అమరాపురం: మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై స్థానికప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచిర్యాలీగా బయలుదేరి పట్టణ పురవీ ధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బస్టాండు ఆవ రణలో మానవ హారం నిర్వహించారు. ఈ నెల 1 నుం చి సెప్టెంబర్ 8వ తేది వర కు టీకాలువేసే కార్యక్ర మంలో పాల్గొనాలన్నారు.మొత్తం 1200 మం ది విద్యార్థులకు 6 టీంల ద్వారా టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

అగళి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది హెల్త్ సూపర్ వైజర్ అనుసూయమ్మ ఆధ్వర్యంలో ఎం ఆర్ వ్యాక్సిన్‌పై సో మవా రం ర్యాలీనిర్వహించారు. మానవహారం నిర్వహించారు. ఏఎన్ఎంలు సుశీలమ్మ,హెల్త్ అసిస్టెంట్‌చంద్రప్ప,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండ: . 9 సంవత్సరాల నుంచి 15లోపు వయస్సు ఉన్న పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేయడం వల్ల ఆరో గ్యంగా ఉంటారని వైద్యాధికారిణి ఉష, ఎంపీహెచ్ఈఓ ఉమా పతిలు పేర్కొన్నారు. సోమవారం మండల కేం ద్రమైన గుడిబండలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు.

రొళ్ల: మీజిల్స్ రుబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను రక్షిం చేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీనిర్వహించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

మట్కా నిర్వహిస్తే సమాచారాన్ని అందించండి

మడకశిర రూరల్: మట్కాపై ఉక్కుపాదం మోపుతామని ఎస్ఐ లింగన్న తెలిపారు. సోమవారం సాయంత్రం ఆమిదాల గొంది గ్రామంలో దాడులు నిర్వహించి రామదాసప్పను అదు పులోకి తీసుకుని అతని నుంచి మట్కా చీటీ లు, రూ.5050ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామా లలో ఎక్కడైనా మట్కా, జూదం నిర్వహిస్తే వారి సమాచారాన్ని అందిం చాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయండి

అగళి: మండలంలో గడ్డి కేంద్రాలు ఏర్పాటుచేయాలని రైతు సంఘం కార్యవర్గ సభ్యుడు కల్లప్ప సోమవారం మీ కోసం కార్యక్రమంలో విన్నవించారు. మండలంలో గడ్డి కేంద్రాలు ఏర్పాటుచేసి పాడిపశువుల ఆకలిని తీర్చాలని స్పెషలాఫీసర్ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ హనుమంతరా యప్పలకు వినతి పత్రం అందజేశారు.

క్రీడా సామగ్రి పంపిణీ

అగళి: మండల కేంద్రంలోని అగళి జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని 14 కాంప్లెక్స్‌లకు సోమవారం క్రీడాసామగ్రి పంపిణీ చేసినట్లు ఎంఈఓ గోపాల్, ప్రధానో పాధ్యాయుడు సాయిప్ర సాద్ తెలిపారు. కాంప్లెక్స్ సెక్రెటరీ మధూ డప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడి మృతి

పావగడ: పట్టణంలోని అగ్రిగోల్డ్ పార్కు వద్ద నివసిస్తున్న లోకేష్‌కుమార్ సోమవా రం తెల్లవారుజామున విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. ముగదాళ్లబెట్ట గ్రామానికి చెందిన సోమాచారి కుటుంబం పట్టణం లోనివాస ముంటోంది. కుమారుడు లోకేష్‌కుమార్ (18) వేకువజామునే మేకలకు మేత కోసం దుకు వెళ్లిన సందర్భంగా చీకటిలో విద్యుత్ తీగలు కనబడక ప్రమాదవశాత్తు తీగలు తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు తండ్రి సోమాచారి తెలిపారు. ఈ మేరకు పావగడ సీఐ మహేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తున్నట్లు తెలిపారు.

ప్రమాదాలపై అవగాహన

మడకశిర అర్బన్: మండల పరిధిలోని కదిరేపల్లి క్రాసులో సోమవారం సాయంత్రం ఎస్ఐ కేఎం లింగన్న రోడ్డు ప్రమాదాలపై ప్రయాణికులు, ప్రజలకు అవగాహన కల్పిం చారు. నెంబరు ప్లేట్లు లేని బైకుల యజమా నులకు నెంబర్ ప్లేట్ల ప్రాముఖ్యతను తెలియజేశారు.

సంక్షేమ పథకాల సాధనకు సీపీఐ ధర్నా

మడకశిర అర్బన్: ప్రజలకు మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు కోసం సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం ని ర్వహించారు. సీపీఐ తాలూకా ఇన్‌చార్జ్ పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హు లైన వారందరికి పింఛన్లు, మరుగు దొడ్లు వంటి వాటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూ కా కార్యదర్శి టీ.శంకర్, ఆయేషా, పవన్ కుమార్, నరసమ్మ,రామకృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోండి

రొళ్ల: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్ వాడీ కేంద్రాలలోకల్పిస్తున్న సౌకర్యా లను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ వీఎం పాండు రంగప్ప, సీడీపీఓ ఇందిరా దేవి తెలిపారు. సోమవారం మండల పరి షత్ కార్యాలయంలో యూనిఫారం దుస్తు లు, పిల్లల వేయింగ్ మిషన్, స్నేక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మానా యక్, ఎంపీడీఓ సరస్వతీ, సర్పంచు ముం తాజ్, ఎంపీటీసీ నాగరత్నమ్మ, వీఆర్ఓ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల ఆక్రమణదారులపై చర్యలు

పెనుకొండ టౌన్ : మండలంలోని అమ్మవారిపల్లి గ్రామ సమీపంలో చౌడేశ్వరీ అమ్మవారి, నిడి మామిడమ్మ ఆలయ భూములను ఆక్రమించిన వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హసీనాసుల్తానా పేర్కొన్నారు. సోమవారం సీపీఐ నాయకులు, ప్రజలు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా ఆలయ భూముల అంశాన్ని ఆమె దృష్టికి తెచ్చారు. అపెందర్‌సింగ్‌నుంచి ఎలాంటి స్పందన రాలేదని మరో రెండు నోటీసులు జారీచేయనున్నట్లు ధర్నాలో నాయకులకు తెలిపారు.

ముగిసిన ఆరాధనోత్సవాలు

పెనుకొండ : పెనుకొండ పట్టణంలోని కొండాపురంలో వెలసిన శ్రీలక్ష్మీకాంత తీర్థుల బృందావనంలో స్వామివారి 423వ ఆరాధనోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిసాయి. గత మూడు రోజులుగా స్వామివారికి ప్రత్యేక పూజలు భక్తులకు తీర్థప్రసాదా లు, అన్నసంతర్పణ నిర్వహించారు. పురుషోత్తమాచారి శ్రీమద్ భాగవతా ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. కర్నాటక, ఆంధ్ర నుంచి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. నిర్వాహకులు పాలూరి క్రిష్ణమూర్తి, కల్లూరావు, శ్రీనివాసాచార్, తదితరులు హాజరయ్యారు. లక్ష్మీ కాంత తీర్థుల క్యాలెండర్లను విడుదల చేశారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు



సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

రొద్దం : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. 20మందికి పూలు, పళ్లు, పసుపు కుంకుమ సమర్పించారు. సూపర్‌వైజర్ పుష్పలత, అంగనవాడీ కార్యకర్తలు హసీనా, అనీత, అరుణ, జలనాగవేణి, లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

- బూత్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయండి : ఎమ్మెల్యే బీకే

పెనుకొండ : రాబోవు ఎన్నిలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ స్థాయి నుంచి విస్తృతంగా ప్రచారం చేస్తూ వ్యక్తిగత విభేధాలు మరిచి పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం ఆర్అం డ్‌బి అతిథిగృహలో బూత్ కమిటీ ఏర్పాట్లపై నియోజవర్గానికి చెందిన ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారం చేపట్టి మూడేళ్ల పాలనలో ప్రజా సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయన్నారు. పెనుకొండ కొండపైకి రోడ్డు నిర్మాణాకి రూ.15కోట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. నియోజకరవ్గంలో 241పోలింగ్‌బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కియో పరిశ్రమకు నవంబర్‌లో భూమి పూజ నిర్వహించ వచ్చన్నారు. కొండపైకి రోడ్డు, విద్యుత్, మంచినీటి సరఫరా, ఆర్చ్ నిర్మాణ పనులు పూర్తయిన తరువాత అత్యంత వైభవంగా కనీవినీ ఎరుగని రీతిలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. అనంతరం మండలాలవారీగా నాయకు లతో ఎమ్మెల్యే విడివిడిగా సమీక్ష నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీకే పార్థసారథి

మంచినీటి కోసం మహిళల ధర్నా

రొద్దం : రాచూరు గ్రామంలో నీటి సమస్య తీర్చాలని మహిళలు హుస్సేన్‌పురం, పెనుకొండ రోడ్డుపై శనివారం ధర్నా చేపట్టారు. వారం రోజులుగా గ్రామంలో నీరులేక పలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై బైఠాయిం చడంతో వాహన రాకపోకలు స్థంభించాయి. ఈ విషయాన్ని ఈఓఆర్డీ నసీమాకు ఫోన్‌లో తెలి యజేశారు. సమస్యను పరిష్కరిస్తామన్నారు.



ఖాళీబిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

న్యాయం చేయండి

పెనుకొండ : మడకశిర నియోజకవర్గం బ్యాడిగెర పంచాయతీ నడి గుంటనపల్లి గ్రామానికి చెందిన సర్వే 168/3లో 28సెంట్ల భూమి తన వంశ పారంపర్యంగా అనుభవిస్తున్నానని కొందరు ఆభూమిని ఆక్రమించుకున్నా రని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ రామ చంద్రప్ప భార్య రాజేశ్వరమ్మ, ఆర్డీఓ రామ్మూర్తికి వినతి పత్రం అందించారు. సోమ వారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో డివిజన్‌లోని వివిధ మండలాల రెవెన్యూ సమస్యలపై వినతులు అందాయి.

ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా

పెనుకొండ : ఎస్సీవ ర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దన్న, పోతులయ్య, నారాయణ, తిప్పన్న, అంజినప్ప, రవి, తదితరులు ధర్నా చేపట్టారు. నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు.

వర్షం కోసం రామదండు

రొద్దం : పి.రొప్పాల గ్రామానికి చెందిన రామదండు భక్తులు వర్షం కోసం భజనలు చేస్తూ సోమవారం గ్రామాలకు బయలుదేరారు. పెద్దమంతూరు, చెరుకూరు, తదితర గ్రామాల్లో భజనలు చేస్తూ పర్యటించారు. అంతేకాకుండా సాయంత్రం వరకు అఖండ రామభజన నిర్వహిస్తున్నట్లు రామదండు భక్తులు తెలిపారు.

సీపీఐ ధర్నా

పెనుకొండ : తెలుగుదేశం ప్రభుత్వం మూడేళ్ల పాలనను పేద ప్రజలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ ఇచ్చిన హామీలను మరిచి పేదలకు అన్యాయం చేస్తుందని అర్హులందరికీ ఇంటి పట్టాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో పేద ప్రజలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సోమవారం సీపీఐ నా యకులు శ్రీరాములు, కిష్టప్ప, జనార్దన్ రెడ్డి, వెంకటరాముడు, రామ్మోహన్ ఆధ్వర్యంలో వందలాది మంది పేద మహిళలు పార్టీ జెండాలు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు.

గోరంట్ల రూరల్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా సీపీఐ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను సేకరి స్తూ వాటి పరిష్కారం కోసం సీపీఐ జిల్లా కార్య దర్శి అమీన, మండల కార్యదర్శి గోపాలా చారి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.

పలు చోట్ల ఘనంగా పదవీ విరమణ వీడుకోలు సభలు









సోమందేపల్లి, రొద్దం, గోరంట్లరూరల్, పెనుకొండ మండలాల్లో బదిలీ, పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగులను సన్మానిస్తున్న సిబ్బంది

సోమందేపల్లి : చాలకూరు ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీఅయిన ఉపాధ్యాయులకు స్థానికులు సోమవారం ఘనంగా సన్మానించారు. హెచ్ఎం వహీదాఖానం అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఎంఈఓ ఆంజనేయులునాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సప్ప, పాఠశాల చైర్మన్ నాగభూషణంరెడ్డి, గ్రామ పెద్దలు నేతప్ప, నాగప్ప తదితరులు హాజరయ్యారు. ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువలతో సత్కరించారు. సోమందేపల్లి ఉన్నత పాఠశాలలో కూడా బదిలీ అయిన ఉపాధ్యాయులను హెచ్ఎం శేషగిరిరావు అధ్యక్షతన సన్మానం జరిగింది.

రొద్దం : కల్లుకుంట గ్రామ ప్రాథమిక పాఠాశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన గిరీష్ స్వామికి సోమవారం గ్రామస్థులు సన్మాన కార్యక్రమం చేపట్టారు. పూలమాలలువేసి దుశ్శాలువలతో సత్కరించారు. పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : స్థానిక పీహెచ్‌సి ఎంపీడీఓ కార్యాలయాల్లో మెడికల్ ఆఫీసర్ రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి లింగప్పల పదవీవిరమణ సందర్భంగా వేర్వేరుగా జరిగిన వీడుకోలుసభలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ రమేష్ బాబు దంపతులను గోరంట్ల ఆరోగ్య వైద్య సిబ్బంది సన్మా నించి సత్కరించారు. ఆయన చేసిన సేవలను వారు కొని యాడారు. ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ బండి రాజా, డా.ప్రతాప్, పలువురు ప్రభుత్వ వైద్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో మండలపరిషత్ కార్యవర్గం కార్యదర్శి లింగప్ప దంపతులను ఘనంగా సన్మానించారు. అధికారులు ఆయన సేవలను కొనియాడారు. ఎంపీటీసీ నిమ్మలయువశేఖర్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, డీఎల్‌పీఓ శ్రీని వాసులు, ఎంపీడీఓ ఆజాద్‌లు, తహసీల్దార్ మసూద్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్‌లో : కురుబ వాండ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సోమవారం వీడుకోలు సమావేశం నిర్వహించారు. హెచ్ఎం నాగసేనారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ, రాజేశ్వరీలకు ఎంపీఈఓ ఆంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరుణ దేవుని కరుణ కోసం ..

గోరంట్ల రూరల్: వర్షాభావంవల్ల గోరంట్ల మండలంలో కొంత కాలంగా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొనడంతో బూదిలిలో వరు ణ దేవుని కరుణ కోసం మహిళలు పూజలు చేస్తున్నారు. ఆరు రోజులుగా ఉపవాసదీక్షలతో కప్పకు గుడివద్ద పూజలుచేసి గ్రామ వీధుల్లో ఊరేగిస్తూ వరుణుడి కరుణ కోసం పాటలు పాడుతూ భజనలు చేస్తు న్నారు. భక్తి శ్రద్దలతో మహిళలు పాల్గొని గ్రామ గ్రా మాలు తిరుగుతున్నారు. పూర్వం పెద్దలు కప్పను ఊరేగిస్తూ పూజ లు చేస్తే వర్షాలు వచ్చి పల్లె పాడి పంటలతో సస్యశ్యామలం అవు తాయని వారి నమ్మకం.

గుమ్మయ్యగారిపల్లిలో నాగప్రతిష్ఠ వేడుకలు



అశ్వత్థ కట్టకు పూజలు చేస్తున్న పురోహితులు

గోరంట్ల రూరల్ : గుమ్మయ్య గారిపల్లిలో చౌటంక వద్ద నాగప్రతిష్ట వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పురోహి తులు భాస్కరతా రానాథ్ శర్మ, మేఘనాథ్ శర్మల ఆధ్వర్యంలో అశ్వర్థకట్టపై రాగి, వేప చెట్లకు వివాహం చేయించి నాగప్రతిష్ట గావించారు. గాదె రామచంద్రప్ప దంపతుల ఆధ్వ ర్యంలో పలు హోమాలు, నవగ్రహ శాంతి అన్న దానం చేపట్టారు. కార్యక్రమంలో పలువురు భక్తులు హాజరయ్యారు.

అదృశ్యమైన విద్యార్థినిని

అప్పగించిన పోలీసులు

గోరంట్ల రూరల్ : మండలంలోని పాలసముద్రం గ్రామానికి చెందిన విద్యా ర్థి అదృశ్యం కాగా పోలీసులు గాలించి విద్యార్థిని తల్లిదండ్రులకు సోమవారం అప్పగించారు. తల్లిదండ్రులు మందలించడంతో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి జూలై 28న అదృశ్యమైంది. సోమవారం ఇన్‌చార్జ్ సీఐ హరినాథ్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు విద్యార్థిని తల్లిదండ్రులను అప్పగించారు. తహసీల్దార్ మసూద్‌అలి ముందు ఆమెను బంధువులకు స్వాధీన పరుస్తూ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. కాగా పాలసముద్రంలో ఇటీ వల ప్లాస్టిక్ బియ్యం అమ్ముతున్నారని నాగేం ద్ర దుకాణంలో స్వాధీన పరుచు కున్న మూడు బస్తాల బియ్యాన్ని సీఐ పరిశీలించారు. నాగేంద్ర హిందూపురంలోని హోల్‌సేల్ దుకాణంలో సేకరించినట్లు తెలుపగా వాటిని పరిశీలించిన సీఐ మంచి బియ్యంగా నిర్ధారించారు. అనంతరం సీఐ, ఎస్ఐలు హిందూపురం రహదారిలో వెహికల్ చెకింగ్ చేస్తూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

రైతులు ఈక్రాప్ బుకింగ్‌కు సహకరించాలి

బుక్కపట్నం: మండల వ్యాప్తంగా పంటలను ఈక్రాప్ బుకింగ్ చేయడానికి రైతులు, ఎంపీఈఓలకు సహకరించాలని ఏఓ తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఓ మాట్లాడుతూ ఇప్పటికే ఎంపీఈఓలు గ్రామాల్లో ఈక్రాప్ బుకింగ్ చేస్తున్నారన్నారు. దాదాపు 8 వేల హెక్టార్లలో పంటవివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతి రైతు తమపంటను నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. తప్పనిసరిగా ఎంపీఈఓలకు సహకరించాలని కోరారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె

ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

- అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె

ఓబుళదేవరచెరువు (అమడగూరు) : ప్రజలకు అధికారులు ఇబ్బందులు కల్గిస్తే సహించే ప్రసక్తే లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి తహసీల్దార్ ఎల్.రెడ్డి, ఎంపీడీఓ చంద్రారెడ్డి, జడ్పీటీసీ ఉమా దేవీ, ఎంపీపీ వెంకటరమణమ్మ తదితరులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని లేకుంటే అలాంటి అధికారుల పై చర్యలు తప్పవన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వ గృహాలు సత్వరమే పూర్తి అయ్యేలా చూడాలని గృహనిర్మాణశాఖ అధికారికి ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, ఆ పథకాలను ప్రజలలోకి విధిగా అధికారులు తీసుకెళ్ళాలన్నారు. అర్హులైన రైతులకు అందరికి ఇన్‌పుట్ సబ్సిడి , భీమా పరిహారం సకాలంలో అందేలా చూడాలని బ్యాంకర్లు, వ్యవసాయ అధికారిణి కవితారాణితో పేర్కొన్నారు. అంతకు ముందు జడ్పీఉన్నత పాఠశాలలో తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులతో పాటు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హరి మృతి పార్టీకి తీరని లోటు..

- సంతాప సభలో ఎమ్మెల్యే పల్లె
- ఎమ్మెల్యే రూ. 2 లక్షలు, శ్యాంబాబు రూ. 50 వేలు సాయం ప్రకటన..

ఓబుళదేవరచెరువు (అమడగూరు) : టీడీపీ సీనియర్ నాయకులు , మాజీ కన్వీనర్ దొడ్డెం హరి మృతి పార్టీకి తీరని లోటు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం హరి సంతాప సభ మండల కేంద్రంలో నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన హరి గుండెపోటుతో మృతి చెందాడని , అతని మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. హరి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆ కుటుంబానికి రూ. 2 లక్షలు ఆర్థిక సాయం అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే అతని ఇద్దరు పిల్లలను చదివిస్తామనిపేర్కొన్నారు. జిల్లా తెలుగుయువత నాయకులు శ్యాంబాబు నాయుడు తన వంతుగా ఆ కుటుంబానికి రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు అతని మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ ఉమాదేవీ, ఎంపీపీ వెంకటరమణమ్మ, మాజీ కన్వీనర్ కమ్మలసుబ్బయ్య, జిల్లా తెలుగుయువత నాయ కులు శ్యాంబాబు, శ్రీనివాసరెడ్డి, క్రిష్ణారెడ్డి, ఈసీ వెంకటేష్, టీఎన్ ఎస్ఎఫ్ రామాంజినేయనాయుడు తదితరులు పాల్గొన్నారు.


బిల్లులు ఇవ్వకపోతే ఎలా బతకాలి..

- ఎంపీడీఓ ముందు వాపోయిన ఇనగలూరు వాసులు

ఓబుళదేవరచెరువు : నాలుగు వారాలు చేసిన కరువు పనుల బిల్లులు ఇంత వరకు రాలేదు. ఇలాగైతే ఏమి తిని , ఎలా బతకాలి అంటూ ఇనగలూరు ఎస్సీ కాలనీ వాసులు సోమవారం ఎంపీడీఓ కావలి నాగరాజు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు నరసమ్మ, గంగులమ్మ, సీతమ్మ తదితరులు మాట్లాతూ తమ కాలనీలో మరుగుదొడ్ల కావాలని ఎన్నో మార్లు విన్నవించుకున్నా ఇంత వరకు మంజూరు చేయలేదన్నారు. వీటికితోడు కాలనీలో ఉన్న మంచినీరు బోరులో నీరు రావడం లేదు. బోరు వద్దకు వెళ్ళి నీరు తెచ్చుకుంటున్నాము. మాబోటి ముదుసలులు నడచి వెళ్ళి తెచ్చుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. మా సమస్యను పరిష్కరించాలంటూ ఎంపీడీఓతో వాపోయారు.

రాలని చినుకులు

దాటుతున్న అదును
వేరుశనగ పంటపై సన్నగిల్లుతున్న ఆశలు



ఎండుముఖం పడుతున్న పంట

పుట్టపర్తిరూరల్: వర్షాధార పంటలపైనే ఆధారపడిన రైతన్నల ఆశలు అడియాశల వుతున్నాయి. ఖరీఫ్ సీజన్ అదును దాటు తున్నా వరుణుడు కనికరం చూపలేదు. వేరు శనగపంట జూన్ లేదా జూలై మొదటివారంలో పంట పెడితేనే దిగుబ డులు బాగా ఉంటాయన్నది రైతుల అభిప్రాయం. ఇప్పటి వరకు వర్షపుచినుకుల జాడ లేదు. పదిరోజులుగా మేఘాలు ఊరిస్తున్నాయే తప్ప వర్షం రావడం లేదు. ఫలి తంగా ఆకాశంవైపు చూడటమే అన్నదాతల వంతైంది. నియోజక వర్గ వ్యాప్తంగా 1.20 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటను సాగు చేయాల్సి ఉండగా, ఇంత వరకు కేవలం 10 శాతం రైతులు మాత్రమే పంటను పెట్టారు. ఈ నెలాఖరిలోపు వర్షం పడితే వేరు శనగపంటను పెట్టడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. ఆ తరువాత వర్షం వచ్చినా ఫలితం ఉండదన్నారు. ఇప్పటికే సాగు చేసి నా, ఆ మొక్కలు ఇప్పటికే వాడుపట్టాయి. కొం దరు వేరుశనగ స్థానంలో కందిపంట వైపు చూస్తున్నారు. మరికొందరు రైతులు ఈసారి కూడా గడువు ముంచుకొస్తుందేమోనని ఆందోళనకు గురవుతున్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకా తప్పనిసరి

పుట్టపర్తి: మీజిల్స్, రుబెల్లా నివారణకు ప్రత్యేకంగా ఎంఆర్ టీకా లు ఇస్తున్నామని, బాలబాలికలందరూ టీకా వేయించుకోవాలని డాక్టర్ నాగరాజునాయక్ పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గణేశ్ సర్కిల్ వరకు ఈ మేరకు ర్యాలీ చేపట్టారు. 9నెలలు-15 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది గోవిందమ్మ, నాగమ్మ, రమణ, లక్ష్మీ దేవి, గోపి, అజీజ్‌ఖాన్, మురళి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పుట్టపర్తిరూరల్: చిన్నారులందరికీ తప్పకుండా ఎంఆర్ టీకా వేయించాలని వైద్యాధికారిణి డాక్టర్ నివేధిత పేర్కొన్నారు. దీనికి సం బంధించి గోడపత్రికలను ఆమె సోమవారం వెంగళమ్మచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విడుదల చేశారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖలీల్‌ఖాన్, హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్‌బాను, స్టాఫ్‌నర్స్ విద్యారాణి, లాబ్ టెక్నీషియన్ శంకర్, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

కొత్తచెరువులో:-తల్లిదండ్రులు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి నెహ్రూసర్కిల్ వరకు సోమవారం ర్యాలీ చేపట్టారు. ఆగష్టు 1 మంగళవారం నుంచి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కంబగిరిస్వామి, నరసింహులు, ఆశావ ర్కర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

బుక్కపట్నం: మండలంలోని 9నెలలు-15 సంవత్సరాల్లోపు బాలబాలికలకు ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ సుని ల్ తెలిపారు. సోమవారం వైద్య సిబ్బంది ఎంఆర్ టీకాపై బుక్కపట్నంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం నుంచి విడతలవారీగా టీకా వేస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది రామ్మోహన్ చౌదరి, షఫి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు విద్యార్థుల ఘన సన్మానం



బదిలీ ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

ఓబుళదేవరచెరువు : సాధారణంగా పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలీ అయితే పాఠశాల సిబ్బంది సన్మానించడం సాధారణం. అయితే ఉపాధ్యాయుల మంచితనంతోనే విద్యార్థులు సొంత ఖర్చులతో బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన సంఘటన సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలితో పాటు పలువురు ఉపాధ్యాయులు , ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో బదిలీ అయ్యారు. దీంతో పదోతరగతి విద్యార్థులు పాఠశాల సిబ్బంది కంటే ముందే ఉపాధ్యాయులను సన్మానించాలని నిర్ణయించారు. బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు అనశూయాదేవీ, ఉపాధ్యాయులు రవీంద్ర, నాగరత్నమ్మ, వెంకటలక్ష్మీదేవీ, మదుబాబు, రిజ్వానుల్లాఖాన్, గౌస్‌ఖాన్, బాలనరసింహ, రవిచంద్ర, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుగుణమ్మలకు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. విద్యార్థిని, విద్యార్థులు తమ పట్ల చూ పిన అభిమానాలు మరువలేమన్నారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు చిన్నప్పయ్య, విజయభాస్కర్, పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ : నల్లమాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. సోమవారం హెచ్‌ఎం భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాలకు ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. పీడీ అయూబ్‌ఖాన్, విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలు నేర్పించి రాష్ట్ర స్థాయిలో పోటీలలో గెలిపించారన్నారు. ఉపాధ్యాయులకు అందరికి పూల మాలలు, దుశ్శాలువలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న లక్ష్మీదేవమ్మ సోమవారం పదవీ విరమణ పొందారు. తహసీల్దార్ వసంతకుమార్, ఎంపీడీఓ రఘునాథగుప్తా, సూపరింటెండెంట్ నాగసు బ్బయ్య, పంచాయతీ, ఎన్‌ఆర్ ఈజీఎస్ సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ సీపీఐ ర్యాలీ, ధర్నా

ఓబుళదేవరచెరువు : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ మండల శాఖ సోమవారం ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించింది. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి మున్నా మాట్లాడుతూ పది రోజుల పాటు మండల వ్యాప్తంగా ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో ప్రజా సమస్యలు గుర్తించామన్నారు. ప్రధానంగా ఫించన్లు, ఉపాధి బిల్లులు, గృహనిర్మాణాలు తదితర సమస్యలను ప్రజలు తమ దృష్టికి తెచ్చారన్నారు. అర్హులైన వారికి న్యాయం జరగలేదని విమర్శించారు.

ఎమ్మార్పీఎస్‌కు కాంగ్రెస్ సంఘీభావం



సంఘీభావం తెలుపుతున్న కోటా సత్యం

పుట్టపర్తిరూరల్: ఐదురోజులుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మా ర్పీఎస్ నాయకులు నిరాహారదీక్ష చేస్తున్న నేపథ్యంలో సోమవారం డీసీసీ ప్రెసిడెంట్ కోటా సత్యం సంఘీభావం తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ హనుమాన్ సర్కిల్‌లో రిలేనిరా హార దీక్షలు చేస్తున్ననాయకులకు మద్దతిస్తు డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యం, సామకోటి ఆది తమ సంఘీభావం తెలిపారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం నేర్పుతామ న్నారు. కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ నాయకులు రామయ్య, కౌన్సిలర్ సాయి, కాలేజి తిప్పన్న, ఎస్టీడీ నరసింహులు, ఓబిలేశు, కీరు ఓబిలేశు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

కొత్తచెరువు: ఊరూరా పశుగ్రాస కేంద్రాలపై ఐకేపీ కార్యాలయంలో రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని వివిధ పంచాయతీల్లో 102 ఎకరాల్లో పశుగ్రాస సాగు కోసం 97 మంది రైతులను ఎంపిక చేశామన్నారు. గడ్డి పెంపకానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి నిధులు మంజూరవుతాయన్నారు. ఎకరాలో సాగు చేసే రైతుకు రూ.10 వేలు గుత్త చెల్లించడం జరుగుతుందన్నారు.

డ్రైవర్లకు అవగాహన

పుట్టపర్తి: డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే వాహనాన్ని నడపవద్దని ఎస్ఐ వెంకటేశునాయక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గణేశ్ సర్కిల్‌లో వాహనాల తనిఖీ చేప ట్టా రు. నిబంధనలు పాటించని వాహనదా రుల కు జరిమానా విధించడంతో పాటు కౌన్సిలింగ్ ఇచ్చారు. అధికలోడు వేసిన వాహనదారులను మందలించారు.

విద్యుత్ షాక్‌తో జార్ఖండ్‌వాసి మృతి

నల్లమాడ : మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఆర్ రామాపురం, తిప్పయ్యగారిపల్లి గ్రామాల మధ్య పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులు చేపడుతుండగా అజయ్ (23) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మ తుల కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తుండగా ఈ విషయం తెలుసుకోకుండా విద్యుత్ సరఫరా చేయ డంతో జార్ఖండ్ వాసి అజయ్ మృతి చెంది నట్లు సమాచారం. సంబంధిత కాంట్రా క్టర్, విద్యుత్ అధికారులు కానీ దీన్ని గోప్యం గా ఉంచి, పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు.

చిన్నారులందరికి ఎంఆర్ టీకాలు వేయించండి

రాప్తాడు: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులందరికి తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలని వైద్యాధికారి అనిత తెలిపారు. మీజిల్స్, రుబెల్లా టీకాలపై సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గ్రామ వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ... గతంలో చిన్నారులకు టీకాలు వేయించినా ప్రస్తుతం కూడా టీకాలు వేయించాలన్నారు. చిన్నారులు ఆరోగ్య రక్షణకు ఈ టీకా చాలా ఉపయోగకరమన్నారు.

ఆత్మకూరులో: మండల కేంద్రంలో సోమవారం మీజిల్స్, రుబెల్లాపై మండల వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించారు. పిల్లల ఆరోగ్యానికి వ్యాక్సిన్ ఎంతో అవసరమని వైద్యాధికారి పంకజాక్షి తెలిపారు.

కూలీల సమస్యలు పరిష్కరించాలి

కనగానపల్లి: ఉపాధిహామీ పథకం కింద పనులు చేపట్టినా సాంకేతిక సమస్య వల్ల కూలీలకు బిల్లులు అందలేదని, క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం సిబ్బందితో సమావేశమై బిల్లులపై చర్చించారు. కూలీల ఖాతాలకు ఆధార్‌నెంబర్ అనుసంధానం కాకపోవడంతో సమస్య తలెత్తిందని ఏపీఓ జయమ్మ వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈసీ ప్రసాద్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఘనంగా మహాశక్తి సమాఖ్య వార్షికోత్సవ సభ

చెన్నేకొత్తపల్లి: టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న మహాశక్తి సమాఖ్య 5వ వార్షికోత్సవ సభ సోమవారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా సంస్థ ఛైర్మన్ మేరీ, బబ్లూ గంగూలీ మాట్లాడుతూ...ఈ ఏడాది 19,907 మందికి బోనస్ పంపిణీ చేశామన్నారు. అనంతరం సొసైటీ శిక్షణపై సభ్యులకు అవగాహన కల్పించారు. చెన్నేకొత్తపల్లి, రామగిరి, రొద్దం మండలాల్లోని సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన పోలీసులు

ఆత్మకూరు: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సోమవారం స్థానిక పోలీసులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. మొక్కల పెంపకంలో పోలీసులు బాధ్యత ఉండాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో కస్తూరిబా ఎస్ఓ లలిత, ఏఎస్ఐ గోపాల్, జమిందార్ తిమ్మరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచి మార్కులు సాధిస్తే నగదు ప్రోత్సాహం

ఆత్మకూరు: జిల్లాపరిషత్ పాఠశాలలో మంచి మార్కులు సాధించే విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని అందిస్తామని కర్నూలు మెడికల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ భవానిప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో సోమవారం 10వ తరగతిలో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన మల్లేసు అనే విద్యార్థికి రూ. 10 వేలు నగదును భవాని ప్రసాద్ అందజేశారు. వచ్చే సంవత్సరం నుంచి రెండో స్థానంలో మార్కులు సాధించిన వారికి రూ. 5 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబులమ్మ, కిష్టప్ప, పీఈటీ రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

మీకోసంలో వినతుల వెల్లువ

రాప్తాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంలో 40 వినతులు అందాయి. పించన్ల కోసం 33, ఇన్‌పుట్ సబ్సిడీ కోసం 4, రేషన్‌కార్డుల కోసం 2, ఉపాధి హామీ బిల్లుల కోసం ఒక అర్జీ అందాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గురుమూర్తి, ఎంపీడీఓ శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం గోపాల్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో పలు వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆదినారాయణ, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు శంకర్‌రెడ్డికి ఘన వీడ్కోలు

అనంతపురం అర్బన్: ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్‌కళాశాలలో వాణిజ్య విభాగాపు అధ్యాపకుడు శంకర్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన సోమవారం పదవీ విరమణ పొందారు. దీంతో కళాశాల డ్రామా హాల్‌లో ఆయనకు ప్రిన్సిపాల్ రంగస్వామి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి సేవలను పలువురు కొనియాడారు.

12న జిల్లా స్థాయి చిత్ర గీతాల పోటీలు

బుక్కరాయసముద్రం : స్థానిక వెలుగు కార్యాలయంలో అమ్మానాన్న సొసైటీ అధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లాస్థాయి చిత్రగీతాల పోటీలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు సాలెవేముల బాబు పేర్కొన్నారు. సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సినీ దర్శకులు, కళాతపస్వి, దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత కే విశ్వనాథ్ దర్శకత్వం వహించిన సినీ గీతాల పోటీలును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన పదిమంది గాయకులకు కే విశ్వనాథ్ చేతులు మీదుగా అవార్డులుతో పాటు మెమొంటో అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 8లోగా 9866082152 నెంబర్‌ను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 1

బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి : మంత్రి

రామగిరి: ప్రతి గ్రామంలో బూత్‌స్థాయి నుంచి టీడీపీని బలోపేతం చేయాలని స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. సోమవారం రామగిరిలోని టీడీపీ కార్యాలయంలో...నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ప్రత్యేకించి బూత్‌కమిటీల ఎంపికపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...బూత్‌కమిటీల ఎంపిక ఎలా ఉండాలి, ఏవిధంగా పనిచేయాలనే అంశాలను వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 270 బూత్‌లకు కన్వీనర్, సభ్యులను ఎన్నుకోవాలని సూచించారు. ప్రతి వందమంది ఓటర్లకు ఓ కన్వీనర్, సభ్యులను ఎంపిక చేయాలన్నారు. కమిటీల ఎంపికలో అన్ని వర్గాలకు ప్రాధాన్యమిస్తూ పార్టీ కోసం పని చేసే వారినే భాగస్వాములను చేయాలన్నారు. ఈ కమిటీల ఎంపిక రెండురోజుల్లో పూర్తీ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఎన్నుకున్న ప్రతిసభ్యుడు పార్టీ సభ్యత్వ నెంబరు, సెల్‌నెంబర్‌ను కూడా అప్‌లోడ్ చేయాలన్నారు. సీఎం చంద్రబాబు పార్టీ అనుబంధ కమిటీల ఎంపికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని, నాయకులు దీనిపై ప్రత్యేక దృష్టి ఉంచి కమిటీల ఎంపికను త్వరగా పూర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామ్మూర్తినాయుడు, రంగయ్య, ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, సుబ్బరాయుడు, సర్పంచ్ శ్రీనివాసులు, పరంధామయాదవ్, ముత్యాలు, ముత్యాలమ్మ, కుంటిమద్ది ఇటిక నల్లప్ప, పేపర్ శ్రీనివాసులు, గుర్రం శీనా, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

రిజిస్ట్రేషన్ల భారం..!

నేటి నుంచి పెరిగిన ధరలు అమలు.. 10 నుంచి 20శాతం వరకు పెంచిన వైనం

అనంతపురం వైద్యం : జిల్లాలో భూముల విలువను పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పెంచిన రిజిస్ట్రేషన్ల ధరలను ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి తీసుకు వస్తుండటంతో గత మూడు రోజులుగా రిజిస్ట్రేషన్ల కార్యాలయాలు క్రయ, విక్రయాదారులతో కిక్కిరిసిపోయాయి. అయితే ప్రస్తుత నిబంధనలు మేరకు ప్రస్తుత ధరకు రేట్లతో పోలిస్తే 10 నుంచి 20 శాతం పెంచినట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో అనంతపురం జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో 12, హిందూపురం జిల్లా రిజిస్టర్ కార్యాలయ పరిధిలో 9 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటిన్నంటిలోనూ ఆగస్టు 1వతేది నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వస్తున్నాయని. తెలియడంతో ఈనెల28, 29,31 వతేదిల్లో జిల్లాలోని అన్ని కార్యాలయాల్లోనూ అధిక సంఖ్యలో క్రయ, విక్రయాలు జరిగాయి. అనంతపురం, హిందూపురం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో గత మూడు రోజులుగా సుమారు 3000 వరకు రిజిస్ట్రేషన్లు జరగ్గా.. సుమారు రూ.4నుంచి 5కోట్లు వరకు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు ఆశాఖ అధికారులు తెలియజేశారు. వాస్తవంగా 10 నుంచి 20శాతం వరకు పెంచాలని భావించిన అధికారుల.. అధికంగా పెంచితే రిజిస్ట్రేషన్లు తగ్గిపోయి ప్రభుత్వ అదాయానికి గండి పడే అవకాశం ఉండటంతోనే నామాత్రంగా పెంచినట్లు ఆశాఖలో పనిచేసే అధికారుల ద్వారా వినిపిస్తున్న సమాచారం. ఏది ఏమైనా ఆగస్టు 1 నుంచి పెంచిన ధరలు అమల్లోకి రానుండటంతో క్రయ, విక్రయాలు పెరిగి అధిక ఆదాయం రావడం విశేషం.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ

రాప్తాడు: గ్రామాల్లోని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లికార్జున డిమాండ్ చేశారు. ఇంటింటికి సీపీఐ కార్యక్రమం ముగిసిన సందర్భంగా గ్రామాల్లోని సమస్యల పరిష్కారం కోసం సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో ఎక్కువగా తాగునీటి సమస్యఉందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ నాగభూషణంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగరాజు, వీరనారప్ప, రఘురామయ్య, వెంకటనారాయణ, దుర్గా, పెద్దన్న, రవీంద్ర, తులసి, తిమ్మారెడ్డి, సీపీఐ నాయకులు చలపతి, మౌలాలి, శామ్, నాగరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లికార్జున

ఆత్మకూరులో: తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. గ్రామాల్లో అత్యధికంగా పంట నష్టపరిహారం అందలేదని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామక్రిష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూరులో: గ్రామాల్లో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నాయకులు సోమవారం ధర్నా చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. పదేళ్లుగా వరుస కరువుతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐకేఎస్ నియోజకవర్గ కార్యదర్శి మహదేవ పేర్కొన్నారు. అనంతరం ఏఈ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

పదవీ విరమణ గురువులకు ఘనసన్మానం

రాప్తాడు: మండలంలోని బండమీదపల్లి, గొందిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలల్లోని పదవీ విరమణ పొందిన గురువులకు సోమవారం ఘనంగా సన్మానించినట్లు మండల విద్యాధికారి మల్లికార్జున తెలిపారు. బండమీదపల్లి ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, గొందిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలోని గణిత ఉపాధ్యాయుడు ఆదినారాయణను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారని తెలిపారు.

కనగానపల్లిలో: మండలంలోని ముత్తవకుంట్ల జిల్లాపరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పదవీవిమరణ పొందిన వేణుగోపాల్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. తగరకుంటకు చెందిన వేణుగోపాల్ మండలంలోని పలు పాఠశాలల్లో పనిచేశారు. ముత్తవకుంట్ల పాఠశాలలో కూడా కొన్నేళ్లుగా సేవలందించి పదవీవిరమణ పొందారు. దీంతో పాఠశాలలో వేణుగోపాల్ దంపతులను ఉపాధ్యాయులు, ఎంఈఓ అరుణమ్మ, సరిపూటి సూర్యనారాయణ, సర్పంచ్ ఆంజనేయులు, ముకుందనాయుడు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

నేడు వసతి గృహం ప్రారంభం

కనగానపల్లి: మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల వసతిగృహాన్ని మంత్రి పరిటాల సునీత మంగళవారం ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ రజనీప్రియ తెలిపారు. జేఈ నాగరాజు, సర్పంచ్ బాలయ్య, మాదినేని సుబ్రహ్మణ్యం, చల్లా సోములు ప్రారంభోత్సవ ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఆదర్శపాఠశాలలో వసతిగృహ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ జోగి అంజినప్ప, ఎంపీపీ సరిపూటి పద్మగీత, ప్రధాన కార్యదర్శి పూజారి రాజాకృష్ణ, డైరెక్టర్ సంజీవరాయుడు, రాము కోరారు.

చెన్నేకొత్తపల్లిలో: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐసీడీఎస్ కార్యాలయాన్ని మంగళవారం మంత్రి పరిటాల సునీత చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని టీడీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ అంకే అమరేంద్ర, జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, ప్రధానకార్యదర్శి చందమూరు విజయ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు మంత్రి సీకే పల్లికి చేరుకుని భవనాన్ని ప్రారంభిస్తారని, కావున ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రామగిరి ఎంఈఓగా రాజశేఖర్

రామగిరి: మండల విద్యాశాఖాధికారిగా రాజశేఖర్‌కు బాధ్యతలు అప్పగించినట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఈయన ప్రస్తుతం సీకే పల్లి ఎంఈఓగా పనిచేస్తున్నారు. రామగిరి ఎంఈఓ రవినాయక్ ఎస్ఎస్ఏకు బదిలీపై వెళ్లడంతో రాజశేఖర్‌కు పూర్తీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నియామక ఉత్తర్వులు అందినట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఈయన బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

10న రాఘవేంద్రస్వామి విజయం నాటక ప్రదర్శన

అనంతపురం టౌన్ : రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని మొదటిరోడ్డులోని మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠంనందు రాఘవేంద్రస్వామి నాటక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సోమవారం ఈనెల 8, 9, 10వ తేదీల్లో ఆరాధనోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం నగరంలోని లలితకళాపరిషత్ నందు కళాకారులతోపాటు, మఠం సభ్యులు నాటకానికి సంబంధించి ప్రాక్టీస్ నిర్వహించారు.

నేడు జీవో 279పై నిరసనగా మానవహారం

అనంతపురం కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం జీవో 279 అమలుకు చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ....మంగళవారం నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు సీఐటీయూ నగర కార్యదర్శి గోపాల్ సోమవారం తెలిపారు. జీవో అమలుపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె కూడా చేశామన్నారు. దీంతో ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపిందన్నారు. జీవో 279కు సంబంధించి టెండర్లు పిలువబోమని హామీ ఇచ్చిందన్నారు. అయితే సదరు హామీకు నీళ్లొదులుతూ....మళ్లీ టెండర్ల ప్రక్రియను కొనసాగిస్తున్నారన్నారు. దీంతో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.... మంగళవారం సప్తగిరి సర్కిల్‌లో మానవహారం నిర్వహించి నిరసన తెలుపుతున్నామని తెలిపారు. అదేవిధంగా 4, 7 తేదీల్లో కూడా దశల వారీగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ఆంధ్రజ్యోతి
శింగనమల
మంగళవారం 01, ఆగస్టు 2017
13
|శింగనమల |నార్పల |బుక్కరాయసముద్రం |గార్లదిన్నె |యల్లనూరు |పుట్లూరు|

ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

నార్పల: మండల కేంద్రంలో సోమవారం బీసీ సంఘం నాయకుడు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన ఎస్‌వీహెచ్ చందు, డీ స్వతంత్రియ, ఏ గాయిత్రిలను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఎంబీబీఎస్‌లో నార్పల విద్యార్థులు సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. రాబోవు రోజుల్లో డాక్టర్లుగా నిరుపేద ప్రజలకు సేవలు చేస్తూ పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కిష్టయ్య, ఎస్‌ఐ రాంప్రసాద్, ఈఓఆర్డీ సాల్మన్, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కొండమీదరాయుడు సన్నిధిలో భన్వర్‌లాల్

బుక్కరాయసముద్రం: ఇక్కడి దేవరకొండపై వెలసిన శ్రీ కొండమీద రాయుడు స్వామిని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ భన్వర్‌లాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. దేవరకొండపై ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రావణ మాసంలో జరిగే ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి.. స్వామి వారి చిత్ర పటం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండపై.. కొండమీద రాయుడు దేవాలయం చాలా అద్భుతంగా ఉందన్నారు. అనంతరం ఆలయకమిటీ సభ్యులు దేవరకొండపైకి భక్తులు రావడానికి చాలా ఇబ్బందిగా ఉందని, ఉన్న మట్టి రోడ్డు వర్షాకాలంలో దెబ్బతింటోందన్నారు. కొండపైకి రోడ్డు మార్గం కోసం ముఖ్యమంత్రి రూ.3 కోట్లు మంజూరు చేశారని, జిల్లా కలెక్టర్ వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉందని, దాన్ని త్వరగా క్లియర్ చేయడానికి సహకరించాలని భన్వర్‌లాల్‌కు వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ తప్పకుండా కలెక్టర్‌తో మాట్లాడి తనవంతు సహకారం అందజేస్తానన్నారు. ఆయన వెంట జేసీ రమామణి, ఆర్డీఓ మలోల, తహసీల్దార్ రామక్రిష్ణయ్య ఉన్నారు.

ఇళ్లులేని పేదలకు పట్టాలివ్వాలి

గార్లదిన్నె: మండలంలో ఇళ్లులేని పేదలందరికీ ఇళ్ల పట్టాలిచ్చి, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు నిర్మించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సభ్యుడు కిష్ట డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాగన్న, రమణ, నాగేశ్వరరావ్, లక్ష్మి, యోగమ్మ పాల్గొన్నారు.

మీకోసంలో 15 వినతులు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంలో 15 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ గోపాల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, వ్యవసాయాధికారి శ్రీనాథ్‌రెడ్డి, ఎంఈఓ చంద్రానాయక్ సురేంద్ర, ఐసీడీఎస్‌ఐ సూపర్‌వైజర్ నాగేశ్వరి పాల్గొన్నారు.

నార్పలలో : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో 13 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీధర్‌బాబు తెలిపారు. అత్యధిక మంది ఎన్టీఆర్ ఇళ్లు, రేషన్‌కార్డులపై అర్జీలు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోనాయక్, ఈఓఆర్డీ సాల్మన్, ఐకేపీ ఏపీఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

నబీరసూల్ కుటుంబాన్ని పరామర్శించిన వెలుగు సిబ్బంది


బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న వెలుగు సిబ్బంది

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని నీలంపల్లి గ్రామానికి చెందిన వెలుగు హిందీ సీఆర్టీ నబీరసూల్ రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం వెలుగు కార్యాలయం సిబ్బంది, చైతన్య మండల సమాఖ్య డ్వాక్రా సంఘాల ప్రతినిధులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి, చంద్రన్న బీమా పథకం కింద రావాల్సిన నగదును అందజేశారు. ఏపీఎం నారాయణస్వామి మాట్లాడుతూ నబీరసూల్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసేవారన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ రమేష్, డీపీఎం సత్యానారాయణ, ఎస్‌పీపీ రామిరెడ్డి, లక్ష్మీదేవి, శ్రీదేవి, చంద్రకళ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం పంపిణీ

నార్పల: స్థానిక మసీదుకట్ట వీధిలో ఈశ్వరమ(35) అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఐకేపీ ఏపీఎం శివకుమార్ చంద్రన్న బీమా కింద తక్షణ సాయం రూ.5 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. నడిమిదొడ్డి గ్రామంలో రాధ(23) అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో బీమా మిత్రులు శారద, పద్మావతి పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై ర్యాలీ

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలో సోమవారం వైద్య సిబ్బంది, ఎంపీడీఓ, పాఠశాల విద్యార్థులు మీజిల్స్, రూబెల్లా నివారణపై ర్యాలీ చేపట్టారు. వైద్యాధికారి దయాకర్, ఎంపీడీఓ ప్రదీప్ మాట్లాడుతూ ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రేణుకమ్మ, సాంబశివమ్మ, అశ్వత్థమ్మ, రత్నమ్మ, పద్మా, నాగలక్ష్మి, సీహెచ్‌ఓ సీమా పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో అధిక దిగుబడులు


రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

గార్లదిన్నె: ప్రత్యామ్నాయ పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు రైతులకు సూచించారు. గార్లదిన్నెలోని గురుచరణ్ అనే రైతు పొలంలో సాగుచేసిన డబ్ల్యూ-42 అనే కొత్త రకం పెసర పంటను సోమవారం ఆచార్య విస్తరణ సంచాలకులు కే రాజారెడ్డి, ఏరువాక ప్రధాన శాస్త్రవేత్తలు సంపత్‌కుమార్, రామసుబ్బారెడ్డి, వ్యవసాయాధికారి శ్రీనాథ్‌రెడ్డి పరిశీలించారు. వారు మాట్లాడుతూ కరువు పరిస్థితుల్లో ప్రధాన పంట వేరుశనగతో పాటు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. డబ్ల్యూ-42 రకం పెసర పంట 90 రోజులకు వస్తుందన్నారు. ప్రస్తుతం క్వింటా పెసులు రూ.8 వేలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమిస్తాం

నార్పల: ఎస్సీ వర్గీకరణ సాధించే వరకూ ఉద్యమిస్తామని ఎంఆర్‌పీఎస్ నాయకుడు పెద్దన్న పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పీఎస్ నాయకులు రిలే దీక్షలు చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. దళితులను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు హనుమంతు, ఓబిలేసు , రామాంజి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరుణయాగం

గార్లదిన్నె: వర్షాలు సకాలంలో కురిసి అన్నదాతలు, ప్రజలు సఖసంతోషాలతో జీవించాలని మర్తాడు గ్రామం శివాలయంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి చేపట్టిన వరుణ యాగం సోమవారం మూడో రోజుకు చేరుకుంది. చివరిరోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వరుణయాగంలో పాల్గొన్నారు. పురోహితులు ఉదయం శివుడికి గంగపూజ, పాలాభిషేకం చేశారు. మహాన్యాసపారాయణ, సహస్ర ఘట్టాభిషేకం, వరుణహోమం, రుద్రహోమం, బలిపూర్ణాహుతి, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు.


శివలింగానికి జలాభిషేకం చేస్తున్న అర్చకులు

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

బుక్కరాయసముద్రంలో : ప్రజా సమస్యలు పరిష్కారించాలని సీపీఐ అధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆ పార్టీ నాయకులు ముట్టిడించారు. సోమవారం సీపీఐ నేతలు ప్రజా సమస్యల పరిష్కరించాలని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. సీపీఐ మండల కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ 20 రోజులుగా మండలంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం చేపట్టి ప్రజల నుంచి సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు బండి రామక్రిష్ణ, శ్రీనివాసులు, వెంకట్రాముడు, హరిక్రిష్ణ, మర్రిస్వామి, తిరుపతయ్య, రసూల్, రాజు, కుళ్లాయప్ప, కర్ణా, ఆంజనేయులు, రామాంజనేయులు, బంగారప్ప, చిన్నతిరుపతయ్య, ఆనంద్, భాస్కర్, చింతమోహన్, బాషా, ఆరుణ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

శింగనమలలో : ప్రజా సమస్యల పరిష్కారంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి బీ గోపాల్ విమర్శించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజాసమస్యల పరిష్కారానికి ముట్టడి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చెన్నప్పయాదవ్, పోతన్న, ఓంకార్, నారప్ప, మధు, రామాంజనేయులు, వెంకటరెడ్డి, బొజ్జన్న, కలమ్మ, ఓబులపతి పాల్గొన్నారు.

పుట్లూరులో : భూమిలేని బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికీ ప్రభుత్వం వెంటనే భూమి ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ పుల్లన్నకు అందచేశారు. కార్యక్రమంలో పెద్దయ్య, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

గార్లదిన్నెలో: ప్రజా సమస్యలు పరిష్కరించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా సభ్యుడు ప్రసాద్ మండిపడ్డారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇంటింటా సీపీఐ కార్యక్రమం చేపట్టి సమస్యలను తెలుసుకున్నామన్నారు. ధర్నాలో మండల కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, నాగమ్మ, ఏఐటీయూసీ కార్యదర్శి వెంకటేశు, రాముడు, రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



శింగనమలలో ర్యాలీగా వస్తున్న సీపీఐ నాయకులు, పుట్లూరులో ధర్నా చేస్తున్న దృశ్యం

నెంబర్‌లేని వాహనాలు సీజ్ చేస్తాం

● రోడ్డు సేఫ్టీ నోడల్ అధికారి కాశీం సాహెబ్

బుక్కరాయసముద్రం : జిల్లాలో నెంబర్‌లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తామని రోడ్డు సేఫీ నోడల్ అధికారి, డీఎస్పీ కాశీం సాహెబ్ హెచ్చరించారు. ఇటీవల కాలంలో అనంతపురం-తాడిపత్రి రహదారిలో రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృత్యువాతపడ్డారన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు నోడల్ అఫీసర్‌తో పాటు ప్రత్యేక బృందాన్ని సోమవారం మండలానికి పంపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తాడిపత్రి రోడ్డులోని వాహనాలను ఆపి విచారణ చేపట్టారు. డీఎస్పీ మాట్లాడుతూ అనంతపురం-తాడిపత్రి రోడ్డులోని నాలుగు కిలో మీటర్ల వరకు డేంజర్ జోన్‌గా గుర్తించామని వాహనాలు ఓవర్‌టేక్ చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నివేదిక ఇచ్చారు. రోడ్డు నిర్మాణంలో తప్పులు ఉన్నట్లు గుర్తించారు. వాహనాలు రద్దీ కూడా ఎక్కువగా ఉండడంతో తరుచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు.

సీపీఎం కమిటీ సమావేశం విజయవంతం చేయండి

శింగనమల: సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశం, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. సోమవారం స్థానిక సోమవారం స్థానిక రామస్వామి దేవాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఆగస్టు 10, 11, 12వ తేదీల్లో అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, శ్రీనివాసులు, భాస్కర్, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

తరిమెల (శింగనమల): మండలంలోని తరిమెల జిల్లాపరిషత్ పాఠశాలలో బదిలీ అయితన 13 మంది ఉపాధ్యాయులకు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. సోమవారం గ్రమ పెద్దలు తరిమెల రంగారెడ్డి, కోటేశ్వరరెడ్డి, క్రిష్ణారెడ్డి ,రంగారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, హెచ్‌ఎం, 12 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు


నిందితుల అరెస్టును చూపుతున్న ఎస్‌ఐ

గార్లదిన్నె: మండల పరిధిలోని కొప్పలకొండ గ్రామంలో ఆదివారం రాత్రి పేకాటస్థావరంపై దాడి చేసినట్లు ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. అందిన సమాచారం మేరకు గ్రామంలో పేకాట స్థావరం దాడిచేసి 19 మందిని అరెస్టు చేసి, రూ.80310 స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

నేడు గంగమ్మకు పూజలు

నార్పల: మండల కేంద్రంలో గంగమ్మ తల్లికి మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తున్నామని ఆలయ పూజారి తెలిపారు. వర్షాలు కురవాలని రైతులు పంటలతో బాగుండాలని పూజలు, జంతు బలులు అమ్మవారికి సమర్పించి వేడుకుంటామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గార్లదిన్నె: మండల కేంద్రంలోని స్థానిక గార్లదిన్నెలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాలు మేరకు పెనకచెర్ల కొత్తపల్లి గ్రామానికి చెందిన రాము, గార్ల దిన్నెకు చెందిన ఆంజనేయులు ద్విచక్ర వాహనాల్లో ఇద్దరు ఎదురెదురుగా ఢీకొన్నారు. ప్రమాదంలో ఇద్దరూ గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలి

శింగనమల: మండల వ్యాప్తంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల బిల్లులు వెంటనే చెల్లించాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు తరిమెల నాగరాజు డిమాండ్ చేశారు. మండలంలో రైతు సమస్యలపై మీకోసం కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు, మండల కార్యదర్శి తరిమెల భాస్కర్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎర్రిస్వామి, శ్రీనివాసులు పేర్కొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచండి

పెద్దవడుగూరు : మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి పరిసరాల నైపుణ్య కమిటీ సభ్యులు ముత్తాజ్‌వలి, స్టీఫెన్‌సన్ సూచించారు. సోమవారం ఆరోగ్య సిబ్బంది, అంగన్‌డీలకు వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచితేనే అంటువ్యాధులు ప్రబలవన్నారు. ఆస్పత్రి నుంచి వెలువడిన చెత్తను ఎలా నిల్వ చేయాలి, ఏ ప్రదేశంలో ఉంచితే అనారోగ్యం దరిచేరదో తదితరవాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఏపీఎంఓ రామచంద్ర పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన పూణే బృందం



జర్మనీ బృందంతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

తాడిపత్రిటౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయానికి సోమవారం డాక్యుమెంట్ ఆడిట్ కోసం పూణే బృందం వచ్చింది. జర్మనీ ఇంటర్నేషనల్ స్టాండింగ్ ఆర్గనైజేషన్ సర్టిఫికేషన్ కోసం జర్మనీ తరపున ఈ బృందం వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ తెలిపారు. వారు పలు డాక్యుమెంట్లు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు లక్ష్మీనారాయణ, జీవీ చలపతి, సెంథిల్, రాజేంద్ర ప్రజాపతిలతో పాటు జేఈలు రాచయ్య, రసూల్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి, రాంబాబు, చాంద్‌బాషా, శ్రీనివాసులు, సరోజ, దశరథ రామయ్య పాల్గొన్నారు.

ఓబులేసుకోనలో స్వాతినక్షత్ర పూజలు



అలంకరణలో స్వామివారు

తాడిపత్రిరూరల్ : మండలంలోని ఆవులతిప్పాయపల్లి గ్రామంలోని కొండ మీద వెలసిన ఓబులేసు కోనలో సోమవారం లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతినక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి అభిషేకాల అనంతరం వివిధరకాల పూలతో స్వామి, అమ్మవార్లను అలంకరించారు. వేదపండితులు తిరుమంజనసేవ, ధాన్యాధివాసం, మహాస్నపనం, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు అర్చకులు నందశర్మ తెలిపారు.

అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని సంజీవనగర్‌లో ఉన్న శ్రీసాయి చైతన్య స్కూల్‌లో సోమవారం అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పలు విన్యాసాలు చేశారు. అగ్నిప్రమాదాలు జరిగినపుడు ఎలా స్పందించాలి, ప్రమాదంలో చిక్కుకున్నవారిని ఎలా కాపాడాలి, వారిని ఎలా బయటకు తీసుకురావాలి తదితర విషయాలను ప్రాక్టికల్‌గా చేసిచూపించారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ రామాంజనేయులు, రామయ్య, విజయ్‌కుమార్, పవన్‌కుమార్, రమణ, లక్ష్మీనారాయణ, రాజు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

పెద్దవడుగూరు : మండలంలోని విరుపాపురం గ్రామంలో వర్షం కోసం సోమవారం గ్రామస్థులు పూజలు చేశారు. రెండురోజులక్రితం విరాటపర్వ పఠన కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామప్రజలు పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురి అరెస్టు

యాడికి : మండలకేంద్రంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురిని సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అరెస్టుచేసినట్లు ఎస్ఐ కత్తిశ్రీనివాసులు తెలిపారు. వీరిని సెకెండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ సూర్యప్రకాష్‌రావు ఎదుట హాజరుపరచగా వారికి 20 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ప్రతి పిల్లవాడికీ ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించండి



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

పెద్దవడుగూరు : మీజిల్స్, రుబెల్లా వ్యాధుల బారిన పడకుండా పిల్లలకు ఎంఆర్ టీకాను వేయించాలని డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ వెంకటరమణారెడ్డి సూచించారు. టీకాను 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు వేయించాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో టీకాలు వేస్తారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ టీకాను తప్పనిసరిగా పిల్లలకు వేయించాలన్నారు.

పెద్దపప్పూరులో : మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్దేశించిన తేదీల్లో ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తామని వైద్యాధికారి విష్ణుమూర్తి తెలిపారు. సోమవారం ఆశాడే మీటింగ్ సందర్భంగా వైద్యాధికారి ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8వరకు టీకాను ఉచితంగా వేస్తారన్నారు. కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ మల్లయ్య, ఏయన్‌యంలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పశువుల వ్యాపారులపై కేసులు నమోదు చేయండి

తాడిపత్రిటౌన్ : ఆవులు, ఎద్దులను రవాణా చేస్తున్న వ్యాపారులపై కేసులు నమోదుచేయాలని పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు వీహెచ్‌పీ రాయలసీమ అధ్యక్షుడు రాధాక్రిష్ణ తెలిపారు. స్థానిక వీహెచ్‌పీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం నుంచి తాడిపత్రి మీదుగా రెండు వాహనాల్లో ఆవులు, ఎద్దులను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు వాటిని అడ్డుకోవాలని తాము వెళ్లామన్నారు. అక్కడికి వెళ్లి చూడగా లారీల్లో పశువులను క్రూరంగా కట్టివేసి తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. వీటిని తరలిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. లారీలోని పశువులను కల్పతరువు గోశాలకు తరలించి వాటికి తామే గడ్డిని, నీటిని సమకూర్చామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, వీహెచ్‌పీ పట్టణాధ్యక్షుడు నరసింహులు, పట్టణ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా సేవా ప్రముఖ్ రామాంజినేయులు, జిల్లా సహకార్యదర్శి గణేష్‌బాబులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీ నాయకులు

అర్హులైన ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందాలి

పెద్దవడుగూరు : అర్హులైన పేదవారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ సీపీఐ మండల నాయకులు, కార్యకర్తలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నారాయణ, సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జన్మభూమి కమిటీ సభ్యులు సూచించిన వారికే అందుతున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఐదు దఫాలుగా మాఫీ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డికి అందచేశారు. కార్యక్రమంలో కార్యదర్శి లింగన్న, వెంకటరాముడుయాదవ్, మల్లికార్జున, క్రిష్ణనారాయణ, అల్లాబకాష్, రంగస్వామి, చిరంజీవి, రామాంజనేయులు, రంగనాయకులు, శ్రీరాములు పాల్గొన్నారు.

తాడిపత్రిరూరల్‌లో : నియోజకవర్గంలోని అర్హులైన పేదప్రజలకు ఇళ్లస్థలాలిచ్చి ప్రభుత్వమే గృహనిర్మాణానికి రుణాలివ్వాలని సీపీఐ తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంగయ్య డిమాండ్ చేశారు. ఆయన తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యల్లమ్మకు సమస్యలపై వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. అలాగే జన్మభూమి కమిటీలు రద్దుచేసి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపికచేయాలన్నారు. సమస్యలపై అధికారులు స్పందించని పక్షంలో పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి గంగరాజు, చిరంజీవి, రామ్మోహన్, పెద్దపప్పూరు మండల కార్యదర్శి పురుషోత్తం, నాయకులు నారాయణరెడ్డి, నరసింహులు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో : మండలకేంద్రంలో ప్రజాసమస్యలపై సోమవారం సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్దనుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ బైఠాయించారు. అనంతరం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయినా ఇంతవరకు ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటిస్థలాలు ఇవ్వలేదన్నారు. సామాన్య, మధ్యతరగతి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సరిగా అందడంలేదని విమర్శించారు. అనంరతం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ బ్రమ్మయ్యకు అందచేశారు. కార్యక్రమంలో సూరప్ప, శ్రీరాములు, రామిరెడ్డి, శివన్న, ఓబులయ్య, శ్రీరాములు, రామక్రిష్ణ పాల్గొన్నారు.





తాడిపత్రి, యాడికిలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.50, టమోట-60, ఉల్లిగడ్డలు-20, ఉర్లగడ్డలు-20, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-40, మొటిక్కాయలు- 25, బెండకాయలు-25, బీరకాయలు-30, కాకరకాయలు-40, క్యారెట్-50, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-25, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.40.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : మాయామాల్ (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : డీజె (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: శమంతకమణి (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: బాహుబలి-2 (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558-223078), సాయితేజ: నిన్నుకోరి (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: దండుపాళ్యం-2

యాడికి: లక్ష్మీప్రియ: నిన్నుకోరి (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.150, స్కిన్‌లెస్ చికెన్ : 170, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు

ఇండియన్ : 350 హెచ్‌పీ గ్యాస్ : 335

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

నిధులు ఇతర పథకాలకు మళ్లించకండి



వినతిపత్రం అందచేస్తున్న సీఐటీయూ నాయకులు

తాడిపత్రిరూరల్ : రాష్ట్రవ్యాప్తంగా 30 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వం చంద్రన్నబీమాకు మళ్లించడం దారుణమని సీఐటీయూ మండల కార్యదర్శి ఉమాగౌడ్, బీఓసీ కార్యదర్శి షరీఫ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ యల్లమ్మకు వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ వేలాది మంది కార్మికులు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కార్మికుడికి రాష్ట్రప్రభుత్వం ద్వారా ఆరోగ్యఖర్చులు, కుటుంబపోషణకు సంక్షేమ బోర్డు నుంచి సహాయం వస్తుందన్నారు. కానీ చంద్రన్నబీమాలో ఈ బోర్డును కలపడం వల్ల కార్మికులకు రావాల్సిన నిధుల్లో కోతపడే అవకాశం ఉందన్నారు. ప్రతికార్మికుడికి ప్రభుత్వమే గుర్తింపుకార్డు తయారుచేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరసింహారెడ్డి, సీపీయం పట్టణ కార్యదర్శి చౌడయ్య, రామక్రిష్ణ పాల్గొన్నారు.

ఓటరు నమోదు చేయండి

తాడిపత్రిరూరల్ : మండలంలోని చిన్నపొలమడ గ్రామంలో ఉన్న త్రైత సిద్ధాంతం భక్తులు తమకు ఓటుహక్కు నమోదు చేయాలని సోమవారం తహసీల్దార్ యల్లమ్మకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు అధికారులు నమోదు చేయలేదని, ఇందులో భాగంగానే తహసీల్దార్‌ను కలిసి పత్రాలను ఇచ్చామన్నారు.



తహసీల్దార్‌కు దరఖాస్తులు అందజేస్తున్న త్రైతసిద్ధాంత భక్తులు

రస్తా వివాదాన్ని పరిష్కరించండి

యాడికి : మండలంలోని నగరూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో రస్తా వివాదం పరిష్కరించాలని ఆ కాలనీవాసులు తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందచేశారు. కాలనీలో 30 ఇళ్లకు వెళ్లే రస్తాను ఒకరు ఆక్రమించుకొని రస్తాలో ఎవరికీ వెళ్లకుండా అడ్డుకుంటున్నాడని గతంలో ఆర్డీవో వద్దకు వెళ్లగా అప్పటి తహసీల్దార్ ఎలాంటి కట్టడాలు కట్టరాదని సమస్యను పరిష్కరించారు. మళ్లీ అతను దారికడ్డంగా రాళ్లు వేశాడని, పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. తహసీల్దార్ ఆ స్థలాన్ని పరిశీలించి పరిష్కరిస్తామని హామీఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలనీవాసులు ఓబులేసు, చిన్నఓబులేసు, వీరన్న, శివగంగరాజు, రామ్మోహన్, రామాంజనేయులు ఉన్నారు.

అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ విచారణ

యల్లనూరు : మండలకేంద్రంలో మలేరియా జ్వరాలపై సోమవారం అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ పద్మావతి పరిశీలించారు. పీహెచ్‌సీకి చేరుకుని మలేరియా కేసుల వివరాలను డాక్టర్ సురేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీ, మైనార్టీ కాలనీల్లో పర్యటించారు. మందుల పిచికారి, డ్రయినేజీలపై చర్చించారు.

విద్యార్థులకు యూనిఫాం మంజూరు

పుట్లూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు యూనిఫాంలు మంజూరయ్యాయి. ఎమ్మార్సీ కార్యాలయానికి వచ్చిన వాటిని ఎంఈఓ శ్రీదేవి పరిశీలించారు. 2400 మందికి 4 వేలకుపైగా యూనిఫాంలు వచ్చాయన్నారు. ఒక్కో విద్యార్థికి రెండు జతలు పంపిణీ చేస్తామన్నారు. మోడల్‌స్కూల్, శనిగలగూడూరు సీఎస్ఐ పాఠశాలలు మినహా అన్ని పాఠశాలలకు వచ్చాయన్నారు.

యల్లనూరులో : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం యూనిఫాంలను పంపిణీ చేసినట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. ఒక్కో విద్యార్థికి రెండు జతలు ఇచ్చామన్నారు. వీటిని ప్రధానోపాధ్యాయులకు అందించామన్నారు.

పదవీ విరమణ పొందిన పీహెచ్‌ఎన్‌కు సన్మానం

పుట్లూరు : స్థానిక ఆరోగ్యకేంద్రంలో పీహెచ్‌ఎన్‌గా పనిచేస్తున్న దేవమ్మ పదవీ విరమణ పొందడంతో సోమవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. వైద్యాధికారి శ్రీనివాసులు, సిబ్బంది ఆమెకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. విధినిర్వహణలో భాగంగా ఆమె ప్రజలకు మెరుగైన సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

పుట్లూరు : మండలకేంద్రంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని సోమవారం సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గ్రామస్థులు మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. చెరువు ఎండిపోవడంతో బోర్లలో చుక్క నీరు రావడం లేదన్నారు. ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని కోరారు.

పింఛన్లు సక్రమంగా పంపిణీ చేయండి

పుట్లూరు : మండలంలో ఆగస్టు నెలకు సంబంధించి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీడీవో నెహమ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో సెక్రెటరీలతో ఆయన సమావేశమయ్యారు. జాబితాలో మరణించిన వారి పేర్లను తొలగించాలన్నారు. ప్రతి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలన్నారు. పూర్తిచేసిన వెంటనే బిల్లులు పెట్టాలని సూచించారు. సమావేశంలో ఈఓఆర్డీ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

12న జిల్లా స్థాయి చిత్ర గీతాల పోటీలు

బుక్కరాయసముద్రం : స్థానిక వెలుగు కార్యాలయంలో అమ్మానాన్న సొసైటీ ఆధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లాస్థాయి చిత్రగీతాల పోటీలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు సాలవేముల బాబు పేర్కొన్నారు. సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సినీ దర్శకులు, కళాతపస్వి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కే విశ్వనాథ్ దర్శకత్వం వహించిన సినీ గీతాల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన పదిమంది గాయకులకు కే విశ్వనాథ్ చేతుల మీదుగా అవార్డులతో పాటు మెమెంటో అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 8లోగా 9866082152 నెంబర్‌ను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, గురుజీ, మహేష్‌బాబు, పాండు రంగయ్య, పల్లపు సాయి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అమ్మానాన్న సొసైటీ సభ్యులు





కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ డీవీ కుమార్, కమిటీ సభ్యులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న చైర్‌పర్సన్

ఏకగ్రీవంగా మున్సిపల్ ప్యానెల్ కమిటీల ఎంపిక

తాడిపత్రి : మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలు కమిటీలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్ ప్యానెల్ కమిటీలో 10వ వార్డు కౌన్సిలర్ జేసీ వరదయ్య, 16వ వార్డు సుగుణకుమారి, 9వ వార్డు బింగి ప్రభాకర్, 1వ వార్డు షమీమ్‌లను ఎన్నుకున్నారు. హెచ్ఎం ప్యానెల్ కమిటీ సభ్యుల్లో కౌన్సిలర్లు ఇక్బాల్, జింకా లక్ష్మీదేవి, కొండాశిరీష, అపాయింట్‌మెంట్ ప్యానెల్ కమిటీలో ధనంజ్యోతి, పద్మావతి, డీవీ కుమార్, కాంట్రాక్టు కమిటీ సభ్యులుగా రంగనాథరెడ్డి, రసూల్‌బీ, చంద్రశేఖర్‌లను ఎన్నుకున్నారు. ఏడాదికాలం వీరు కమిటీలో సభ్యులుగా ఉంటారు. వీరికి చైర్‌పర్సన్ ధృవీకరణపత్రాలను అందచేశారు. సంజీవనగర్ జీరో రోడ్డులో ఖాళీస్థలంలో 8వేల మొక్కలు నాటడం, పాతకోటలో నెహ్రూ పార్కు అభివృద్ధి కోసం రూ.50లక్షలు ఖర్చుచేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పెన్నానది పక్కన మున్సిపల్ స్థలంలో పచ్చదనం ఏర్పాటు, పార్కునిర్మాణం, ఆట పరికరాలు, ఫౌంటెన్లు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం కోసం రూ.కోటి మంజూరు చేసేందుకు కౌన్సిల్ తీర్మానించింది. గాంధీకట్ట వద్దనున్న ఖాళీస్థలంలో పార్కు అభివృద్ధి, ప్రహరీ నిర్మాణం కోసం రూ.10లక్షలను కేటాయించారు. ఎస్ఎఫ్‌సీ, ఎస్‌పీ 2016-17 కరువు నిధుల కింద పట్టణంలోని భగత్ సింగ్‌నగర్, అంబేద్కర్‌నగర్, సీపీఐ కాలనీ, 32వ వార్డు, 11వ వార్డు, 30వ వార్డు, 33వ వార్డులలో సిమెంటురోడ్ల ఏర్పాటు, మంచినీటి పైపులైన్ల ఏర్పాటు, అండర్‌డ్రైనేజీ పైపులైన్ల నిర్మాణం, కాంక్రీట్ ఫుట్‌పాత్‌ల ఏర్పాటుకు రూ.70లక్షలను కేటాయించారు. పట్టణంలోని దినకూరగాయల మార్కెట్‌లో పురసేవ సెంటర్ ఏర్పాటుకోసం రూ.2లక్షలను కేటాయించారు. ఐడీయస్ఎంటీ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో మరమ్మతుల కోసం రూ.30లక్షలను ఖర్చుచేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా, కమీషనర్ శివరామక్రిష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రూ.20లక్షల అభివృద్ధి పనులు చేపట్టండి : పట్టణంలోని 26వ వార్డులో రూ.20లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణను వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా కోరారు. స్థానిక చాంబర్‌లో సోమవారం కమిషనర్‌తో ఆయన సమావేశమయ్యారు. వైస్‌చైర్మన్ మాట్లాడుతూ వార్డులో పలుచోట్ల కల్వర్టులు ఎత్తుగా ఉన్నాయని, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలుచోట్ల పెండింగులో ఉన్న సిమెంటురోడ్లను వేయాలని కోరారు.

కేజీబీవీని తనిఖీచేసిన ఎంఈఓ

యల్లనూరు : మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను సోమవారం ఎంఈఓ చంద్రశేఖర్ పరిశీలించారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

యాడికి : మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు 25మంది బదిలీపై వెళ్లగా వారికి తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం సన్మానించారు. వారికి శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. 8 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్య అందించడంతోపాటు పలు సామాజిక అంశాలను నేర్పారని వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గ్రేస్ మేరీ, ఉపాధ్యాయులు ప్రసాద్, శేషయ్య, కిశోర్‌రెడ్డి, లక్ష్మీదేవి, ఇంద్రాణి, క్రిష్ణవేణి పాల్గొన్నారు.



బదిలీ అయిన ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

బుగ్గరామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివుడు, పార్వతీదేవి అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి శివలింగానికి పూలు, వెండి తొడుగుతో ప్రత్యేకంగా అలంకరించారు. విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే రాజరాజేశ్వరిదేవి అమ్మవారిని వెండి ఆభరణాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి తరలివచ్చారు. శివుడికి అభిషేకాలు చేయించారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.





ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

నీటితో కళకళలాడుతున్న చెక్‌డ్యాంలు



చిన్నపాటి వర్షానికే నిండిన చెక్‌డ్యాం

తాడిపత్రిరూరల్ : మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన నాలుగు చెక్‌డ్యాంలు ఆదివారం కురిసిన చిన్నపాటి వర్షంతోనే పొంగిపొర్లుతున్నట్లు సింగిల్‌విండో అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నీరు-చెట్టు కింద నిర్మించిన చెక్‌డ్యాంలు రైతులకు వరమన్నారు. ఈ చెక్‌డ్యాంల వల్ల భూగర్భజలాలు పెరిగి పంటలు బాగా పండుతాయన్నారు.

పండ్ల తోటల రైతులకు సబ్సిడీతో ఫారంపాండ్ల నిర్మాణం

శింగనమల: పండ్ల తోటల రైతులు తమ పొలాల్లో 50 శాతం సబ్సిడీతో ఫారంపాండ్ల నిర్మాణాలు చేపట్టవచ్చని హెచ్‌ఓ శైలజ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ శింగనమల, బుక్కరాయసముద్రం మండలాల్లో పండ్లతోటల రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ తో 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు, 3 మీటర్ల లోతుతో ఫారంపాండ్లు నిర్మించుకోవాలన్నారు. ఫారంపాండ్లు తవ్వాలనుకునే రైతులు ఆధార్‌కార్డు, బ్యాంకు పాసు బుక్కు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలతో స్థానిక ఉద్యాన శాఖ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం

ఉరవకొండ: మండలంలోని రాచేపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి, లలితాదేవి, లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా సోమవారం గంగపూజ, గో పూజ, గణపతి పూజ, కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దీక్షా హోమం, గ్రామోత్సవం కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు రైతన్న మొగ్గు



ట్రాక్టర్‌తో ఆముదం విత్తుతున్న రైతులు

బెళుగుప్ప: వేరుశనగ సాగులో వరుస గా నష్టాలు వస్తుండటంతో రైతన్నలు ప్రత్యా మ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. అరకొర తేమకు వేరుశనగ విత్తలేక, భూముల ను బీళ్లగా ఉంచుకోలేక తక్కువ పెట్టుబడితో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయ డానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండలంలో ప్రతిఏటా 45వేల ఎకరాల విస్తీర్ణం లో వేరుశనగ పంట రైతులు సాగుచేసేవారు. ఈ ఏడాది వర్షాలు లేక అరకొర తేమ ఉండడంతో 20శాతం కూడా వేరుశనగ విత్తనాన్ని సాగుచేయలేదు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆముదం, ఉద్దులు, కంది పంటలు సాగుచేస్తున్నారు. ఎకరం పొలం సాగుకు వెయ్యి రూపాయల లోపే ఖర్చవుతుండడంతో ఈ పంటలవైపే రైతులు మొగ్గు చూపుతున్నారు. బెళుగుప్ప, బెళుగుప్ప తండా, కాలువపల్లి, రమణేపల్లి, గుండ్లపల్లి, విరుపాపల్లి, ఎలగలవంక, ఎలగలవంకతండా, తదితర గ్రామాల్లో అత్యధికంగా ప్రత్యామ్నాయ పంటలను సాగుచేశారు. వర్షాలు ఓ మోస్తారుగా కురవడంతో భూములు పూర్తిగా పదును కాలేదు. 'అరకొర తేమలోనే విత్తనం వేశాం. ఈదురుగాలులు వీస్తుండడంతో ఉన్న తేమ కూడా ఆరిపోయింది' అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- రక్షక తడులివ్వాలి



12ఎకరాల్లో వేరుశనగ పంట సాగుచేశా. అరకొర తేమలోనే విత్తనం వేశాం. గత ఏడాది కూడా పెట్టుబడి కూడా రాలేదు. ప్రభుత్వం ముందుగానే పంటకు రక్షకతడులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటే గట్టెక్కుతాం.

- లక్ష్మానాయక్, రైతు, బెళుగుప్ప తండా

- వర్షం కోసం ఎదురుచూస్తున్నాం



వర్షాలు లేక పూర్తిస్థాయిలో నేలలు పదును కాలేదు. నాకున్న 20ఎకరాల్లో విత్తనం వేయాలని అన్ని ఏర్పాట్లు చేసుకున్నా. అయితే ఇంత వరకు పదును వర్షం కురవలేదు. దీంతో వర్షం ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తున్నాం.

: రామాంజినేయులు, రైతు, శ్రీరంగాపురం.

ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలంటూ ప్రచారం



వజ్రకరూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

విడపనకల్లు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో ఎమ్మార్‌వాక్సిన్ ను విద్యార్థులకు వేయించాలని ఆరోగ్య సిబ్బంది ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్ఓ నాగరంగయ్య మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సం వత్సరాల పిల్లల ఈ వ్యాక్సిన్ వేయించాల న్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నూర్ మహమ్మద్, లక్ష్మి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సోమవారం ఎ మ్మార్ వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఏటీఎం సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ఎమ్మార్ టీకా వేయించాలని నినాదాలు చేశారు. గాంధీ సర్కిల్ వద్ద ఆరోగ్య సిబ్బంది ప్రజలకు టీకాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ చంద్రశేఖరరెడ్డి, ఎంపీహెచ్ఈఓ శ్రీరాములు, సూపర్‌వైజర్లు మెహరున్నీసా, శ్రీనివాసులు, ఎంపీఎంఒ మరియాదాసు, ఆరోగ్య కార్యకర్తలు గ్రేసి పద్మావతి, వీరితో పాటు వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

బెళుగుప్ప : పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో ఉరవకొండలో నిర్వహించే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ తెలిపారు. ఆగస్టు 1నుంచి ఉరవకొండలోని ప్రభుత్వ కళాశాల వద్ద నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో గుర్తింపు



పదవీ విరమణ పొందిన ప్రత్యేక అధికారిని సన్మానిస్తున్న అధికారులు

బెళుగుప్ప: సమస్యలను తెలుసుకుని అంకితభావంతో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని తహసీల్దార్ వెంకటాచలపతి, ఎంపీడీఓ సుధామణి, ఎంఈఓ తిరుపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలో ఐదేళ్లపాటు ప్రత్యేక అధికారిగా పనిచేసిన మేఘనాథ్ సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా అధికారులు, టీడీపీ నాయకులు పెద్దతిప్పయ్య, మల్లికార్జున, కన్వీనర్ ప్రసాద్, శశిభూషణ్‌లు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ప్రత్యేక అధికారిని సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏఓ పృథ్వీసాగర్, ఎస్ఐ నాగస్వామి, ఆర్ఐలు జగన్నాథం, భాగ్యమ్మ, ఏపీఓ గోపాల్, ఏపీఎం నాగేంద్రప్ప, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ, ఏఈలు సలీం, హరినాయక్, వీఆర్‌ఓలు తిమ్మప్ప, రమేష్‌బాబు, ఎన్ఆర్‌జీఎస్ టీఏ అవినాష్, ఎఫ్ఏ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

'టౌన్‌బ్యాంకు అభివృద్ధికి కృషి చేయండి'

ఉరవకొండ: టౌన్‌బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలని అధ్యక్షుడు చందా వెంకటస్వామికి పయ్యావుల శ్రీనివాసులు సూచించారు. అనంతపురంలోని పార్టీ కార్యాలయంలో టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు చందా వెంకట స్వామి, డైరెక్టర్ శ్రీనివాసులు సోమవారం పయ్యావుల శ్రీనివాసులుని కలిశారు. ఇటీవల టౌన్‌బ్యాంకు అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పయ్యావుల శ్రీనివాసులుని మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా పయ్యావుల శ్రీనివాసులుని అఖిలభారత కాపు సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు దండా కృష్ణప్రసాద్ కలిశారు. కాపు సమస్యలపై చర్చించారు.

ఇన్‌పుట్ సబ్సిడీ కోసం క్యూకట్టిన రైతులు

బెళుగుప్ప : ఇన్‌పుట్ సబ్సిడీ తమ బ్యాంకు ఖాతాలోకి జమకాలేదని, పంట సాగుచేసినా జాబితాలో పేర్లు లేవంటూ మండలంలోని గంగవరం, జీడిపల్లి, నక్కలపల్లి రామసాగరం, తదిత గ్రామాలకు చెందిన రైతులు మీకోసంలో అధికారులను చుట్టుముట్టారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం రైతులతో కిటకిటలాడింది. అర్హులైన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి పృథ్వీసాగర్ తెలిపారు. ఎంపీడీఓ సుధామణి, ఎంఈఓ తిరుపాల్‌రెడ్డి, ఏపీఎంఐపీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం



ఉపాధ్యాయుడు రామరాజును సన్మానిస్తున్న దృశ్యం

విడపనకల్లు: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోషియల్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు రామరాజును సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు వసుంధర, జడ్పీటీసీ సభ్యుడు తిప్పయ్య పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడి సేవలు కొనియాడారు. అనంతరం ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు.

అంగన్‌వాడీ టీచర్‌కు...

ఆర్‌కొట్టాల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న సలీంబీ సోమవారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమెను సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ సిబ్బంది పూలులు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ రంగబాబు, ఎంఈఓ చలపతి, ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్‌నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌కు...

వజ్రకరూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం రెవె న్యూ సిబ్బంది పదవీవిరమణ పొందిన సీనియర్ అసిస్టెం ట్ నాగభూషణంను సన్మానించారు. బోర్డింగ్ పాఠశాలలో సన్మా న సభను చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులు ఆ యనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. కార్య క్రమంలో తహసీల్దారు ఆదిలింగయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మప్ప సేవలు మరువలేనివి

ఉరవకొండ: తహసీల్దారుగా తిమ్మప్ప చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయం లో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భంభం బాబా, ఎంపీపీ సుంకరత్నమ్మ హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దారు తిమ్మప్పను సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు నాగరాజు, ఈఓపీఆర్డీ అనిల్ కుమార్, కో-ఆప్షన్ సభ్యుడు ఆసిఫ్, వైసీపీ నాయకులు అశోక్, ఆర్ఐలు నగేశ్, లింగేశ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ ధర్నా



ఉరవకొండలో ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు



విడపనకల్లులో ...



కూడేరులో ఆందోళనకారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ వసంతలత

ఉరవకొండ: ప్రజాసమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యగా వ్యవహరిస్తోందని సీపీఐ నాయకులు మండిపడ్డారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలు, పింఛన్లను అందజేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మీకోసం కార్యక్రమానికి సమస్యలు తెలుపుకోవడానికి ప్రజలు వస్తుంటారని వారికి ఇబ్బందులు కలిగించకూడదని ఎస్ఐ నాగేశ్‌బాబు సూచించారు. తాము ప్రజల పక్షాన పోరాడుతున్నామని ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారుకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కేశవరెడ్డి, వన్నూర్‌సాబ్, మల్లికార్జున,మల్లేశ్,ఎర్రిస్వామి, పార్వతి పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని వివిధ గ్రామాల్లోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఎం చెన్నరాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. గతంలో ఇందిరమ్మ కాలనీ పేరుతో మండలంలో వందల ఎకరాల భూమిని కొనుగోలు చేశారన్నారు. ఈ భూమిని పేదలకు ఇవ్వకుండా వృథాగా వదిలేశారన్నారు. మండల కేంద్రంలోనే ఆర్కొట్టాల రస్తాలో 15 ఎకరాలభూమిని కొనుగోలు చేసి దాన్ని వృథాగా వదిలేశారన్నారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దారుశంకరయ్యకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రమేష్, రసూల్, శర్మాస్ వలి, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండల కేంద్రంలో ఎన్నోఏళ్లుగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు లేని అర్హులకు న్యాయం చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆందో ళనకు దిగారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో సీపీఐ నాయకులు మాట్లాడుతూ... కూడేరులో ప్రభుత్వం భూమి ఉన్నా పేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పెరుగు సంగప్ప, రమణ నారాయణమ్మ, గోపాల్, రమణమ్మ, మల్లికార్జున, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.